# క్రాంతి

### లోపలి పేజీల్లో


చిరంజీవి రాజకీయ ప్రవేశం......6
అమరుల జీవిత చరిత్రలు.............9
సిద్ధాంత వ్యాసం.................మధ్యపేజీ
సింగరేణి బచావో...........................22
పోరాటాల వార్తలు........................25
కన్నవరం ఎన్‌కౌంటర్..................32



**సి.పి.ఐ (మావోయిస్టు) ఎ.పి, ఎస్.టి, ఎ.ఒ.బి కమిటీల అధికార పత్రిక**

**సంపుటి : 32 సంచిక : 1** **జనవరి-ఫిబ్రవరి 2008** **వెల: ఐదు రూపాయలు**


# కోందమాల్ మత ఘర్షణల మారణకాండకు పూర్తి బాధ్యత పాలక వర్గాలదే!

అధికార పార్టీలైన బి.జె.డి., బి.జె.పి.లు ఒకవైపు, ప్రతిపక్షపార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ మరోవైపు అక్కడ మత ఘర్షణలు రెచ్చగొట్టి ప్రజలను చీల్చి లాభపడాలని చూస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన జానకివల్లభ్ పట్నాయక్ ముఖ్యమంత్రిగానున్న 1994 నాటి నుండి రిజర్వేషన్ల ఘర్షణలు ఉన్నాయి. ఆ ప్రభుత్వంగానీ, నేటి బి.జె.డి., బి.జె.పి.ల సంకీర్ణంగానీ ఘర్షణలను ఆపలేదు. మరింత రాజేసి ఇప్పుడు మత ఘర్షణల స్థాయికి తీసుకెళ్లారు.

ఒరిస్సా చరిత్రను తడిమితే హిందూ మతోన్మాదం బలంగా వేళ్లూనుకోవడం కనబడుతుంది. దేశంలోనే ఎక్కువ దేవాలయాలు, పూరీ, కోణార్క్‌లాంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. ప్రభుత్వాలు నిత్యం ఎక్కడో ఒకచోట ఏదో ఒక దైవ కార్యక్రమం నడిపిస్తూనే మతం మత్తులో ప్రజల్ని జోకొడుతూనే ఉండడం చూస్తాం. మరో పార్శ్వాన్ని చూస్తే బ్రిటీష్ వ్యతిరేక పోరాటాలు చేసిన ఆదివాసీ ప్రజల్ని సాయుధంగా అణచివేసి, శాంతియుద్ధం పేరుతో క్రిస్టియానిటీని తెచ్చిన బ్రిటీష్ వారి కుట్రలు కనబడుతాయి. అటు హిందువులు, ఇటు క్రిస్టియానిటీ, ముందు వెనుకలుగా ఆదివాసీలను చీల్చి తమ ఆధిపత్యాన్ని, దోపిడీ, అణచివేతలను కొనసాగిస్తున్న చరిత్ర మన కళ్లకు కడుతుంది. 2002 దారుణమారణకాండ దేశంలో ప్రజల్ని, ప్రజాస్వామికవాదుల్ని కలవరపెడుతుంటే బి.జె.పి., ఆర్.ఎస్.ఎస్., భజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్‌లు మాత్రం హిందూ మెజారిటీతో ఇతర మతాల్ని అణచివేసి హిందూ ఓట్లను బి.జె.పి.కే వేయాలనే పరిస్థితిని కల్పిస్తున్నాయి. ఆ నేపథ్యం నుండి కోందమాల్ సంఘటనను పరిశీలించాల్సి ఉంటుంది.

ఒరిస్సాలో కోందమాల్ బాగా వెనుకబడిన ఒక జిల్లా. అడవులు కొండలు 70శాతం ఉన్న జిల్లా. జిల్లా జనాభా ఆరు లక్షలు ఉంటే అందులో ఆదివాసులు నాలుగున్నర లక్షలు, అంటే 75శాతం. 2004-05 లెక్కల ప్రకారం 85 వేల 165 మంది రైతాంగంలో 63 వేల 724 మంది రైతులకు నామమాత్ర భూమి మాత్రమే ఉంది. 80శాతం ఆదివాసులు చిన్నరైతులు. వీరి సంవత్సర ఆదాయం నాలుగువేల రూపాయలకు మించదు. ప్రణాళికా సంఘం చెప్పిన- పట్టణాల్లో 2400 కేలరీలు, గ్రామాల్లో 2100 కేలరీలు- శక్తినిచ్చే ఆహారం వీరికి అందుబాటులో లేదు. దారిద్ర్య రేఖకు దిగువన అత్యధిక జనాభా గల రాష్ట్రం ఒరిస్సా అయితే, కోందమాల్ జిల్లాలో 78శాతం ప్రజలు దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్నారు. ఆదివాసీల్లో 93శాతం గ్రామీణులే.

జిల్లాలో 23శాతం మాత్రమే వ్యవసాయ భూమి ఉంది. ఇందులో కూడా 80శాతం మెట్టభూమి. 12 శాతం ఖరీఫ్ పంటకు, ఏడు శాతం రబీ పంటకు మాత్రమే నీటి వసతిఉంది. 1 లక్షా 77 వేల హెక్టార్ల భూమికిగాను, 1 లక్షా 73వేల హెక్టార్ల భూమికి పట్టాలున్నాయి. పదివేల ఎకరాల భూమికి సంబంధించి తగాదాలున్నాయి.

రాష్ట్రంలో కోందమాల్ జిల్లా విద్యలో 23వ స్థానాన్ని, ఆరోగ్యంలో 30వ స్థానాన్ని, జనాభాలో 29వ స్థానాన్ని ఆక్రమించుకుని అన్నింటా చివరిగా నిలబడింది. ప్రస్తుత ఘర్షణలు జరిగిన ప్రాంతంలో కుయి, పానో, దళిత, క్రిస్టియన్ శ్రేణులు అనేక సంవత్సరాలుగా కలిసి ఉంటున్నాయి. గతంలో సహజీవన సంబంధమైన సమస్యలు లేవు. అయితే కొన్ని ఘర్షణలున్నాయి. అవి రెండు రకాల స్వభావంతో ఉన్నాయి. ఒక రకమైన సమస్య పానో వారు మైనారిటీ వారు. 1994లో ఘర్షణలు వచ్చినపుడు గ్రామం వదిలి వెళ్లిపోయారు. వీరు కుయి భాష మాట్లాడుతారు. కాబట్టి ఎస్టీగా గుర్తించాలనే దానితో రాజకీయ నాయకులు 2003లో ఎస్టీ గుర్తింపు తెచ్చారు. నేటి ఘర్షణల నేపథ్యంలో ఆ సమస్య వుంది. మరో ముఖ్యమైన అంశం మత మార్పిడిల సమస్య. మత విద్వేషాలతో అట్టుడికిన కోందమాల్ జిల్లా అల్లర్లు, ఒక్క రాష్ట్రానికే కాదు, యావత్ దేశాన్నే కలవరపెట్టిన సంఘటన డిసెంబర్ 24న ప్రారంభమై రెండు వారాలు కొనసాగింది.

అడవుల్లో, పొలాల్లో...ఊరికి దూరంగా,తమకు తామే బరువై... గుండె గాయమై,బతుకు దెరువు కోల్పోయి, కొండల్లో కోనల్లో బాధితులు తలదాచుకోవాల్సి వచ్చింది.

కొద్దిమంది బాధితులు శిబిరాల్లో అర్ధాకలితో... అనాథలై... నిర్లక్ష్యంగా చీదరించుకోబడుతూ... పోలీసుల రక్షణో,భక్షణో అర్థంకాని అయోమయంలో కాలం వెళ్లదీశారు. శిబిరాల్లో కన్నా అడవిలోనే వందల కుటుంబాలు తల దాచుకున్నాయనేది యదార్థం. పాలకులు, ప్రతిపక్షాలు రగిలించిన మంట వేడిలో రాబోయే ఎన్నికల చలికాలపు గడ్డకట్టే పరిస్థితుల్ని ఇప్పటినుండే కరిగించాలని గుజరాత్ పాఠాల వెలుగులో పయనిస్తున్నారు. ఇది ఇక్కడ రేపటి అగ్గికి మొదటి రిహార్సలే. ప్రైవేటైజేషన్ మహమ్మారితో ప్రజలు కకావికలమై ప్రభుత్వంపై రగిలిపోతున్నప్పుడు, దారి మళ్లించడానికి పాలకులు మత విద్వేషాగ్ని రెచ్చకొట్టారు. ఏ అగ్గి ఎందుకు రగిలిందో, ఎవరు రగిలించారో అర్థం కాకపోతే మరిన్ని ప్రాణాలు, భారీగా ఆస్తి నష్టం జరిగిపోతాయి. వాళ్లు కొల్లగొడుతారు. దానిని మనం ప్రశ్నిస్తాం. మన చేతే విధ్వంసం చేయిస్తారు. మనల్నే నేరస్తులుగా నిరూపిస్తారు. దానిని ప్రశ్నించకుండా దానిలో కూరుకుపోయేలా చేసి వాళ్లు లాభాలకు అడ్డులేకుండా వాటాలు పంచుకుంటూ, సీట్లు సర్దుకుంటూ, మన మీదికెక్కి స్వారీ చేస్తూ కుషీ చేస్తుంటారు. ఇది బి.జె.పి. బి.జె.డి.ల ప్రభుత్వపు కుట్ర, పార్టీల ఉమ్మడి వ్యూహం, పరస్పర రక్షణ.

ఇక్కడ జరిగిన ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, ప్రకృతి క్రమంగా మానవ శ్రమతో పూడ్చుకుంటుంది. కానీ దెబ్బతిన్న మానవ విలువలను, సంబంధాలను ఎక్కడి నుండి తేవాలి? మళ్లీ అంతటి విశ్వాసాన్ని, నమ్మకాన్ని, సహజ ప్రేమను ఏ విధంగా తిరిగి పొందడం.ఇది అక్కడి బాధితుల ప్రశ్న. మన దగ్గర సమాధానం ఉందా? అన్నింటికీ ఒక్కటే సమాధానం...ఏదైనా తమది కాకుండా చేస్తున్నప్పుడు, దానిని పోరాడి కాపాడుకోవలిసిందే. మానవత్వాన్ని కూడా అంతే.

"మాది పచ్చదనంతో ఎప్పుడూ కళకళలాడే గ్రామం. ఇంతకాలం శాంతియుతంగా సహజీవనం సాగించాం. కానీ ఏమైందో తెలిసే లోపే అంతా బూడిదైంది. పచ్చని గ్రామం రుద్రభూమి (శ్మశానం)గా మారిపోయింది." –ఇది బ్రహ్మణిగావ్‌లో విధ్వంసమైన 179 కుటుంబాల ఆవేదనే కాదు. గదాపూర్, బరఖమా, ఫిరంగిమా, కటింగియా...ఇలా ఇక్కడ మత ద్వేషపు చిచ్చులో దగ్ధమైన గ్రామస్తులందరి ఆవేదన.

" ఇక్కడ ఎవరు మైనారిటీ, ఎవరు మెజారిటీ అన్న ప్రశ్న లేదు. అందరూ సమానంగానే దగా పడ్డారు.ఇది మతం ముసుగు కప్పుకున్న జంతువుల వేట, ఆ వేటలో మానవత్వం బలైపోయింది."–ఇది 33 కుటుంబాల గదాపూర్ విశ్లేషణే కాదు. ఇక్కడి బాధా తప్త గ్రామీణ జీవితాల సారం.

" కత్తులు, బరిసెలు, లాఠీలు...కళ్లు తెరిచేలోగా మారణహోమం జరిగిపోయిందిక్కడ." –ఇది కటింగియా మహిళల పరిశీలనే కాదు. భయ విహ్వలమైన గ్రామాల ఆవేదన, వాళ్ల కళ్లల్లో నీళ్లు సుళ్లు తిరిగి ఆర్ధ్రతతో పలుకరిస్తే వర్షమైకురిసింది.

" అంతా అడవిలోకి పారిపోయాం. అడవితల్లి మమ్మల్ని అక్కున చేర్చుకుంది. ఆకులు, అలములు తిని ఈ వారం రోజులు బతికాం." అని తమ గోడును వెళ్లబోసుకున్నారీ బాధితులు. రాష్ట్రంలో అత్యల్ప ఉష్ణోగ్రత(4.6 సెంటీగ్రేడ్ డిగ్రీలు) ఉన్న

కోందమాల్ జిల్లాలో కట్టుబట్టలతో, పిల్లా పాపలతో, ఆకలితో, భయంతో అడవిలో రక్షణ పొందారు వాళ్ళు. మానవ నాగరిక మైదానాల కన్నా, మత విద్వేష క్రూరత్వం కన్నా వన్యప్రాణి సహజీవనం మేలని వారు నమ్మారు. అదే నిజమని రుజువయింది. అలవాటయిన బతుకు కోసం, జీవన పోరాటానికి బయలు దేరారిప్పుడు. వాళ్లు మళ్లీ మానవత్వపు జాడలు వెదుక్కుంటూ మైదానాలకు వస్తున్నారు.

పచ్చని కొండలు, శాంతియుత సహజీవనం,అమాయకపు కష్టపడేతత్వం. 'మతం గితం మాకొద్దు- మానవత్వమే మాకు ముద్దు.' అనుకునే ఆదివాసీ జనపదాలకు రాజకీయ నాయకులు ఓట్లకోసం మతం మత్తును తాగించారు. రిజర్వేషన్ల పేర చీల్చింది కాక వారిలో వారికి తిరిగి కొట్లాటలు పెట్టారు. మత మార్పిడి చేసిందీ వారే, రిజర్వేషన్ చిచ్చు పెట్టిందీ వారే. ఇప్పుడు ఆ నేరాన్ని ఇతరులపైకి విసిరికొడుతున్నది వారే. కానీ బలవుతున్నది ప్రజలు. బూడిదవుతున్నది వారి ఇండ్లూ, గ్రామాలూ, మానవత్వం... ఈ పరిస్థితులను ఆర్ధ్రతతో అక్షర చిత్రాలు రచించాయి పత్రికలు.

కోందమాల్‌లో అల్లర్లు చెలరేగిన పన్నెండు రోజుల తర్వాత రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అజిత్ త్రిపాఠీ విలేకరుల సమావేశంలో ఒక ప్రకటన చేస్తూ, కోందమాల్ ప్రశాంతంగా ఉందనీ, గడిచిన 24 గంటల్లో ఎటువంటి హింస జరుగలేదనీ, నిన్న పదమూడు మందిని అరెస్టు చేశారని, పదకొండు సార్లు శాంతికమిటీ సమావేశాలు జరిపారనీ ఫుల్బణీ, బ్రహ్మణిగావ్, దారింగబాడి, బలిగూడ ప్రాంతాలలో ఫిరింగియాలో కూడా రాత్రి పూట కర్ఫ్యూ కొనసాగుతందని అన్నాడు. 104 మందిని అరెస్ట్ చేసి 99 కేసులు నమోదు చేశారనీ, 57 గ్రామాలకు నష్టం వాటిల్లిందనీ, నాలుగైదు రోజుల్లో పరిస్థితి సర్దుకుంటుందనీ మాట్లాడాడు. ఈ సమావేశంలో హెూం కార్యదర్శి, డి.జి.పి.కూడా పాల్గొన్నారు.

మత మార్పిడిలతోనే మానవత మటుమాయమవుతుందని, కోందమాల్ ఘర్షణలకు ఇదే కారణమని వనవాసి కళ్యాణ ఆశ్రమం ఆరోపించింది. ఈ ఘర్షణలకు క్రిష్టియన్ మత మార్పిడులే కారణమని బి.జె.పి. వర్గాలు-భజరంగదళ్, వి.హెచ్.పి., ఎ.బి.వి.పి. లాంటి శక్తులు నేరాన్ని అటునెడుతున్నాయి. 24న లక్ష్మణానంద సరస్వతిపై ఎవరు దాడి చేశారో పోలీసులు ఇప్పటికీ తేల్చి చెప్పరు. అది సాకుగా పది రోజులు యధేచ్ఛగా విధ్వంసం చేసిన వారినీ అరెస్టు చేయలేదు. బి.జె.పి. రాష్ట్ర కార్యదర్శి వేల సంఖ్యలో మత మార్పిడిలు జరిగాయనీ, కొంతమంది తిరిగి హిందూమతంలో చేరుతున్నారనీ, దీని వల్లనే హిందువులపై దాడులు జరుగుతున్నాయన్నాడు. ఆపకపోతే నాలుగు వైపుల నుండి వి.హెచ్.పి. కార్యకర్తలు కోందమాల్‌కు చేరుకుంటారని డిసెంబర్ 26ననే మాట్లాడాడు. రాష్ట్రమంతా అదే చేశారు. 25నాడు రాష్ట్ర రాజధానిని స్థంబింప చేశారు. కటక్ ప్రజలు చాలా ఇబ్బందులకు గురయ్యారు. క్రిస్టమస్ పండుగ లక్ష్యంగా జరిపిన దాడులు కాబట్టి రాష్ట్రంలో క్రిస్టమస్ జరుగలేదు.వందకు పైగా చర్చీలు, దళిత, ఆదివాసీ గ్రామాలు దాడులకు గురయ్యాయి. బూడిదయ్యాయి. ఆస్తులు, వ్యాపారాలు ధ్వంసమయ్యాయి.

ఒరిస్సా కాశ్మీర్‌గా దారింగిబాడికి పేరుంది. బెలంఘర్, పుతుడి, పొకడాఘర్, ఊర్మాగడ క్రీడామాల్, కళింగఘాట్, బలిగూడ వంటి అద్భుతమైన పర్యాటక స్థలాలు కోందమాల్ జిల్లాలో వున్నాయి. సిమ్లా, డార్జిలింగ్, ఊటీలతో పర్యాటకులు వీటిని పోల్చుకుంటారు. డిసెంబర్, జనవరి మాసాల్లో పర్యాటకుల సందర్శనలు ఎక్కువగా ఉంటాయి. ఇప్పుడు ఇక్కడ పోలీసులు బస చేశారు.

ప్రభుత్వం శాంతి భద్రతలను అదుపు చేయలేక పోతోందని హిందూమతోన్మాదాన్ని ప్రోత్సహిస్తోందని ప్రకటించిన కాంగ్రెస్ నేతలు క్రిష్టియన్ల ఓట్ల కోసం రాజకీయం చేయాలని చూశారు గానీ, కేంద్ర హెూం మంత్రి వచ్చి శాంత పర్చడంతో రాజీ వైఖరినే తీసుకున్నారు. ప్రజల కష్టాలు ప్రజలవే పాలకుల సర్దుబాట్లు పాలకులవే. నవీన్ అటు బి.జె.పి.తోను, ఇటు కాంగ్రెస్‌తోనూ చాకచక్యంగా బుజ్జగింపు, సర్దుబాటు పద్ధతులు అనుసరించి ప్రజల్ని మోసం చేయగలిగాడు. శివరాజ్ పాటిల్ పర్యటన ఆ విధంగా నవీన్‌కు తోడ్పడింది.

బి.జె.పి. దాడుల ఒత్తిడికి తలొగ్గి బెహరాను మంత్రివర్గం నుండి తొలగించడంలోను, ముఖ్యంగా అల్లర్లను రెచ్చగొట్టిన బి.జె.పి., వి.హెచ్.పి.లు చేస్తున్న రెచ్చగొట్టే ప్రకటనలను ఖండించకపోవడంలోను నవీన్ ప్రభుత్వం వైఖరి ఒరిస్సా పీడిత ప్రజలకు స్పష్టంగా అర్థమైంది.

డిసెంబర్ 24నుండి జిల్లాలో ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలు 27న ఫూల్బణి పరిణామాలతో మరింత వేడెక్కాయి. నాలుగురోజుల పాటు నాలుగు పట్టణాలలో కర్ఫ్యూ

అమలయింది. పదకొండు ఠాణాల పరిధిలోని గ్రామాల్లో పరిస్థితి ఉద్రిక్తంగా ఉండింది. కోందమాల్ జిల్లా సరిహద్దుల్ని సీల్ చేశారు. ఆ ప్రాంతాలలోని ఠాణాలు, ప్రార్థనా మందిరాలూ చర్చిలు ప్రజల ఆగ్రహానికి ధ్వంసమయ్యాయి. ఈ ఘర్షణల వల్ల భారీ నష్టం సంభవించింది. చెట్లు నరికి, బండరాళ్లు పెట్టి రహదార్లను మూసివేశారు. ఫూల్బణి జిల్లా బ్రహ్మణిగావ్ ఠాణాపై ఆందోళనాకారులు దాడికి పాల్పడి విధ్వంసం సృష్టించారు. గజపతి జిల్లా ఎస్పీపై మారణాయుధాలతో దాడి చేశారు. ఆ ఘటన సందర్భంగా జరిపిన పోలీసుకాల్పుల్లో ముగ్గురు చనిపోయారు.

కాంగ్రెస్ వాళ్లు కోందమాల్ ఘటనల్లో అయిదుగురు చనిపోయారంటున్నారు. ఎనిమిది మందని వార్తా కథనాలు చెబుతున్నాయి. అఖిల భారత కేథలిక్ యూనియన్ ఏడుగురు చనిపోయారని, చాలామంది కనబడడం లేదని ప్రకటించింది. ముఖ్యమంత్రి ఆ రోజు కాల్పుల్లో ఒకరు చనిపోయారన్నాడు. జనవరి 20 నాటికి తేలిన లెక్కల ప్రకారం 60 గ్రామాలు, 800 ఇండ్లు(480 పూర్తిగా, 320 పాక్షికంగా) ధ్వంసం అయ్యాయి. 6 వేల 780 మంది నిర్వాసితులు కాగా, 15 వేల జనాభా ఈ ఘర్షణలతో ప్రభావితమయింది. వీరిలో అత్యధికులు బి.పి.ఎల్.కార్డులు పొందిన వారే కావడం గమనార్హం. మరి కొన్ని వివరాల్లోకి వెళితే వందకు పైగా చర్చీలు, కొన్ని ప్రార్థనా మందిరాలు, పదికి పైగా పోలీసు ఠాణాలు ఇతర ప్రభుత్వ ఆస్తులు ధ్వంసమయ్యాయి. రాజకీయ నాయకుల ఇండ్లు, ఆస్తులకు ప్రజలు నిప్పు పెట్టారు. ఇందులో మతోన్మాదం, రాజకీయం, అరాచకం, వ్యాపార కుట్ర అన్నీ ఉన్నాయి, మొత్తంగా చూస్తే హిందూ మతోన్మాదులు తమ లక్ష్యాన్ని నెరవేర్చుకొని పీడిత ప్రజల్ని మరోసారి తమ ఆధిపత్యానికి లొంగి ఉండేలా శాసించగలిగారు. ప్రభుత్వాన్ని, అధికార యంత్రాంగాన్ని తమకు అనుకూలంగా మలుచుకున్నారు. దేశంలో రాష్ట్రంలో ఇటువంటి అనేక సంఘటనలు జరుగుతున్నాయి. వాటిలో రాజకీయ పార్టీల నిజ స్వభావాలు బయటపడుతున్నాయి. ఇక్కడ స్వచ్ఛంద సంస్థలు, మత సంస్థలు,అధికార యంత్రాంగం, పోలీసు, పారా మిలటరీ బలగాలు అనుసరించిన పాత్రను చూడాల్సి ఉంది.

కోందమాల్ సంఘర్షణ భారత అర్థవలస, అర్ధ భూస్వామ్య సామాజిక వికృత పార్శ్వాన్ని కళ్లకు కట్టినట్లు చూపిస్తుంది. ఒరిస్సాలో అధికారంలో ఉన్న నవీన్ పట్నాయక్ బి.జె.డి.పార్టీ, బి.జె.పితో సంకీర్ణ ప్రభుత్వాన్ని నడుపుతోంది. బి.జె.పి., వి.హెచ్.పి., భజరంగ్‌దళ్ కలిసి, ఒకే ఆర్.ఎస్.ఎస్. సంస్థ కార్యకలాపాలను మతవాద రాజకీయాలను నడుపుతున్నాయి. క్రిస్టియన్ మతంలోకి చేరిన వారిని హిందూమతంలోకి చేర్చుకునే కార్యక్రమం, క్రిస్టియన్లుగా మారిన వారిపై దాడులు చేసి హింసించి భయపెట్టే కార్యక్రమం లక్ష్మణానంద సరస్వతి కేంద్రంగా పకడ్బంధీగా అమలు జరుపుతున్నారు. డిసెంబర్ 24న ఈ 'స్వామి' మీద దారింగిబాడిలో జరిగిన దాడితో రెచ్చిపోయిన హిందూమతోన్మాదులు రాజధానికి అల్లర్లను పాకించడంతో పాటు స్థానికంగా విధ్వంసాన్ని సృష్టించారు. రాష్ట్రాన్ని స్థంబింప చేశారు. దారింగిబాడిలో కాంగ్రె ఎంపీ రాధాకాంత్ నాయక్ ఇంటిపైన కూడా దాడి చేశారు. ఒత్తిడి తెచ్చి గనులశాఖా మంత్రి పద్మనాభ బెహరా చేత రాజీనామా చేయించారు. మాజీ రాజ్యసభ సభ్యుడు శ్రీవత్స డిగాల్ ఇల్లు కూల్చారు. క్రిస్టియన్ సంస్థలపై దాడులు చేసి ప్రజల ఆస్తులను ధ్వంసం చేశారు. సాంఘికంగా, రాజకీయంగా తమ ఆధిపత్యాన్ని, మతం అదుపును కొనసాగించారు. నవీన్ పట్నాయక్ వారి అడుగులకు మడుగులొత్తాడు. కేంద్రం అవకాశవాదంతో నవీన్ పట్నాయక్‌కు సంపూర్ణ మద్దతు నిచ్చి స్థానిక కాంగ్రెస్ నాయకుల్ని జోకొట్టింది. పాలకులు ఒక్కటైపోయి పీడిత ప్రజల్ని మరోసారి దగా చేశారు. ఇక్కడ మరోసారి వర్గ విభజన రేఖ స్పష్టంగా గీయబడింది. ఢిల్లీలో మైనారిటీ మతాధికారులు ఈ సంఘటనను ఖండించారు. వారంతా దిగ్భ్రమ చెందారు. అఖిల భారత క్రిస్టియన్ మహాసభ, అఖిల భారత ఎస్సీ,ఎస్టీ మహాసభ, విశ్వ భారత క్రైస్తవ ధర్మ పరిషత్‌లు మౌన ప్రదర్శనలు, సభలు నిర్వహించాయి. సంఘ్ పరివార్ దాడులను, జిల్లా యంత్రాంగం నిర్లక్ష్యాన్ని ఖండించాయి. కాంగ్రెస్, ఎన్.సి.పి., సి.పి.ఐ., సి.పి.ఎం.లు అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి ఈ విషయమై చర్చించాలన్నారు. లక్ష్మణానంద స్వామిని అరెస్టు చేయాలని జిల్లానుండి పంపివేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రశ్నించారు. మావోయిస్టులున్నారనే ప్రభుత్వ ప్రచారాన్ని తప్పుపట్టారు. ఈ అరాచక దాడులు పట్టణాల నుండి గ్రామాలకు విస్తరించాయని చెప్పారు. ప్రభుత్వం పొంతన లేని ప్రకటనలు చేస్తున్నదని, బాధితులకు ఊరట కల్పించడంగాని, బాసటగా నిలబడడంగాని చేయలేదన్నారు. భయాలు వెంటాడుతుంటే ఆ భయం గుప్పిట్లోనే ప్రజలు ఆందోళనతో బతుకుతున్నారన్నారు. జాతీయ మానవ హక్కుల సంఘం వివరమైన నివేదిక అడిగింది. మైనారిటీ కమీషన్ ద్విసభ్య కమిటీ సభ్యులు దిలీప్ పడగావ్‌కర్,

ప్రొఫెసర్ జయహాసన్‌లు వచ్చి వెళ్లారు. కేంద్ర మానవ హక్కుల సంఘం సభ్యుడు ముకేష్ కుమార్ సింగ్ జాతీయ ఎస్.సి.కమీషన్ సభ్యుడు మృత్యుంజయ నాయక్‌లు వచ్చి వెళ్లారు. ప్రభుత్వంగానీ, కమీషన్‌లు గానీ ఇంతవరకూ ఏ ప్రకటనా చేయలేదు. వారి వారి పరిశీలనాంశాలు ఫైళ్లలోనే ఉన్నాయి. వెలుగు చూడలేదు. సి.పి.ఎం. కేంద్ర నాయకుడు ఏచూరి మాత్రం రాష్ట్ర సి.పి.ఎం.వారి ప్రకటనలకు భిన్నంగా నవీన్ పట్నాయక్ ప్రభుత్వానికి కితాబునిచ్చి వెళ్లి పోయాడు. దర్శకుడు మహేష్ భట్ హైకోర్టు న్యాయమూర్తితో విచారణను డిమాండ్ చేశాడు. పదుల సంఖ్యలో శాంతి కమిటీలు వేశారు. డజన్ల కొద్దీ సమావేశాలు జరిపారు. తొమ్మిది పార్టీల నాయకులు 18 మంది ప్రభుత్వ, పోలీసు అధికారులు కలిసి సద్భావన కమిటీగా ఏర్పడి జనవరి 11న సమావేశం జరిపారు. ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్.లను మార్చారు. ఉద్యోగుల్ని సస్పెండ్ చేశారు. 153 పంచాయితీల్లో నోడల్ కమిటీలు పెట్టారు. బ్రహ్మణిగావ్, బరఖమా గ్రామాలకు ఇద్దరు ఎ.డి.ఎం.లను, ఇద్దరు వైద్యులను ప్రత్యేకంగా నియమించారు. 3 కోట్ల 21 లక్షల రూపాయల తక్షణ సహాయం కావాలని కేంద్రాన్ని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఒ.ఎస్.ఎ.పి., ఎస్.ఒ.జి., సి.ఆర్.పి.ఎఫ్. బలగాలు 60 ప్లటూన్లు మోహరించారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం దంతెవాడ నుండి కూడా సి.ఆర్.పి.ఎఫ్. కంపెనీని రప్పించారు. రోడ్లు క్లియర్ చేసే ప్రత్యేక బలగాల్ని రప్పించారు. ఫ్లాగ్ మార్చ్‌లు చేశారు. కానీ కీలక వ్యక్తుల మీద ప్రధాన కారకుల మీద చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ఏ మాత్రం కూడా సిద్ధపడలేదు. ప్రజల్ని మాత్రం వందలాది మందిని అరెస్టు చేసి తప్పుడు కేసులు పెట్టింది.

కుయి, పాయిక, దళిత, క్రిస్టియన్‌లకు చెందిన పీడిత ప్రజలకు రిజర్వేషన్లు చేసిన మేలుకంటే వాళ్లు చెల్లించిన మూల్యమే ఎక్కువ. పది మందికి రిజర్వేషన్ కల్పించి తొంభై మందిని మోసం చేసే ఈ విధానం పీడితుల్లో తగువులు సృష్టించి వారిపై వారే దాడులు చేసుకునే స్థితికి నెడుతున్నది. మతాన్ని సృష్టించి, విస్తృతంగా ప్రచారం చేసి, ఆదివాసీల్లోకి జొప్పించి మతం మత్తులో ఆ మాయాజాలంలో ఇరుక్కున్న ప్రజల్ని వి.హెచ్.పి., భజరంగదళ్ ఉన్మాదులు రెచ్చగొట్టి గొడవలు సృష్టించి బీభత్సాన్ని వ్యాపింప చేస్తున్నారు.

పీడిత ప్రజలు, వారు దళితులైనా ఆదివాసీలైనా వారు తమకు జీవనాధారమైన భూమికోసం, భుక్తి కోసం, విముక్తి కోసం పోరాడకుండా, ఆర్థికంగా రాజకీయంగా స్వతంత్రులు కాకుండా, మతాన్ని సాంఘిక వెనుకబాటు తనాన్ని పోగొట్టుకోలేరు. భారతదేశ వ్యాప్తంగా జరుగుతున్న పీడిత ప్రజల విప్లవ పోరాట మార్గాన్ని చేపట్టాలని, నయాగఢ్‌లో పి.ఎల్.జి.ఎ. చేసిన దాడి వారి ఆలోచనలకు పదునుపెట్టి, పోరునగరా మోగించాల్సి వుంటుంది.

✡ ✡ ✡

మన కామ్రేడ్స్ తప్పకుండా ప్రజలకు సన్నిహితం కావాలి, వాళ్ల భావాలను సరిగా అర్థం చేసుకోవాలి, వాళ్ల భావాలతో, ఉద్వేగాలతో మన మెదడు ప్రభావితం కావాలి. ప్రజల భావాలు మన మెదడుపై బలమైన ముద్రవేయకపోతే మనం సులభంగా ఊగిసలాటకు గురవుతాము. ప్రజల భావాలు మన మెదడుపై బలమైన ముద్ర వేసివుంటే మన పనిలో మనకు సమస్యలు ఎదురయినప్పుడు వాటిని సులభంగా ఎదుర్కోగలం. గతంలో యుద్ధాలలో అనేక సార్లు సమస్యలను ఎదుర్కొనే వాళ్లం. కొన్ని సందర్భాలలో అర్ధరాత్రి వరకు కూడా పరిష్కారాన్ని కనుక్కోలేకపోయేవాళ్లం. తరువాత సమస్యను పక్కన బెట్టి నిద్ర పోయే వాళ్లం. కాని మరుసటి రోజు మాకు పరిష్కారం లభించేది. 'సమస్యలు ఎడతెగనిదిగా కన్పిస్తుందని' సన్-యెట్-సేన్ చెప్తాడు. అతనికి 40 సంవత్సరాల సుదీర్ఘ అనుభవముంది. మనకు కూడా దశాబ్దాల అనుభవముంది. ఎప్పుడు సమస్య ఎదురయినా ప్రజలను సంప్రదించాలని మనకు బాగా తెలుసు. ప్రజలతో సమావేశం ఏర్పాటు చేయడం వల్ల హాయిగా నిద్రపోగలం.

.................మావో

# ప్రత్యామ్నాయం పాలకవర్గాలకే కానీ ప్రజలకు కాదు

ఈ మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్ పార్లమెంటరీ రాజకీయ రంగంలో కొన్ని మార్పులు చోటు చేసుకుంటున్నాయి. అందులో ముఖ్యమైనది చిరంజీవి నూతన పార్టీ ఏర్పాటు ప్రకటన. దీనితో పాటు రామచంద్రారావు అనే న్యాయవాది ఏర్పాటు చేసిన సర్వజన సమ్మేళనం, హైదరాబాద్‌లో బి.ఎస్.పి. ఆధ్వర్యంలో జరిగిన సభ కూడా రాష్ట్ర రాజకీయ వాతావరణంలో చోటు చేసుకుంటోన్న మరికొన్ని సమీకరణాలను తెలియజేస్తున్నాయి.

రాష్ట్రం మొత్తానికి సంబంధించి చూస్తే ప్రధానమైన బూర్జువా పార్టీలు కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలే. టి.ఆర్.ఎస్. తెలంగాణకు పరిమితమైన పార్టీ. వామపక్షాల ప్రాబల్యం రాష్ట్రంలో పెద్దగా లేదు. బి.జె.పి. మాటకొస్తే రాష్ట్రంలో ఉనికి కోసం తాపత్రయపడుతున్న బలహీన శక్తిగా ఉందది. ప్రస్తుత అవినీతి రాజకీయాలకు ప్రత్యామ్నాయంగా ఏర్పడిందని చెప్పుకుంటున్న లోక్‌సత్తా ఒక ప్రాబల్య శక్తిగా ఎదగలేకపోతోంది. ఫలితంగా ప్రజావ్యతిరేక పార్టీలుగా ఎంతగా ముద్రపడినప్పటికీ కాంగ్రెస్, తె.దే.పా.లే పరస్పరం అధికారం మార్చుకుంటున్నాయి. కాంగ్‌పై ప్రజలు బాగా విసిగిపోయినప్పుడు తె.దే.పా.నూ, తె.దే.పా.పై విసిగి పోయినప్పుడు కాంగ్‌ని ప్రజలు కుర్చీలో కూర్చోబెడుతున్నారు. ఈ పరిస్థితిలో మూడవ ప్రత్యామ్నాయానికి రాష్ట్రంలో చోటువుందని భావించిన రాజకీయ శక్తులు తమ సన్నాహాలను ప్రారంభించాయి.

గతంలోనూ మూడవ ప్రత్యామ్నాయం కోసం కొన్ని ప్రయత్నాలు జరిగాయి కానీ అవి విజయవంతం కాలేదు.

ఇప్పుడు జరుగుతున్న ఈ నూతన సమీకరణాలన్నీ కులం కేంద్రంగా ఏర్పడుతున్నాయని చెప్పవచ్చు. సమాజంలో పునాది పాత్రను పోషిస్తున్న కులం అధికారంలో కీలకస్థానం వహిస్తోంది. మెజారిటీగా ఆధిపత్య కులాలే అధికారాన్ని శాసిస్తున్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో రెడ్డి, కమ్మ, వెలమ కులాలే అధికారాన్ని పంచుకుంటున్నాయి. కాంగ్రెస్ పార్టీ రెడ్డి కులానికి ప్రాతినిధ్యం వహిస్తే తె.దే.పా. కమ్మ కులానికి ప్రాతినిధ్యం వహిస్తోంది. బ్రాహ్మణ, వైశ్య వంటి మరో రెండు అగ్రకులాలు రాష్ట్రంలో ఎన్నడూ అధికారాన్ని శాసించే స్థితిలో లేవు. ఇవి అధికారంలోకి రావాలంటే రెడ్డి, కమ్మ, వెలమ ఆధిపత్యానికీ, అవి ప్రాతినిధ్యం వహిస్తోన్న కాంగ్రెస్ తె.దే.పా.ల ఆధిపత్యానికీ అడ్డుకట్ట వేయడం అవసరం. కానీ సంఖ్యారీత్యాగానీ, ప్రాబల్యం రీత్యాగానీ వీటికంత శక్తి లేదు. అందుకే ఉత్తరప్రదేశ్ తరహాలో ఇన్నాళ్లూ అధికారానికి దూరంగా వున్న వెనుకబడిన కులాలన్నింటితో కల్సి అధికారంలోకి రావాలనేది ప్రముఖ బ్రాహ్మణ న్యాయవాది రామచంద్రరావు ఆలోచన. ఈ ఆలోచనను ఆచరణలో పెట్టడం కోసం రామచంద్రారావు కొన్నాళ్ళు బాగానే హడావుడి చేశాడు. బి.సి, కాపు, మాల, మాదిగ, బ్రాహ్మణ, వైశ్య వంటి కుల నాయకులను ఒక వేదిక మీదకు పిలిచి సర్వజన సమ్మేళనం ఏర్పడినట్టు ప్రకటించాడు. అవసరమైతే బి.ఎస్.పి.లో చేరుతామనీ చెప్పాడు. కొద్ది రోజులకే ఇదంతా సద్దుమనిగినట్టయింది. భవిష్యత్తులో రామచంద్రారావు ఎటు అడుగులు వేస్తాడో వేచి చూడాల్సిందే.

ఒకవేళ రామచంద్రారావు తన ప్రయత్నాలను కొనసాగిస్తాడనుకుంటే, ఇప్పటిదాకా వైశ్య, బ్రాహ్మణ కులాలు అధికారాన్ని శాసించే స్థాయిలో ఉండకపోవచ్చు గానీ, ఈ కులాలకు చెందిన వారు వ్యక్తులుగా అధికారంలో ముఖ్యమైన భూమికను పోషిస్తున్నారు. మరి వీరంతా తమ తమ పార్టీలనూ, ప్రయోజనాలను వదిలి రామచంద్రారావు వెనుక వస్తారా అన్నది ఒక సందేహం. ఇకపోతే అధికారంలోకి రావడానికి దళిత, బహుజన కులాలతో చేతులు కలుపాలనుకుంటున్న వీరు ఆ తర్వాత దళిత బహుజనులకు అధికారంలో తగిన భాగస్వామ్యాన్ని కల్పిస్తారా అన్నది మరో సందేహం. అధికార పీఠాన్ని ఎక్కడానికి దళిత, బహుజనులను కేవలం సోపానాలుగా వాడుకునే అవకాశాలే ఎక్కువని చెప్పవచ్చు.

ఉత్తరప్రదేశ్ వంటి పెద్ద రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వున్న బి.ఎస్.పి. నేత మాయావతి ప్రధాని పదవిపై ఆశలు పెట్టుకుంది. తన ఆశ నెరవేర్చుకోవడం కోసం ఆమె మిగితా రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోనూ బి.ఎస్.పి. స్థితిని గణనీయంగా మెరుగుపర్చుకోవాలనుకుంటోంది. అందులో భాగంగా దళిత, బహుజనులకు అధికారం పేరిట రాష్ట్రంలో వివిధ సమీకరణలకు ప్రయత్నించింది. తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకు అనుకూల వైఖరిని

ప్రకటించింది. నరేంద్ర నాయకత్వం వహిస్తోన్న టి.ఆర్.ఎస్ (ఎన్) పార్టీని బి.ఎస్.పి.లో విలీనం చేసుకుంది.

పై రెండు పరిణామాలు చోటు చేసుకున్న కాలంలోనే చిరంజీవి రాజకీయ ప్రవేశంపై ఉహాగానాలు వెలువడ్డాయి. ఒక దశలో చిరంజీవి బి.ఎస్.పి.లో చేరవచ్చనే వార్తలూ వచ్చాయి. తాజాగా చిరంజీవి పార్టీ ఏర్పాటు చేస్తాడనే వార్త అధికారికంగానే వెలువడింది. ఇది పైరెండు పరిణామాలకంటే ముఖ్యమైనది. వీళ్లు సామాజిక న్యాయం, అందరికీ విద్యను తమ పార్టీ లక్ష్యంగా ప్రకటించుకున్నారు. లోక్‌సత్తా, వామపక్షాలతో కలిసి పని చేస్తామని కూడా ప్రకటించుకున్నారు.

కులరహిత పార్టీగా వుండాలని చిరంజీవి కోరుకుంటున్నాడని వార్తలు వచ్చినప్పటికీ ఈ పార్టీకీ కులం ముద్రపడింది. రెడ్డి, కమ్మ, వెలమ తర్వాత కాపులు సామాజికంగా ఉన్నత స్థాయిలో ఉన్నప్పటికీ అధికారంలో వారికి తగిన స్థానం లేదనే వాదన ఎప్పటినుండో వుంది. ముద్రగడ పద్మనాభం వంటి వారు కాపునాడు పేరుతో కాపులను ఏకం చేసిన ప్రయత్నాలు పెద్దగా ఫలించలేదు. కనుక కాపుల ప్రతినిధిగా చిరంజీవి రాజకీయాల్లోకి రావాలనే ఆకాంక్షలు కాపుల నుండి ఎప్పటినుండో వినిపిస్తున్నాయి. ఒక్క కాపు కులానికే కాక మిగితా బి.సి కులాలన్నింటి ప్రతినిధిగా చిరంజీవి రాజకీయల్లోకి రావాలనే ఆకాంక్షలు కూడా పాతవే. సరే ఏది ఏమైనా చిరంజీవి ఇక రాజకీయాల్లోకి వచ్చేసినట్టే.

ఈ ప్రభావం రాష్ట్ర రాజకీయ రంగంపై ఎలా ఉండబోతుందీ, అనుకుంటే ఎన్.టి. రామారావు రాజకీయాల్లోకి వచ్చిన పరిస్థితితో నేటి పరిస్థితిని కొందరు పోలుస్తున్నారు. కానీ ఇలా పోల్చడం అతిశయోక్తే అవుతుంది. ఎన్.టి.ఆర్. రాజకీయాల్లోకి ప్రవేశించేనాటికి వున్న పరిస్థితి వేరు. ఆనాడు రాష్ట్రంలో మరో బలమైన ప్రతిపక్షం లేదు. 35 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసిగి వున్నారు. పైగా రెడ్ల ఆధిపత్యానికి పోటీగా, డబ్బు బలం వున్న కమ్మ కులం ఎన్.టి.ఆర్.ను రాజకీయాల్లోకి తెచ్చింది. ఇక ఎన్టిఆర్ నోట్లో నుండి గంభీరంగా వచ్చిన తెలుగుజాతి ఆత్మగౌరం అనేమాట తెలుగు ప్రజల మీద వేసిన ప్రభావం తక్కువేం కాదు. ఆనాడు విప్లవోద్యమంపై తీవ్రమైన అణచివేత కొనసాగుతుండేది. ప్రజలు ఎందరో తమ ప్రియతమ నాయకులను పోగొట్టుకున్నారు. ఎందరో విప్లవ సానుభూతిపరులూ, వుద్యమ ప్రాంతాల్లోని సాధారణ ప్రజలూ ప్రాణాలు కోల్పోయారు. చిత్రహింసలకూ, జైలు శిక్షలకూ గురయ్యారు. అటువంటి భీతావహ నిర్బంధ వాతావరణంలో 'నక్సలైట్లు దేశభక్తులు, నా సోదరులు' అన్న ఎన్.టి.ఆర్. వాక్కు ప్రజలపై వేసిన ప్రభావం గణనీయమైనది. వీటన్నింటికి తోడు, సినీ నటుడిగా ఆయనకున్న గుర్తింపు... ఇవన్నీ ఆనాడు ఎన్.టి.ఆర్. ప్రభంజనానికి తోడ్పడ్డాయి.

చిరంజీవికీ సినిమా నటుడిగా ఉన్న గుర్తింపు తక్కువేం కాదు. అయితే ఆయనకు రాష్ట్రంలోని రెండు ఆధిపత్య కులాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెస్, తె.దే.పా.లు పోటీగా ఉన్నాయి. ఇక తెలంగాణాలోనయితే టి.ఆర్.ఎస్. సహా మూడు పార్టీలను చిరంజీవి ఎదుర్కోవాలి.

ఆనాడు తెలుగుజాతి ఆత్మగౌరవం ప్రజల మనసుల్లో హత్తుకుంది. కానీ నేడు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ పోరాటం హోరెత్తుతున్న సమయంలో చిరంజీవి పార్టీ ఏర్పడబోతోంది. కానీ చిరంజీవి తెలంగాణా పట్ల ఎటువంటి వైఖరినీ ప్రకటించలేదు. దీనర్థం తెలంగాణా రాష్ట్రానికి ఆ పార్టీ వ్యతిరేకమనే. చిరంజీవి పార్టీకి ఇదొక తీవ్ర అననుకూలాంశం. తెలంగాణా ప్రజల ఆత్మాభిమానం ముందు ఏ సినీ ప్రభంజనమూ పని చేయదు.

ఈ అననుకూల అంశాలున్నప్పటికీ చిరంజీవికి అనుకూలాంశాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా ప్రపంచబ్యాంకు ఏజెంటుగా మారిన చంద్రబాబు ఏడేళ్ల పాలనతో విపరీతంగా విసిగిపోయిన ప్రజలు రాజశేఖర్ రెడ్డిని అధికారంలోకి తెచ్చారు. కానీ రాజశేఖర్‌రెడ్డి సామ్రాజ్యవాదానికి ఊడిగం చేయడంలో బాబును మించిపోయాడు. అంతేకాదు విప్లవోద్యమంపై చంద్రబాబు ప్రయోగించిన హింస రికార్డులను సృష్టించి ప్రజల జీవనాన్ని అతలాకుతలం చేసింది. దానికి విరుగుడుగా నక్సలైట్లతో చర్చలని ప్రకటించిన రాజశేఖర్ రెడ్డిని అధికారంలోకి తెస్తే, రాజశేఖర్ రెడ్డి చర్చల పేరుతో ప్రజలను మోసం చేశాడు. హింసను ప్రయోగించడంలో చంద్రబాబు నెలకొల్పిన రికార్డులను బద్దలుకొట్టాడు. ఫలితంగా ప్రజల్లో రాజశేఖర్ రెడ్డి పాలనపట్ల వ్యతిరేకత పెరిగింది. మరి కాంగ్రెస్‌ను ఓడించాలంటే ప్రజల ముందున్న ప్రత్యామ్నాయం సామ్రాజ్యవాద ఏజెంట్‌గా ఎప్పుడో నిరూపించబడిన చంద్రబాబును గెలిపించడమే. ఇటువంటి

పరిస్థితుల్లో మరొక ప్రత్యామ్నాయంగా ముందుకు రావడం అనేది చిరంజీవికి అనుకూలాంశమే.

అంతేకాదు రెడ్డి, కమ్మ, వెలమ ఆధిపత్యాలను కూలగొట్టాలని కోరుకునే ప్రజలక్కూడా ఇప్పుడు చిరంజీవి పార్టీ ఒక ప్రత్యామ్నాయంగా కనబడుతుంది. చిరంజీవి ద్వారానే బి.సిలకు రాజ్యాధికారం అని జరుగుతున్న ప్రచారం చిరంజీవికి అనుకూలిస్తుంది. ఏ నేర చరిత్రా లేని వారికీ, మహిళలకూ, మైనారిటీలకూ, వెనకబడిన తరగతులకూ చిరంజీవి పార్టీలో స్థానం కల్పిస్తారని జరుగుతున్న ప్రచారం కూడా ఆ పార్టీకి అనుకూలమైనదే. ఇక చిరంజీవికి వున్న సినీ గుర్తింపు, పలు సామాజిక కార్యక్రమాల ద్వారా పొందిన మంచి మనిషి అనే గుర్తింపూ కొందర్ని ఆకట్టుకుంటుంది. విప్లవోద్యమంపై చిరంజీవి ప్రకటించే వైఖరి కూడా అతని గెలుపును ప్రభావితం చేస్తుంది.

ఈ కారణాలన్నింటి వల్ల చిరంజీవి రాజకీయ ప్రవేశం అనేది, కాంగ్రెస్, టి.డి.పి.ల్లో అలజడిని కల్గిస్తోంది. సమీకరణాల్లో భారీ మార్పులు చోటుచేసుకుంటాయని అవి భయపడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ అవలంభిస్తోన్న కొన్ని చర్యల వల్ల చిరంజీవిలో కాంగ్రెస్ వ్యతిరేకత పెరుగుతోందనీ, చిరంజీవి పట్ల పార్టీ వైఖరిని మార్చుకోవాలనీ కాంగ్రెస్ నేతలు కొందరు సోనియాకు ఉత్తరం రాశారు. ఇప్పటికే మాల మహానాడు 'వర్గీకరిస్తే చిరంజీవి పార్టీలో చేరుతాం' అని కాంగ్రెస్‌ను బెదిరిస్తోంది.

చిరంజీవి పార్టీకి అనుకూలతలు వుండడం వల్ల వామపక్షాలు అతనితో మైత్రికి మొదటి నుండీ ఉత్సాహం చూపిస్తున్నాయి. ఆ మైత్రిని అందుకోవడానికి చిరంజీవి కూడా సిద్ధంగా వున్నాడని తెలుస్తోంది కనుక ఇక వాటికి ఏ బెంగాలేదు.

మొత్తంగా చిరంజీవి రాజకీయ ప్రవేశం రాష్ట్ర రాజకీయ రంగంపై భారీ ప్రభావం వేస్తుంది అని చెప్పవచ్చు. సమీకరణాల్లోనూ తీవ్రమైన మార్పులే చోటుచేసుకునే అవకాశం వుంది.

అయితే చిరంజీవి రాజకీయ ప్రవేశం ప్రజల జీవితాలను ఏమన్నా మార్చగలదా? ఈ ప్రశ్నను మరోరకంగా కూడా వేసుకోవచ్చు. చిరంజీవి పార్టీ ప్రజలకు నిజమైన ప్రత్యామ్నాయం అవుతుందా? ఈ ప్రశ్నలకు, 'లేదు', 'కాదు' అనే జవాబు చెప్పుకోవాలి. నిరంకుశ కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా ప్రజలను నమ్మించి రకరకాల జనాకర్షక పథకాలతో ప్రజల ముందుకు వచ్చిన తె.దే.పా. అతి త్వరలోనే తన ఫాసిస్టు స్వభావాన్ని బయటపెట్టుకున్న చరిత్ర మన కాలందే. చిరంజీవి స్వతహాగా మంచివాడే కావొచ్చు. ఆయనలో సేవా తత్పరత ఉండొచ్చు. కానీ ఆయన అధికారంలోకి రావాలంటే అవినీతికి పాల్పడవల్సిందే. డబ్బులు వెదజల్ల వల్సిందే. సాధ్యా సాధ్యాలు మరిచి వాగ్దానాలు చేయవల్సిందే. ఓటర్లను భ్రమల్లో ముంచెత్తాల్సిందే. అంతేకాదు అవినీతి, నేర చరిత్ర వున్న వాళ్లను పార్టీకి దూరంగా వుంచుతామని చెప్పుకుంటున్నారు. కానీ అటువంటి వారు ఒకరిద్దరు దొరకవచ్చునేమో కానీ అందరూ అటువంటి వారే దొరకడం దుర్లభం. ఎందుకంటే బూర్జువా రాజకీయాలను సంపాదనా మార్గంగానే ఎంచుకుంటున్నారు ఎవరైనా. లక్షలు పెట్టుబడి పెట్టి రాజకీయాల్లోకి రావడం, కోట్లు సంపాదించడం అనేదే అందరి లక్ష్యంగా ఉంటోంది. కనుక చిరంజీవి మొదటి అడుగులోనే రాజీపడక తప్పదు. ఇక అధికారంలోకి వస్తే, వచ్చాక సామ్రాజ్యవాద ప్రయోజనాలకు పనిముట్టుగా మారాల్సిందే. ఇప్పటికే ప్రభుత్వాలు ఒప్పుకున్న విధానాలను ముందుకు తీసుకుపోవాల్సిందే. ఇప్పటికే నయావలస తరహా సామ్రాజ్యవాద దోపిడీతో దేశం మునిగివుంది. ఇదే బూర్జువా చట్రంలో అధికారంలోకి వచ్చే ఏ పార్టీ అయినా ఇప్పుడు చేయగల్గింది ఏంటంటే, సామ్రాజ్యవాద విధానాలను తమ ప్రభుత్వ విధానాలుగా ప్రజలపై రుద్దడం, ప్రజల్లో తిరుగుబాటు వస్తే అణచివేతను ప్రయోగించడం. అంటే కేవలం సామ్రాజ్యవాద ఏజెంట్లుగా మాత్రమే పని చేయడం. ఇంకా చెప్పాలంటే ప్రధాన స్రవంతి అని పిలవబడే మురికి గుంటలో ఈదడం.

దోపిడీపైనే ఆధారపడి వున్న ప్రస్తుత చట్రంలో నిజమైన ప్రత్యామ్నాయాన్ని సాధించడం సాధ్యం కాదు. ఈ చట్రాన్ని సాయుధ పోరాటం ద్వారా కూలగొట్టి కార్మికవర్గ నాయకత్వంలో ప్రజలు ఏర్పరుచుకునే విప్లవ రాజ్యాధికారమే నిజమైన ప్రత్యామ్నాయం అవుతుంది.

కనుక ప్రజలు, రాజకీయాల్లోకి ఎవరు వచ్చినా, ఎన్ని కొత్త పార్టీలు పుట్టినా ఓట్ల రాజకీయాలతో తమ బతుకులు మారవని గుర్తించాలి. ఈ పార్టీలన్నింటినీ వ్యతిరేకించాలి. విప్లవోద్యమంలో మరింతగా సమీకృతమై, నిజమైన ప్రత్యామ్నాయ రాజ్యాన్ని సాధించుకోవాలి.

# అమరుల జీవిత చరిత్రలు

## ప్రజాకవి, మాతృభాషా ప్రేమికుడు కామ్రేడ్ దసూరాం మాలెకా అమర్ రహే!

ప్రజాకవి కామ్రేడ్ దసూరాం మాలెకా 2007, సెప్టెంబర్ 10వ తేదీన అమరుడయ్యాడు.ప్రజలకోసమే బతికిన, ప్రజల కోసమే రాసిన దసూరాం ప్రజలకోసమే ప్రాణమిచ్చాడు.

మాతృభాషలన్నింటినీ ఇంగ్లీష్ మింగేస్తున్న కాలంలో, మాతృభాష మాట్లాడేవాళ్లను చిన్నచూపు చూస్తున్న కాలంలో, మాతృభాష మాట్లాడటాన్ని నామోషిగా భావిస్తున్న కాలంలో, అంతరించిపోతున్న తన మాతృభాషను పునరుజ్జీవింప చేయడానికి ఉద్యమించిన దసూరాం గురించి చెప్పుకోవడం సముచితమే కాదు, గర్వకారణం కూడా.



దసూరాం ప్రజాకవి మాత్రమే కాదు. భాషా ప్రేమికుడు మాత్రమే కాదు. మావోయిస్టు పార్టీ సగర్వంగా చెప్పుకోగల్గిన కార్యకర్త కూడా. అతని కవిత్వానికీ, అతని భాషా స్వాభిమానానికి శాస్త్రీయమైన వర్గ దృక్పథాన్ని అందించింది మావోయిస్టు పార్టీ ఆచరణే. అమరుడయ్యేనాటికి అతను ఒరిస్సా రాష్ట్రంలోని బాశధార డివిజనల్ పార్టీ కమిటీ సభ్యుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు.

కామ్రేడ్ దసూరాం ఒరిస్సా రాష్ట్రంలోని గజపతి జిల్లా గుడ్రిపొంక గ్రామంలో కుయి ఆదివాసీ కుటుంబంలో పుట్టాడు. వెనకబడిన ప్రాంతంలో పుట్టినప్పటికీ, చిన్నప్పుడే తండ్రిని కోల్పోయినప్పటికీ 7వ తరగతి వరకూ చదువుకోగల్గాడు. అతను సహజ కవి. చిన్నప్పటి నుండీ కవితలూ పాటలు రాసేవాడు. తను చదువుకున్నప్పటికీ రాష్ట్ర అధికార భాష(ఒడియా)కు లొంగి పోకుండా తన మాతృభాష కుయిలోనే పాటలూ, కవితలూ అల్లి అణగారిపోతున్న,చిన్నచూపుకు గురవుతున్న తన భాషలోని సొగసును ప్రపంచానికి చాటే ప్రయత్నం చేశాడు. ప్రారంభంలో అతను పెళ్లి పాటలూ, క్రిష్టియన్ మత ప్రచార పాటలూ రాశాడు.

1995లో ఈయనకు విప్లవోద్యమం పరిచయం అయింది. ఆ పరిచయం అతన్ని విప్లవకారుడిగా తీర్చిదిద్దింది. అతని కవితా వస్తువునే మార్చివేసింది. అతని కలం కష్ట జీవులకు అండగా నిలిచిన ఆయుధమైంది. ఆ కలం నుంచి జాలువారిన వందల కవితలూ, పాటలూ ఆదివాసీల్లో దళితుల్లో పోరాట జ్వాలలను రేకిత్తించాయి. ప్రజల్లో భాషా స్వాభిమానాన్ని పెంపొందించాయి. అనతి కాలంలోనే ఆ కలం ఒక సాంస్కృతిక ఉద్యమంగా ఎదిగింది. ఆ ఉద్యమం పాలక వర్గాల్లో ప్రకంపనలు సృష్టించింది. అందుకే ఆంధ్ర ప్రదేశ్ పోలీసులు అతన్ని ఎత్తుకుపోయి 16 రోజుల వరకూ ఎవరికీ ఆచూకీ తెలియనీయకుండా చిత్రహింసలు పెట్టారు. అయినా అతను లొంగిపోలేదు. దానితో ఆంధ్ర–ఒరిస్సా పోలీసులు తప్పుడు కేసులు పెట్టారు. ఫలితంగా 16 నెలలు అతను జైల్లో వున్నాడు. అతన్ని బంధించారు గానీ, అతని కలానికి సంకెళ్లు వేయలేక పోయారు. జైల్లో ఉన్నప్పుడే తన తోటి కామ్రేడ్స్‌తో చర్చించి, కుయి భాషకు లిపిని తయారు చేశాడు.

అతను జైల్లో ఉన్న కాలంలో అభ్యుదయ రచయితలూ,ప్రజాస్వామిక వాదులెంతో మంది అతన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 'మట్టిలో పుట్టిన మాణిక్యం' అంటూ పత్రికలు అతన్ని ఎత్తి పడుతూ రాశాయి. అట్లా కామ్రేడ్ దసూరాం ఒక విప్లవ కవిగా రాష్ట్ర వ్యాప్త గుర్తింపును పొందాడు.

విడుదలై వచ్చాక తన ఆచరణను మరింత చురుగ్గా కొనసాగించాడు. రాజ్యనిర్బంధానికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన అనేక సభలూ, సమావేశాల్లో తన గళాన్ని విప్పాడు.

# ఉద్యమమే శ్వాసగా జీవించిన కామ్రేడ్ పున్నారావుకు మరణంలేదు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సగర్వమైన సాయుధ రైతాంగ పోరాట చరిత్రే కాదు, సుసంపన్నమైన ప్రజాస్వామిక ఉద్యమాల చరిత్ర కూడా ఉంది. ఈ ఉద్యమాల్లో చురుకైన పాత్ర వహిస్తున్న ఎందరో ప్రజాస్వామిక వాదులపై మావోయిస్టులని ముద్రవేసి, రాజ్యం తీవ్ర నిర్బంధానికి గురి చేస్తోంది, హత్యలకూ పాల్పడుతోంది. అయినా ఈ పాశవిక నిర్బంధానికి తలవంచకుండా, ఆ నిర్బంధానికి వ్యతిరేకంగా, ఇంకా మరెన్నో ప్రజాస్వామిక హక్కుల సాధన కోసం ఈ ఉద్యమకారులు పోరాటాలు నిర్మిస్తూనే ఉన్నారు. అలా తలవంచని యోధుడిగా పని చేసిన కామ్రేడ్ పున్నారావు 2007, జూన్ 21న అనారోగ్యంతో కన్నుమూశాడు. ఒకవైపు తీవ్ర అనారోగ్యం పీడిస్తున్నా, మరోవైపు తీవ్ర రాజ్య నిర్బంధం వేటాడుతున్నా చివరి శ్వాస వరకు ప్రజల పక్షాన దృఢంగా నిలబడ్డ కామ్రేడ్ పున్నారావును ఆంధ్రప్రదేశ్ ఉద్యమ చరిత్ర తప్పక స్మరించుకుంటుంది.



కామ్రేడ్ పున్నారావు గుంటూరు జిల్లాలోని మాచవరం గ్రామంలో ఒక పేద కుటుంబంలో పుట్టాడు. పదవ తరగతి వరకూ సొంత ఊర్లోనే చదివిన అతను, సైన్స్ ప్రధాన విషయంగా ఇంటర్మీడియేట్, ఆ తర్వాత డిగ్రీని గుంటూరు జిల్లాలోని పొన్నూరు పట్టణంలో పూర్తి చేశాడు. వాళ్ల ప్రాంతంలో సాగుతున్న దుర్భరమైన కమ్మకుల అణచివేత అతన్ని ఒక రాజకీయ కార్యకర్తగా మలిచింది. కళాశాల విద్యార్థిగా ఉన్నప్పుడే అతను దళిత వుద్యమాల్లో పాలుపంచుకోవడం మొదలు పెట్టాడు. స్కాలర్‌షిప్‌లు విడుదల చేయడానికి లంచాలు తీసుకునే కళాశాల అధికారుల అవినీతికి వ్యతిరేకంగా అతను విద్యార్థులను పోరుబాట పట్టించాడు. కళాశాల రోజుల్లో ప్రారంభమైన అతని ఉద్యమ జీవితం అప్రతిహతంగా సాగి అతన్ని ఒక ప్రముఖ రాష్ట్ర స్థాయి వుద్యమనాయకుడిని చేసింది.

---

విప్లవోద్యమాన్ని బలోపేతం చేయడానికి తీవ్రంగా కృషిచేశాడు.

ప్రభుత్వ వేధింపులూ, కుటుంబ దుర్భర దారిద్ర్యం, అనారోగ్యంతో వున్న పిల్లలూ, ముసలి తల్లీ... ఇవేవీ తన విప్లవాచరణను మందగింపచేయలేక పోయాయి.

ప్రభుత్వాల ఘోర నిర్లక్ష్యం వల్ల ఆదివాసీ ప్రాంతాలు తరచూ ప్రాణాంతక వ్యాధులబారిన పడ్డం సర్వసాధారణమే. అలా తాను పని చేస్తున్న ప్రాంతంలో ప్రజలకు కలరా వ్యాధి సోకడంతో కామ్రేడ్ దసూరాం వెంటనే స్పందించి తన దగ్గరున్న మందులతో చికిత్స మొదలుపెట్టాడు. అలా ప్రజలకు వైద్యం చేయడం చాలా మంది విప్లవకారులకు ఉన్నట్టే తనకూ ఒక దినచర్యగానే వుండేది. అలా చికిత్స చేసే క్రమంలో ప్రమాదభరితమైన కలరాసోకి కామ్రేడ్ దసూరాం అమరుడయ్యాడు. అలా అక్షరాల ప్రజాసేవలో కామ్రేడ్ దసూరాం కన్నుమూశాడు.

కామ్రేడ్ దసూరాం భౌతికంగా మన మధ్య లేనప్పటికీ తాను సృష్టించిన సాహిత్యంలో, తాను మేల్కొల్పిన మాతృ భాషా స్వాభిమాన పోరులో, తాను నాయకత్వం వహించిన సాంస్కృతిక ఉద్యమంలో నిరంతరం విప్లవ తేజంలా వెలుగుతూనే వుంటాడు.

ఎ.ఒ.బి.– ఒరిస్సా రాష్ట్ర కమిటీల పరిధిలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21ని భాషా దినంగా జరుపుకుంటారు (మాతృభాష పరిరక్షణ కోసం బెంగాలీ ప్రజలు చేసిన పోరాటానికి స్మృతిగా). ఈ సంవత్సరం ఈ ప్రాంతాల్లోని ప్రజలు పార్టీ పిలుపు మేరకు భాషా దినాన్ని దసూరాం మాలెకా స్మృతిగా జరుపుకున్నారు.

కామ్రేడ్ దసూరాం నెలకొల్పిన ఆదర్శాలను నలుదిశలా చాటుదాం. ఆయన ఆశయాన్ని ముందుకు తీసుకుపోవడంలో భాగంగా బలమైన సాహిత్య, సాంస్కృతిక, భాషోద్యమాలను నిర్మిద్దాం. అది మాత్రమే మనం కామ్రేడ్ దసూరాం మాలెకాకు ఇవ్వగలిగే నివాళి. ✡

అతని ఉద్యమ ప్రయాణం రెండు దశలుగా సాగింది. ఆంధ్రప్రదేశ్ దళిత ఉద్యమాలను మలుపు తిప్పిన కారంచేడు, చుండూరు హత్యాకాండల నేపథ్యంలో అతని మొదటి ఉద్యమ దశ అగ్రకుల ఆధిపత్యానికి వ్యతిరేకంగానూ, విద్యార్థి సమస్యలపైనా సాగింది. 1995లో అతను ఎ.ఐ.పి.ఆర్.ఎఫ్.(అఖిల భారత ప్రజా ప్రతిఘటన వేదిక)లో చేరిన తర్వాత అతని రెండవ ఉద్యమ దశ భూస్వామ్య, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంగా ప్రారంభమైంది.

1995 వరకూ అతను బలహీన వర్గాల సమాఖ్యలో చురుగ్గా పని చేశాడు. బి.సి. విద్యార్థులతో కూడా అతను కలిసి పని చేశాడు. 1990లలో ఈ రెండు సంఘాలూ సాంఘిక అణచివేతకు వ్యతిరేకంగా చురుగ్గా పనిచేశాయి. చేనేత కార్మికుల ఆత్మహత్యలకు వ్యతిరేకంగా చేపట్టిన ఆందోళనా కార్యక్రమాల్లో అతను చురుగ్గా పాల్గొన్నాడు. గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో; దళిత, వెనుకబడిన తరగతులపై అగ్రవర్ణాల దాడులకు వ్యతిరేకంగా; దళితులూ, వెనుకబడిన తరగతులూ కల్సి ఒక బలమైన ఉద్యమాన్ని నిర్మించారు. ఇందులో పున్నారావు చురుగ్గా పాల్గొన్నాడు. ఇలా విద్యార్థి జీవితంలోనే అతను ఒక ఆందోళనాకారుడిగా, సామాజిక కార్యకర్తగా, నాయకుడిగా ఎదిగాడు.

1996లో అతను బతుకుదెరువు కోసం తపాలా శాఖలో పని చేశాడు. ఆ కాలంలోనూ గుంటూరు జిల్లాలోనూ, పొరుగు జిల్లాలోనూ సాగిన అన్ని సామాజిక, రాజకీయ ఉద్యమాల్లో పాలు పంచుకున్నాడు. 1998లో ఆంధ్ర ప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థలో అతను కండక్టర్‌గా చేరాడు. ఈ సమయంలో ఎ.ఐ.పి.ఆర్.ఎఫ్.జిల్లా కమిటీ సభ్యుడిగా, గుంటూరు జిల్లా పల్నాడు ప్రాంతంలోని రైతులను, సిమెంటు ఫ్యాక్టరీలు సృష్టిస్తున్న కాలుష్యానికి వ్యతిరేకంగా సంఘటితం చేశాడు. జిల్లాలోని సిమెంటు ఫ్యాక్టరీలు ఇక్కడి వనరులను యథేచ్ఛగా దోచుకోవడమే కాక, కనీస కాలుష్య నివారణ చర్యలు తీసుకునేవి కావు. ఈ ఫ్యాక్టరీలు భారీ ఎత్తున వదిలే ధూళి మేఘాల వల్ల, సమీప గ్రామాలన్నీ కాలుష్యంతో నిండిపోయి ప్రజల ఆరోగ్యాలూ, రైతుల పంటలూ నాశనమయ్యేవి. దీనికి వ్యతిరేకంగా కామ్రేడ్ పున్నారావు రైతులను సంఘటితం చేసి మిలిటెంట్ పోరాటాన్ని నిర్మించాడు. ఈ పోరాటాల ఫలితంగా సిమెంట్ ఫ్యాక్టరీలు దిగి వచ్చి, కాలుష్య నివారణ చర్యలు చేపట్టడమే కాక రైతులకు నష్ట పరిహారాన్ని కూడా చెల్లించాయి.

ఆంధ్ర, బీహార్, దండకారణ్య విప్లవోద్యమాలపై ప్రభుత్వాలు సాగిస్తున్న నిర్బంధానికి వ్యతిరేకంగా ఎ.ఐ.పి.ఆర్.ఎఫ్. 1999లో దేశవ్యాప్త ప్రజా ఉద్యమాన్ని చేపట్టింది. ఈ సంవత్సర కాలంలో పన్నెండుకు పైగా రాష్ట్రాల్లో వందల ర్యాలీలూ, బహిరంగ సభలూ, ప్రజా ఆందోళనలూ చోటు చేసుకున్నాయి. ఇందులో భాగంగా పున్నారావు గుంటూరు జిల్లాలో పలు బహిరంగ సభలనూ ర్యాలీలను నిర్వహించాడు. ఈ క్రమం అతని ఉద్యమ జీవితంలో గుణాత్మకమైన మార్పును తెచ్చింది. ఈ క్యాంపెయిన్ తర్వాత అతను తన జీవితాన్ని పూర్తి కాలం ప్రజా ఉద్యమాలకే అంకితం చేయాలని నిర్ణయించుకున్నాడు.

2000 నుంచీ అతను క్రమబద్ధమైన ఉద్యమ కృషిని ప్రారంభించాడు. ఆ కృషి అతని ఆఖరి క్షణాల వరకూ కొనసాగింది. ఈ ఏడు సంవత్సరాల కాలంలో సామ్రాజ్యవాదానికీ, రాజ్య నిర్బంధానికి వ్యతిరేకంగా సాగిన పలు ఐక్య కార్యాచరణ ఉద్యమాల్లో చురుకైన పాత్ర వహించాడు. ఫేగ్, ముంబయ్ రెసిస్టెన్స్ 2004, పి.డి.ఎఫ్.ఐ.లకు రాష్ట్ర కన్వీనర్‌గా ఉన్నాడు.

చర్చల కాలంలో ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే ఉద్దేశంతో నిర్వహించిన పలు 'ప్రజా అసెంబ్లీ'లకు పున్నారావు నాయకత్వం వహించాడు. అతను ఎ.ఐ.పి.ఆర్.ఎఫ్. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా చాలా కాలం పని చేసాడు. 2001లో ఎ.ఐ.పి.ఆర్.ఎఫ్. రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా ఎన్నికై, అది కొత్తగా ఏర్పడిన ఆర్.డి.ఎఫ్.లో విలీనం అయ్యేంత వరకూ కొనసాగాడు. తర్వాత అతను పి.డి.ఎం. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగానూ, పి.డి.ఎఫ్.ఐ.కు అఖిల భారత సమన్వయకర్తగానూ పనిచేశాడు.

కామ్రేడ్ పున్నారావు ప్రజా ఉద్యమాలకు చురుకైన నాయకత్వం అందించిన ఈ కాలంలో రాజ్య బీభత్సం రోజురోజుకూ విపరీతమైన స్థాయిలో పెరిగింది. అన్ని ప్రజా సంఘాలు ఆఖరికి సమస్యల పునాదిపై ఏర్పడిన తాత్కాలిక సంఘాలూ విపరీతమైన నిర్బంధాన్ని ఎదుర్కొన్నాయి. వందలాది ప్రజా ఉద్యమకారులు హింసకూ, అవమానాలకూ గురయ్యారు. పదుల సంఖ్యలో వుద్యమకారులను రాజ్యం ప్రత్యక్షంగానో, లేదా 'కోబ్రాలు', 'టైగర్లు' పేరుతో పరోక్షంగానో హత్య చేసింది. కామ్రేడ్ పున్నారావు ఈ కాలమంతా అనేక సార్లు ఈ నిర్బంధానికి వ్యతిరేకంగా, పలు సంఘాలతో కల్సి ఉద్యమాలను నిర్మించాడు. ఎన్‌కౌంటర్లకూ,

# కార్మికవర్గ పుత్రుడు కామ్రేడ్ సుధీర్‌కు విప్లవ జోహార్లు!

కామ్రేడ్ సుధీర్ అన్ని సెక్షన్ల ప్రజల మనిషి. సి.పి.ఐ. (మావోయిస్టు)కు చెందిన అన్ని స్థాయిల నిర్మాణాల కోసం పని చేసిన కార్యకర్త. అన్ని పనుల్లోను తను ఒక బాధ్యతాయుతమైన పాత్రను నిర్వహించడంతో ఏ రకమైన పనికైనా కామ్రేడ్ సుధీర్‌ను ఎంచుకోవడం ఉండేది. అనేక భాషలు మాట్లాడం వలన బయట పనులకూ, కొత్త ప్రాంతాలకు పంపడానికీ ముందుగా కామ్రేడ్ సుధీర్ గురించి ఆలోచించడం ఉండేది. ఆ పనులన్నీ చాలా బాధ్యతాయుతంగా నిర్వహించి పార్టీ, ప్రజల సంపూర్ణ విశ్వాసాన్ని పొందిన కామ్రేడ్ సుధీర్ చిన్న వయసులోనే అమరుడు కావడంతో విప్లవ పార్టీ, విప్లవ ప్రజానీకం తమ సహచరుడు, ఉత్తమ కార్యకర్త, ఉన్నత ఆదర్శాలు నెలకొల్పిన గెరిల్లా యోధుడి కోసం, ప్రజల ముద్దు బిడ్డ కోసం తల్లడిల్లి పోయారు.

2008, ఫిబ్రవరి 13న ఉదయం బయలుదేరి 11.30 గంటలకు జైపూర్ చేరుకున్న కామ్రేడ్ సుధీర్‌ను ఆంధ్రా బ్యాంకు దగ్గరలో 12 గంటలకు గ్రేహౌండ్స్, ఎస్.ఐ.బి. పోలీసులు పట్టుకొని, పార్వతీపురంకు తీసుకువెళ్లి చిత్రహింసలకు గురిచేసి రహస్యాలను రాబట్టలేక హత్యచేసి కోరాపుట్ జిల్లా బందుగాం అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో చనిపోయినట్లు ప్రకటించారు. శతృవు చేతికి చిక్కి కూడా దృఢంగా నిలిచి శతృ శిబిరంలోనే వాడిని ఓడించి వీరయోధుడుగా నిలిచిన కామ్రేడ్ సుధీర్ మనకు ఆదర్శప్రాయుడు. అమరుడయ్యే నాటికి కామ్రేడ్ సుధీర్ మల్కన్‌గిరి డివిజనల్ కమిటీ సభ్యుడు.

కామ్రేడ్ సుధీర్‌కు తల్లితండ్రులు ముచ్చటగా పెట్టుకున్న పేరు

---

రాజ్య ప్రాయోజిత ప్రయివేట్ గ్యాంగులైన కోబ్రాలూ, టైగర్లకు వ్యతిరేకంగా 2001లో గుంటూరులో, 1999లో అఖిల భారత స్థాయిలో జరిగిన క్యాంపెయిన్లు వీటిల్లో ముఖ్యమైనవి. వై.ఎస్.ఆర్. ప్రభుత్వం క్రూరత్వంలో చంద్రబాబును మించిపోయింది. చర్చల నుండి వైదొలిగి అది తలపెడుతున్న క్రూర హింసాకాండకు వ్యతిరేకంగా ప్రజా గొంతుకలను ఏకం చేయడం కోసం కామ్రేడ్ పున్నారావు తీవ్రంగా కృషి చేశాడు. ఫలితంగా అనేక సంఘాలతో రాజ్యహింసకు వ్యతిరేకంగా పోరాట కమిటీ ఏర్పడింది. అరెస్టయిన ప్రజా సంఘాల కార్యకర్తల కుటుంబాలను అతను కలుస్తూ వుండేవాడు. ఆ అరెస్టులకు నిరసనగా వారిని వీధుల్లోకి తీసుకువచ్చేవాడు. పున్నారావు చురుగ్గా పని చేసిన ఈ పోరాట కమిటీ ప్రయివేట్ హంతక ముఠాలను సమర్థవంతంగా ఎండగట్టగలిగింది. కనకాచారి, మన్నం ప్రసాద్, కిళింగరావులను కోబ్రాలు హత్య చేసినపుడు, ఈ పోరాట కమిటీని చురుగ్గా ముందుకు నడిపించి ప్రభుత్వాన్ని బహిర్గతం చేశాడు. ఈ చురుకైన ప్రచారం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంఘాలను హత్యచేసే తన పాలసీని సమీక్షించుకోక తప్పలేదు.

రాష్ట్రంలోని నిర్బంధం గురించి నిజనిర్ధారణ చేయడానికి గౌతం నావల్ఖా, ఐ.ఎ.పి.ఎల్., ఆర్.డి.ఎఫ్. ప్రతినిధులతో కూడిన అఖిల భారత బృందాన్ని ఆహ్వానించడంలో అతను కీలకపాత్ర వహించాడు. ఈ బృందానికి ఆటంకాలు కల్పించడానికి పోలీసులూ, హంతక ముఠాలు అనేక ప్రయత్నాలు చేశాయి. పోలీసు కుట్రలను సమర్థవంతంగా తిప్పికొట్టి ఈ బృందం రాష్ట్ర పరిస్థితిని అధ్యయనం చేయడాన్ని పున్నారావు సుసాధ్యం చేశాడు.

పున్నారావు ఒక మిలిటెంట్ ఆందోళనాకారుడు. రాజ్య నిర్బంధాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టడంలో అతను నిరంతరం ముందు వరుసలో నిలబడ్డాడు. అతను ఒక శక్తివంతమైన వక్తగా గుర్తింపు పొందాడు. రాష్ట్రంలోని సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో అతని ఉనికి స్పష్టమైనది. అనేక మిలిటెంట్ ఆందోళనలకు ఆయన నాయకత్వం వహించాడు. అతను అనేక సార్లు అరెస్టయ్యాడు. జైలు శిక్షనూ అనుభవించాడు. అతని మీద ప్రభుత్వం దేశద్రోహమూ, కుట్ర కేసులను బనాయించింది. అతన్ని లొంగదీసుకోవడానికి పోలీసులు మంచానపడ్డ అతని తల్లితండ్రులను కూడా బెదిరించారు.

చివరి రోజుల్లో అతన్ని అనారోగ్యం తీవ్రంగా వేధించినప్పటికీ తన కార్యాచరణ ఏ మాత్రం బలహీనపడలేదు. అలా చివరి శ్వాస వరకూ ప్రజా ఉద్యమాలకు శ్వాసగానే బతికాడు.

భూస్వామ్య, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాన్ని మరింత దృఢంగా ముందుకు తీసికెళ్లడం ద్వారా కామ్రేడ్ పున్నారావుకు నివాళి అర్పిద్దాం.

కులదీప్ రుగ్దర్. పార్టీలోకి వచ్చిన తర్వాత ఈశ్వర్,సుధీర్ అనే పేర్లతో ప్రజలకు సుపరిచితుడు. చిన్న వయసు నుండి పేదరికాన్ని అనుభవించాడు. ఒరిస్సా రాష్ట్రంలోని మల్కన్‌గిరి జిల్లా కలిమెల బ్లాక్ ఆంపాదూర్ గ్రామానికి వచ్చి కామ్రేడ్ సుధీర్ కుటుంబం ప్రస్తుతం ఉంటోంది. కామ్రేడ్ సుధీర్ పుట్టినపుడు వాళ్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పు గోదావరి జిల్లా డొంకరాయికి బతుకుదెరువు వెదుక్కుంటూ వచ్చారు. ఒరిస్సాలో వాల్మీకి తెగకు చెందిన వారిని ఎస్.టి.గా గుర్తించినా, వారిని ఆంధ్రలో దళితుల్ని చూసినట్లే అంటరాని వారిగానే చూస్తారు. ఆర్థిక, సామాజిక వెనుకబాటుతనానికీ, వివక్షకూ రాజకీయంగా నిర్లక్ష్యానికీ గురైన వాల్మీకి తెగలో జన్మించిన సుధీర్ చిన్నప్పటినుండి పోషకాహార లోపంవలన బలహీనంగానే ఉండేవాడు. 2వ తరగతి వరకే చదువుకున్నాడు. చిన్న వయసులోనే ఒక ప్రైవేట్ వాహనంలో క్లీనర్‌గా చేరిన సుధీర్‌కు 20 సంవత్సరాల క్రితం, అమరుడు కామ్రేడ్ పున్నంచందర్ పరిచయమయ్యాడు. ఆనాటి నుండి ఈనాటి వరకు కామ్రేడ్ సుధీర్ ఆలోచనలు కార్యాచరణ కార్మికవర్గ పార్టీ రాజకీయాలకే అంకితమయ్యాయి. ఈ మధ్యకాలంలో తన కుటుంబంలో తండ్రి, తమ్ముడు చనిపోయారు. తల్లి ముసలితనంతో, అనారోగ్యంతో బాధపడుతుండి, అక్క, ఇద్దరు తమ్ముళ్లు ఆర్థిక ఇబ్బందులతోనే కాలం వెళ్లబారుస్తున్నారు. తను వుద్యమంలో పని చేస్తున్న కారణంగా కుటుంబాన్ని బంధువుల్ని పోలీసులు వేధించడం, హింసించడంతో పెదతండ్రీ, అక్క ఆ బాధతోనే చనిపోయారు. ఈ విషయాలేవీ కామ్రేడ్ సుధీర్‌ను తన విప్లవకార్యాచరణ నుండి దూరం చెయ్యలేదు. 1995లో విద్రోహానికి గురై సహచరితో పాటు అరెస్టయి ఆరు సంవత్సరాలు కారాగారంలో బందీ అయ్యాడు. అరెస్టయినపుడు చిత్రహింసలు పెట్టి ఎన్‌కౌంటర్ పేర కాల్చి చంపే ప్రయత్నం చేసినపుడు కూడా మొక్కవోని ధైర్యంతో పార్టీ రహస్యాలను కాపాడి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాడు. తన కంటే ముందే జైలు నుండి బయటికి వచ్చిన సహచరి ఒంటరై, దుష్ట సమాజపు విష సంస్కృతిలో మోసానికి గురై గర్భవతిగా ఉన్నప్పుడు, ఆమెకు మరల అండగా నిలుస్తాననే మాట్లాడాడు. కానీ ఆమె ' నేను మోసగించబడ్డాను గర్భవతిని ఈ పరిస్థితుల్లో నీతో రాలేన'ని చెప్పింది. ఆ పరిస్థితుల్ని కూడా నిబ్బరంగానే ఎదుర్కొన్నాడు.

20 సంవత్సరాల క్రితం పార్టీ పరిచయం అయినపుడు పార్టీ రాజకీయాలను స్వంతం చేసుకొని తనూ అందులో భాగం కావాలనే తపనతో వయసు చిన్నదైనా కామ్రేడ్ పున్నంచందర్‌ను విడవకుండా తిరిగేవాడు. 1990 నుండి 1995లో అరెస్టయ్యే దాకా ప్రజలను కూడగట్టి సంఘాలు పెట్టి కూలీ రేట్ల కోసం, భూమి కోసం, రాజకీయ హక్కుల సాధన కోసం పోరాటాలు నడిపాడు. గెరిల్లాగా అనేక మిలిటెంటు చర్యల్లో భాగమయ్యాడు. ఈ క్రమంలోనే పార్టీ రహస్య యంత్రాంగంలో భాగమై నాయకత్వ కామ్రేడ్స్ మధ్య కొరియర్‌గా పని చేస్తూ ఉద్యమ సమన్వయ కర్తవ్యంలో చాలా బాధ్యతాయుతంగా పని చేశాడు. ఈ క్రమంలో దళంలో పరిచయమైన మహిళా కామ్రేడ్‌ను వివాహం చేసుకున్నాడు. తర్వాత కొద్దికాలానికి ఇద్దరి ఆలోచనల్లోను రాజకీయంగా బలహీనత వచ్చి ఉద్యమం నుండి బయటకు వెడతామని, పార్టీ చెప్పిన చోట ఉంటామని అన్నారు. అక్కడ ఉంటున్న క్రమంలోనే ఇద్దరూ అరెస్టయ్యారు.

పోలీసులు చిత్రహింసలు పెట్టినా లొంగక పోవడంతో బూటకపు ఎన్‌కౌంటర్‌లో కాల్చి చంపాలని ప్రయత్నించారు. వారిద్దరి అరెస్ట్ గురించి పౌరహక్కుల సంఘం, ప్రజాసంఘాలు విస్తృతంగా ప్రచారం చేయడంతో కోర్టుకు హాజరు పరిచారు. జైలులో పార్టీ రాజకీయాలకు కట్టుబడి దృఢంగా నిలబడ్డాడు. 1995లో ఆంధ్ర ప్రదేశ్ జైళ్లలో జరిగిన చారిత్రక పోరాటంలో, రాజమండ్రి సెంట్రల్ జైలులో జరిగిన ఆమరణ నిరాహార దీక్షల్లోను, వివిధ పోరాటాల్లోను చురుగ్గా పాల్గొన్నాడు. జైలులో తనతో పాటు ఉన్న సహచర కామ్రేడ్స్, సహచరి విడుదలైనపుడు ఒంటరిగానే ఉన్నా, జైలు అధికారుల అవినీతి, అణచివేత చర్యలకు వ్యతిరేకంగా పోరాడాడు. తన పోరాట పటిమకూ, ఖైదీలతో కులదీప్ రుగ్దర్‌కు ఉన్న సంబంధాలకూ భయపడిన జైలు అధికారులు విశాఖ సెంట్రల్ జైలుకు పంపించారు. ఆంధ్ర-ఒరిస్సా రాష్ట్రాలలో ఉన్న అనేక కేసులు విచారణ అనంతరం కొట్టవేయడంతో, 2001 ప్రారంభంలో జైలు నుండి బయటకు వచ్చాడు. ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ కాంటాక్టు కోసం ప్రయత్నించి పార్టీని కలిసి, మాట్లాడి వెంటనే ఉద్యమంలో భాగమై పోయాడు. ఆనాటినుండి మరల సాయుధగెరిల్లాగా గెరిల్లాజోన్ ఉద్యమ కర్తవ్యాలను కొనసాగించాడు.

2001లో జరిగిన కలిమెల-మోటు జంటదాడిలో కలిమెల పోలీసు స్టేషన్‌పై దాడిలో క్రియాశీలకంగా పాల్గొన్నాడు. పోలీసు తూటా భుజానికి తగిలి గాయపడినా తనే సహచర కామ్రేడ్స్‌ను బాధపడవద్దని, ఇటువంటివి కూడా యుద్ధంలో భాగమని చెప్పి

ఉత్సాహపరిచాడు. కోరాపుట్‌లో అనేక టార్గెట్‌లపై ఒకేసారి దాడిచేసిన సందర్భంలో, అక్కడ స్థానికంగా అవసరమైన నిర్మాణ, రహస్య యంత్రాంగం పనులు, రెక్కీలు చేసి, దాడిలో క్రియాశీలకంగా పాల్గొన్నాడు. ఆ దాడిలో కామ్రేడ్ సుధీర్ పాత్ర చాలా ముఖ్యమైనది. మల్కన్‌గిరి జిల్లాలోను, ఆంధ్రా సరిహద్దు సీలేరుకు అటు ఇటు జరిగిన అనేక మిలిటెంట్ చర్యలలోను, ఆంబుష్‌లు, ఎదురు కాల్పులు సంఘటనల్లోను కామ్రేడ్ సుధీర్ ధైర్య సాహసాలతో పోరాడాడు.

కామ్రేడ్ సుధీర్‌కు తెలుగు, ఒడియా, బెంగాలీ, హిందీ, కోయ, కుయి భాషలు వచ్చు. రాతలో ఒకటి, రెండు భాషల్లోనే ప్రవేశమున్నా మాట్లాడ్డంలో ఆయా ప్రాంత యాసను పట్టుకొని వారి మనిషిగా చెలామణీ అయ్యే నైపుణ్యం ఉండేది.

కొత్త ప్రాంతానికి ఉద్యమాన్ని విస్తరించాలన్నా, కొత్తదారుల్లో శతృవుకు అర్థం కాకుండా ప్రయాణించాలన్నా కామ్రేడ్ సుధీర్ సహకారాన్ని ఆశించేలా, ఆధారపడేలా ఉండేది. మల్కన్‌గిరి జిల్లాలో పప్పులూరు, పొట్టేరు ప్రాంతాలలో కమాండర్‌గా పని చేసి ఆ ప్రాంత ప్రజల్లో నమ్మకాన్ని కల్పించి సంఘటితం చేశాడు. పార్టీ సభ్యుడిగా, ఏరియా కమిటీ నాయకుడుగా డివిజన్ ప్రజల, కార్యకర్తల విశ్వాసాన్ని చూరగొన్నాడు.

మొదటినుండి కామ్రేడ్ సుధీర్ జీవితం మల్కన్‌గిరి డివిజన్ ఉద్యమంతో పెనవేసుకుపోయింది. కామ్రేడ్ సుధీర్ ప్రజలతో కలిసిపోవడంలో స్థానిక భాషలపై ఉన్న పట్టు ఒక అంశమయితే, వారి సమస్యలను పట్టుకోవడంలో వాటిని పరిష్కరించడంలో ప్రదర్శించిన శ్రద్ధ కూడా ప్రధానమైనదే. 2003లో పప్పులూరు, పొట్టేరులు ఒకే ఏరియా కమిటీ నాయకత్వంలో ఉండేవి. ఆనాడు ఏరియా మొత్తంలో కరువు పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఈ పరిస్థితులలో సుధీర్ నాయకత్వాన వందలాదిమంది ప్రజలు కరువు దాడులకు కదిలారు. ఈ దాడులు కరువుతో కట కటలాడుతున్న ప్రజలకు కొంత ఆసరా అయ్యాయి. ఆ దాడుల స్ఫూర్తి నేటికీ డివిజన్‌లో కొనసాగుతూ పార్టీ ఎప్పుడు పిలుపు ఇచ్చినా ప్రజలు కదలటం వుంది.

గంజాయిని తక్కువ ధరకు కొని, ఎక్కువ ధరకు అమ్ముకుంటూ ఆదివాసీలను దోపిడీ చేస్తున్న షావుకార్లకు బుద్ధి చెప్పటానికి ప్రజలను కదిలించి కెందుగూడ, కుర్మనూరులలో 90 బస్తాల గంజాయిని ధ్వంసం చేయించాడు. దాంతో షావుకార్లు దిగి వచ్చారు. చిత్రకొండ ఏరియాల్లో చౌకీదార్లను రాజీనామా చేయించడంలో, 2005లో తమను ఎస్.టి.లుగా గుర్తించాలనే డిమాండ్‌పై కొండరెడ్లను కదిలించడంలో ప్రధానపాత్ర సుధీర్‌దే.

2005లో మాజీ ఎం.ఎల్.ఎ.(స్థానిక బెంగాలీ) బి.జె.పి. నాయకుడు అరవింద డాలీ ఇంటికి రక్షణగా ఉన్న ఒ.ఎస్.ఎ.పి. పోలీసులపై పి.ఎల్.జి.ఎ. దాడి చేసింది. ఈ దాడిలో కామ్రేడ్ సుధీర్, రూంను స్వాధీనం చేసుకునే టీంలో ముఖ్యపాత్ర వహించి దాడిని విజయవంతం చేయడంలో తోడ్పడ్డాడు. ఈ దాడిలో 8తుపాకులు స్వాధీనం అయ్యాయి.

ఎ.ఒ.బి. మహాసభ పిలుపు మేరకు డివిజన్‌లో టి.సి.ఒ.సి.ని కొనసాగించడానికి అవసరమైన పేలుడు పదార్థాలు సమకూర్చుకోవడానికి మైనింగ్ ప్రాంతం (చలాన్‌గూడ)లో పి.ఎల్.జి.ఎ. బలగాలు దాడి చేశాయి. ఈ దాడిలో రెండు వేల డిటనేటర్లు, ఇతర పేలుడు పదార్థాలు స్వాధీనమయ్యాయి. అయితే దాడి చేసి వెళ్తున్న క్రమంలో పోలీసులు ఎదురు పడడంతో ఏర్పడిన గందరగోళం వల్ల దారి తప్పితే, ఆ టీంను సురక్షితంగా కామ్రేడ్ సుధీర్ రిట్రీట్ చేయించాడు. బైలదిల్లా నుండి విశాఖకు ఇనుపఖనిజం తరలించే పైప్‌లైన్ ధ్వంసం చేయటంలో, అక్కడ స్వాధీనం చేసుకున్న సోలార్ ప్లేట్లను ప్రజలలో పంపిణీ చేయడంలో కామ్రేడ్ సుధీర్ డి.వి.సి. సభ్యుడిగా ప్రముఖ పాత్ర పోషించాడు.స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు కామ్రేడ్ లక్ష్మ అరెస్టుకు కారకుడు ముకుందా మాడిని శిక్షించడంలో ప్రధానపాత్ర కామ్రేడ్ సుధీర్‌దే.

కామ్రేడ్ సుధీర్‌ది నెమ్మదైన, ఎవరినీ నొప్పించని స్వభావం. ప్రజలను ప్రేమిస్తూ, వాళ్ల సమస్యలపై స్పందిస్తూ, ఏ తెగ ప్రజలలోనైనా సుధీర్ తమవాడే అనిపించుకొనే ప్రత్యేకత అతనిది. ఆలోచనలో ఆచరణలో, అతి సాధారణత్వంతో, ఎటువంటి కష్టమైన పనినైనా లోటుపాటు లేకుండా చేసే, నిజమైన కార్మిక వర్గ పుత్రుడు. అనేక ప్రత్యేకతలతో, అనేక పనులకు ఆధారమైనా, పై కమిటీ పనులూ డివిజన్ పనులలో తన ప్రాధాన్యత అర్థమవుతున్నా, తను గొప్ప వాడిననే అహంభావానికి గురికాని వ్యక్తిత్వం తనది. పైగా ఎప్పుడూ నమ్రతగా, గౌరవంగా వుంటూ, ప్రతి క్షణం నేర్చుకునే విద్యార్థిగా ఉండటం సుధీర్‌కే సొంతం. ఎంత సున్నిత మనస్కుడుగా ఉంటాడో, క్యాడర్‌కు విషయాలను అర్థం చేయించడంలో ఎంత నెమ్మదిగా ఉంటాడో, ప్రజలలో

# శత్రు గుండెల్లో అలజడై ఎగిసిన సాహస కెరటాలు

# కామ్రేడ్స్ చట్ల మొగిలి, రామేలకు విప్లవ జోహార్లు!

మల్కన్‌గిరి జిల్లాలోని కలిమెల ఏరియాలో ఎం.వి-47 స్టేషన్ పోలీసులపై 2007, ఏప్రిల్లో పి.ఎల్.జి.ఎ. సంతలో దాడి చేసింది. ఈ దాడిలో ఒక సి.ఆర్.పి.ఎఫ్.ఎస్.ఐ. చావగా అయిదుగురు పోలీసులు గాయపడ్డారు. కొన్ని ఆయుధాలూ పి.ఎల్.జి.ఎ. వశమయ్యాయి. ఈ దాడిని విజయవంతం చేసిన టీం తిరిగి వస్తున్న క్రమంలో ఒక బెంగాలీ క్యాంపు వద్ద ఆగి నీళ్లు తాగుతుండగా మోటారు సైకిళ్ల మీద వచ్చిన పోలీసులు అకస్మాత్తుగా ఆటోఫైర్ చేశారు. ఈ సంఘటనలో దాడిని విజయవంతం చేయడంలో ముఖ్య భూమికను పోషించిన కామ్రేడ్స్ చట్ల మొగిలి(హరి),రత్నలు వీరోచితంగా పోరాడుతూ అమరులయ్యారు. ఈ ఇద్దరి కామ్రేడ్స్‌కు వినమ్రంగా జోహార్లు చెపుదాం. వారి చరిత్రలను సగర్వంగా తలుచుకుందాం.

## కామ్రేడ్ చట్ల మొగిలి

కామ్రేడ్స్ చట్ల మొగిలి (28) ఎన్‌టిలో లచ్చన్న, ఎపిలో విఠల్, ఎబిలో హరి, డికెలో కోవాల్ పేర్లతో పరిచయం. ఈ కామ్రేడ్‌ది ఆదిలాబాద్ జిల్లా జైపూర్ మండలం శివ్వారం గ్రామం. పేదరైతు కుటుంబంలో జన్మించాడు. రోజూ బడి నుండి వచ్చాకా, సెలవు దినాలలోనూ సైకిల్ రిపేరింగ్ పనిచేస్తూ సంపాదించిన డబ్బులతో అవసరమైన పుస్తకాలు కొనుక్కొంటూ, 10వ తరగతి వరకూ చదువుకున్నాడు. కుటుంబ ఆర్థిక సమస్యల కారణంగా ఆ తర్వాత చదువు మానేసి కొంతకాలం ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ, రైతుల భూములు దున్నేవాడు. ప్రతి సమస్యకు కారణం, పరిష్కారం, మంచి చెడుల గురించి లోతుగా

---

కలిసి పోవడంలో నవ్వుతూ ఉంటాడో, వారి సమస్యల పట్ల ఎంత సున్నితంగా స్పందిస్తాడో కార్మిక వర్గ పంథాను అనుసరించడంలో అంతగా దృఢంగా ఉంటాడు. వర్గ పంథాను అర్థం చేసుకోవడంలో, అమలు చేయడంలో అంత నిక్కచ్చిగా ఉంటాడు.

చదువు సంధ్యలు కాదు జ్ఞానానికి కొలమానిక, ఆచరణ అనే మావో సూక్తికి ప్రతీక కామ్రేడ్ సుధీర్. ఎటువంటి సమస్యలనైనా చిరునవ్వుతో పరిష్కరించడం ఏ సమస్యలు వచ్చినా దృఢంగా ఎదుర్కోవడం కామ్రేడ్ సుధీర్ నైజం.

జైలు నుండి తిరిగి ఉద్యమంలో భాగస్వామి అయ్యాక కామ్రేడ్ సుధీర్ పునర్వివాహం చేసుకున్నాడు. తన సహచరికి ఎంతో సహకారాన్ని అందించేవాడు.

దాదాపు రెండు దశాబ్దాల సుదీర్ఘ విప్లవ ప్రయాణంలో(చిన్ని విరామం కోరుకున్నా) తన పాత్ర మరువలేనిది. ఈ విరామంలో సైతం శత్రువు చేత చిక్కినప్పుడు ప్రాణ త్యాగానికి కూడా వెరువక శత్రువు చిత్రహింసలను గెలిచేసి, శత్రు శిబిరంలో తన రాజకీయ జ్ఞానాన్ని పదును పెట్టుకున్నాడు. కుటుంబంలోని ఆర్థిక సమస్యలకూ, తన కారణంగా కుటుంబం ఎదుర్కొనే రాజ్యహింసలకు చలించలేదు. వాటికి కారణమైన వ్యవస్థపైనే మరింత కసిని పెంచుకున్నాడు. తన రాజకీయ పయనంలో ముందుకే అడుగు వేశాడు. తన వ్యక్తిగత జీవితంలో వచ్చిన సమస్యనూ తన కుటుంబ సమస్యలనూ కార్మిక వర్గ దృక్పథంతో పరిష్కరించుకోవటానికి ప్రయత్నించాడు. అది సాధ్యం కానపుడు ఉద్యమంతో మమేకమయ్యే ఆ బాధను మరిచి పోయాడు. తర్వాత కూడా తన కుటుంబ సమస్యలను ప్రజల సమస్యల్లో భాగంగానే చూశాడు. తన వ్యక్తిగత జీవితంలో వచ్చే సమస్యలను కార్మికవర్గ తత్వంతో, తనదైన ప్రేమనిండిన, నెమ్మదైన, సున్నితమైన పద్ధతిలో పరిష్కరించుకున్నాడు. కామ్రేడ్ సుధీర్ అన్ని రంగాలలోను నిజమైన ప్రజా నాయకుడు. అలుపెరుగని, చిరునవ్వు చెరగని కార్మిక వర్గ పుత్రుడు. కామ్రేడ్ సుధీర్ ఆశయాలను దృఢంగా కొనసాగిద్దాం.

✡ ✡ ✡

ఆలోచించడం అతనికి చిన్ననాటి నుండే అలవడింది. పుట్టి పెరిగింది, వర్గపోరాట ప్రభావ ప్రాంతం కావడం వలన సహజంగానే తన పేదరికపు బతుకులకు కారణం దోపిడీ వర్గాలనే విషయం అర్థం చేసుకున్నాడు. అంతే సహజంగా సమసమాజ నిర్మాణం కొరకు వర్గపోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొనాలని నిర్ణయించుకున్నాడు. గ్రామ సంఘంలో చేరి పనిచేస్తూ పార్టీ సంబంధంలోకి వచ్చాడు.

1997 సంవత్సరం చివర్లో పార్టీ సభ్యత్వం పొంది పూర్తికాలం కార్యకర్తగా రిక్రూట్ అయ్యాడు. కొంతకాలం పాటు చెన్నూర్, జైపూర్ ప్రాంతంలో, ముగ్గురితో కూడిన పి.ఆర్ టీమ్ బాధ్యుడిగా తిరిగాడు. పోరాటాలలో ప్రజలను సంఘటితపరుస్తూ, పార్టీ ప్రజాసంఘాల నిర్మాణ బలాన్ని పెంచే కృషి చేస్తూ తన నిర్మాణ దక్షతను చాటుకున్నాడు. కామ్రేడ్ లచ్చన్నకు మిలిటరీ రంగం పట్ల ఆసక్తి వుండడం గమనించి పార్టీ ఎస్.జి.ఎస్.లోకి మార్చింది. ఎస్.జి.ఎస్.లో డాక్టర్‌గా తోటి కామ్రేడ్లు, ఏరియా ప్రజల మన్ననలందుకున్నాడు. తరువాత 16వ పిఎల్‌లో సభ్యుడిగా చేరి అక్కడ కూడా డాక్టర్ బాధ్యత చూశాడు.

మిలిటరీ రంగంలో తనకున్న ఆసక్తికి అనుగుణంగానే అనేక చర్యలలో పాల్గొనే అవకాశం లభించింది. పిఆర్‌గా వున్నప్పుడు 1998లో భూస్వాముల భూములు సాగుచేయవద్దనే హెచ్చరికను ఖాతరు చేయకుండా, పోలీసుల అండతో ప్రజా వ్యతిరేకిగా మారి, పోలీస్ స్టేషన్ ముందే నివాసముంటున్న మనీర్‌ను, ఇంటి వద్దనే పట్టుకుని, మట్టుబెట్టిన సంఘటనలో పాల్గొన్నాడు. ప్రజాకంటకుడుగా మారిన స్పెషల్ కానిస్టేబుల్ నర్సయ్యను, అడ్డు తొలగించాలనే పార్టీ నిర్ణయం మేరకు, బెజ్జూర్ మండల మార్కెట్‌లోని పోలీస్ స్టేషన్ ముందే ఖతం చేయడంలో కామ్రేడ్ లచ్చన్నది కీలకపాత్ర. దళంపై దాడి చేసి ఆయుధం తీసుకెళ్లి పోలీసులకిచ్చిన ఇన్ఫార్మర్ బురాన్‌ను రక్షించడం కొరకు గ్రామంలో పోలీసు క్యాంపు పెట్టగా, ఆ క్యాంపు సెంట్రీ ముందే బురాన్‌ను ఇంట్లో నుండి బయటకులాగి ఖతం చేసిన ఘటనలో పిఎల్‌లో మెంబర్‌గా వుంటూ పాల్గొన్నాడు. గోలేటి రెయిడ్ నిర్వహిస్తున్నప్పుడు బెల్లంపల్లి నుండి వచ్చే అదనపు బలగాలను అడ్డుకోవడానికి చిన్న టీమ్‌గా వెళ్లి, రెయిడ్ వార్త తెలిసి బయటకు వస్తున్న బలగాలపై హెడ్‌క్వార్టర్ గేట్ ముందే మందుపాతర పేల్చి, పోలీసులను గాయపరిచి రెయిడ్‌ను విజయవంతం చేయడంలో ముఖ్యపాత్ర పోషించాడు. కాగజ్‌నగర్ రెయిడ్‌లో, బిల్డింగ్ పైనున్న సెంట్రీని కేంద్రీకరించిన కాల్పులతో కట్టడిచేస్తూ అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించడంతో రెయిడ్ విజయవంతమైంది. పాలవాగు వద్ద రిపేరింగ్ క్యాంపుపై పోలీసులు చుట్టుముట్టి దాడి చేయగా, ప్రతిఘటిస్తూ రిట్రీట్ అయ్యి తిరిగి కలుసుకున్న తర్వాత, మళ్లీ వెళ్లి క్యాంప్‌లోని పోలీసులపై దాడిచేసి అందివచ్చిన అవకాశాన్ని వుపయోగించుకుని ముఖ్యమైన సామానులు తెచ్చినదాంట్లో ప్రధాన పాత్ర వహించాడు. ఇంకా అనేక సంఘటనలలో పాల్గొన్న అనుభవం వుంది.

కామ్రేడ్ లచ్చన్న ఎక్కడున్నా కామ్రేడ్స్ అందరితో కలుపుగోలుగా వుంటూ, తెలంగాణ యాసలో ఆప్యాయంగా మాట్లాడుతూ సజీవ వాతావరణాన్ని కల్పించేవాడు. తన మనసులో వున్న మాటను స్థాయీ బేధం లేకుండా, దాపరికం, కల్మషం లేకుండా సూటిగా మాట్లాడేవాడు. క్రమశిక్షణ, పద్ధతులు పాటించే విషయంలో ఖచ్చితంగా వుండేవాడు. ఉల్లంఘించే వారిని నిలదీసేవాడు. శత్రువుపట్ల సరైన అంచనాతో పరిస్థితులకు అనుగుణంగా ప్రతిస్పందించడం నేర్చుకున్నాడు.

2002వ సంవత్సరంలో ఏసి మెంబర్‌గా ప్రమోట్ అయ్యి, సెంట్రల్ యాక్షన్ టీమ్ సభ్యుడిగా ఎన్నికయ్యాడు. అప్పటి వరకు సంబంధమేలేని నగర జీవితంలో, శత్రు ప్రధాన కేంద్రాలలో, వాడి బలహీనతలను పట్టుకుని మట్టుబెట్టడం కొరకు పనిచేయడాన్ని సవాల్‌గా స్వీకరించి తగిన విధంగా తనను తాను మలుచుకోవడానికి పట్టుదలతో కృషి చేశాడు. దేశంలో సంచలనం సృష్టించిన అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబుపై అలిపిరి వద్ద జరిగిన దాడిలో కామ్రేడ్ లచ్చన్న పాత్ర అత్యద్భుతమైనది. తన స్వంత చొరవతో శత్రువుకు అతి సమీపంగా ధైర్యంగా నిబ్బరంగా వుంటూ, వాడికి ఎటువంటి అనుమానం రాకుండా బలం, బలహీనతల సమాచారం సేకరించేవాడు. ఆంబుష్‌లో ప్రత్యక్షంగా పాల్గొని కీలకపాత్ర నిర్వహించాడు. తర్వాత ఏర్పాటు చేసిన టీమ్‌కు కమాండర్‌గా వున్నాడు. పట్టణాలలో వుండి పని చేయడానికి అవసరమైన ఏర్పాట్ల కొరకు, ఎవరిపై ఆధారపడకుండా అన్నీ స్వయంగా చేసుకోవడమే కాకుండా, ఇతర కామ్రేడ్స్ ఏర్పాట్లకై సహకరించేవాడు. పట్టణ పని విధానం, సమాచారం సేకరించే పద్ధతులూ, అనివార్యమైతే శత్రువుతో ఎలా వ్యవహరించాలనే విషయంలో తనకున్న అనుభవాన్ని జోడించి, కొత్తగా టీమ్‌లోకి వచ్చే కామ్రేడ్స్‌కు

వివరించేవాడు. యాక్షన్ టీమ్‌లో డ్రైవర్‌గా చెప్పుకోదగిన గొప్ప పాత్ర తనది. తీవ్ర నిర్బంధంలో నాయకత్వం ప్రయాణిస్తున్నప్పుడు పోలీసులు ఆపినా సమయస్ఫూర్తితో మాట్లాడి, వాళ్లను బోల్తాకొట్టించి సురక్షితంగా గమ్య స్థానాలకు చేర్చాడు. టీమ్ కామ్రేడ్స్ అందరికీ తానే డ్రయివింగ్ నేర్పించాడు. మోటార్ ఫీల్డ్‌లో ఎదురయ్యే అన్ని సమస్యల గురించి చెప్పి అవగాహన కల్పించాడు. వట్టణ యుద్ధ మెళకువలను ఎలా వుపయోగించుకోవాలో నేర్పించేవాడు.

కొత్తగా ఏర్పడే యాక్షన్ టీమ్‌లో చేరడానికి వెళ్లాల్సిన అపాయింట్‌మెంట్ కలవక ఎఒబి కమిటీ పరిధిలో ఆగిపోయాడు. ఈ సమయంలో మల్కన్‌గిరిలో జరిగిన యాక్షన్‌లో పాల్గొని తిరిగి వస్తున్న క్రమంలో 2007, ఏప్రిల్ 29న అమరుడయ్యాడు.

విప్లవ జీవితం ప్రారంభం నుండి అమరుడయ్యేవరకు శత్రువు కంట్లో నలుసులా మారాడు. అతన్ని పట్టుకోవడానికి చేసిన ప్రయత్నాలన్నింటినీ విఫలం చేశాడు. పట్టుదలతో సరైన పద్ధతులలో కృషి చేస్తే సాధించలేనిదంటూ ఏమీ లేదనీ, అమాయకులు కూడా అద్భుతాలు సృష్టించగలరని చాటిన కామ్రేడ్ లచ్చన్న విప్లవ జీవితం ఆచరణీయమైనది. ప్రత్యేక యాక్షన్స్‌లో ఎంతో అనుభవమున్న కామ్రేడ్ లచ్చన్న లోటు పూరించలేనిది. వర్గ శత్రువు పట్ల అతని కసి, అతనిలోని పట్టుదల ధైర్యాన్ని పుణికిపుచ్చుకుని ఆ కామ్రేడ్ ఆశయాల బాటలో ముందుకు నడుద్దాం.

## కామ్రేడ్ రామే (రత్న)

మల్కన్‌గిరి జిల్లాలో యుద్ధ వీరులకు పురుడు పోసిన టేకుగూడ గ్రామానికి చెందిన రామే (రత్న) 17, 18 సంవత్సరాల వయసులో 2004, డిసెంబర్ 2న పి.ఎల్.జి.ఎ. దినోత్సవం రోజున ప్రజలందరి ముందు ప్రజల కోసం తుదిశ్వాస వరకు పోరాడతానని ప్రమాణం చేసి దళంలో రిక్రూట్ అయింది.

రిక్రూట్ అయినప్పటి నుండి 2005 డిసెంబర్ వరకూ మహిళా టీమ్‌లో తిరుగుతూ, చురుగ్గా పనిచేసింది. ఏ భాష ప్రజలనైనా తన మాటల ద్వారా అట్టే ఆకర్షించేది. 2005లో డి.సి. చేసిన తీర్మానం మేరకు పొట్టేరు దళంలో కొంత కాలం పని చేసి అనతి కాలంలోనే ప్రజల ఆధారాభిమానాలను పొందింది. ఆ తర్వాత పప్పులూరు ఏరియాకు బదిలీ అయి, 2006 నవంబర్ వరకు పని చేసింది. తను కోయ ఆదివాసీ బిడ్డ అయినప్పటికీ పప్పులూరు ఏరియాలో తెలుగు నేర్చి, కొండరెడ్డి ప్రజలతో మాట్లాడేది. ఏ ప్రాంతంలోకి పోయినా అక్కడి భౌగోళిక, భౌతిక పరిస్థితులకు అనుకూలంగా తనను తాను మల్చుకునేది. ఎప్పుడు ఏ పని చెప్పినా అలసట లేకుండా చొరవతో ఆ పనిని చేసుకువచ్చేది.

పార్టీ తనలో వున్న చురుకుదనం, చొరవను, ఉత్సాహాన్ని చూసి, 2006లో ఆమెను మల్కన్‌గిరి జిల్లా యాక్షన్ టీమ్ (ఎటి)కు బదిలీ చేసింది. తన అనారోగ్యాన్ని లెక్కచేయక, యాక్షన్ టీమ్‌లో వుండడానికి సిద్ధపడింది. ఆచరణలో కూడా ప్రతి యాక్షన్‌లో రత్న పాల్గొనేది. యాక్షన్‌లల్లో కమాండర్ ఏ పని అప్పగించినా తన బాధ్యతను క్రమశిక్షణగా నిర్వహించేది. యాక్షన్ టీమ్‌కు ముందు దళంలో వున్నప్పుడు పెత్తందార్లనూ, ఇన్‌ఫార్మర్లనూ శిక్షించిన చర్యల్లో పాల్గొన్నది. చిన్న వయసు



అయినా శత్రువు పట్ల వర్గకసి తీవ్రంగా ఉండేది ఆమెకు.

యాక్షన్ టీమ్‌లో ఉంటూనే ఎం.వి-47 స్టేషన్ పోలీసులపై సంతలో వీరోచితంగా, సాహసంగా దాడి చేసి తిరిగి వస్తున్నప్పుడు అకస్మాత్తుగా పోలీసులు కురిపించిన గుండ్ల వర్షంలో, తన వద్ద వున్న తుపాకితో ఫైర్ చేస్తూనే, తప్పుకొని ఒక ఇంట్లోకి వెళ్లింది. ఇంట్లో వున్న సమాచారం అందుకున్న పోలీసులు ఆమెను పట్టుకుని అనేక చిత్రహింసలు పెట్టి 2007, ఏప్రిల్ 29న కాల్చి చంపారు. కనీసం మృతదేహాన్ని అయినా వారి తల్లిదండ్రులకు ఇవ్వలేదు. కామ్రేడ్ రత్నను కడసారిగా చూసుకోలేని ప్రజలు, పల్లెల్లో స్థూపాన్ని నిర్మించుకొని, అందులో రత్న రూపాన్ని చూసుకుంటున్నారు.

చిన్న వయసులోనే సాహసవంతమైన యాక్షన్‌లల్లో పాల్గొన్న కామ్రేడ్ రత్న చొరవ, చురుకుదనం, ప్రజలతో, క్యాడర్‌తో కలిసిపోయే ఆమె కలుపుగోలుతనం, అనారోగ్యాన్ని అధిగమిస్తూ, అమరత్వం చెందేవరకు ఆయుధాన్ని విడవని ఆమె ఉక్కు గుండె మనకు సదా ఆదర్శనీయం. తన సాహసవంతమైన విప్లవ జీవితాన్ని మనం కూడా యుద్ధ రంగంలో సదా అనుసరించుతూ కామ్రేడ్ రత్నకు నిజమైన విప్లవ నివాళ్లు అర్పించుదాం.

## కామ్రేడ్ మిడియా ఐతు (భగత్)

శత్రువుకు తలవంచక అణువణువునా విప్లవ దృఢత్వం కలిగిన దండకారణ్యంలోని భైరాన్‌గఢ్ ఏరియా కొత్రపాల్ పుత్రుడు కామ్రేడ్ ఐతు. దాదాపు 18 సంవత్సరాల క్రితం పేద ఆదివాసీ కుటుంబంలో పుట్టిన కామ్రేడ్ ఐతు చిన్న తనంలోనే కన్న తండ్రిని కోల్పోయాడు. అతి పిన్న వయస్సులోనే కుటుంబ భారాన్ని మీద వేసుకొని వేరే వూరిలోని ఒక కిరాణం దుకాణంలో పనికి కుదిరాడు. యజమాని దోపిడీ పీడనను భరించలేక ప్రతిఘటించి స్వగ్రామానికి తిరిగి వచ్చాడు. గ్రామంలో స్వంత పనులు చేసుకుంటూనే బాలల సంఘంలో చేరాడు. బాలల



సంఘంలో పని చేస్తున్న కాలంలోనే సల్వాజుడుం ఈ గ్రామంతోనే మొదలైంది. సల్వాజుడుం గూండాలు ఈ గ్రామంపై 48 సార్లు దాడులు చేసి 'సర్వం విధ్వంసానికి' పాల్పడినప్పటికీ ఈ వీరోచిత గ్రామం సాహసంగా ప్రతిఘటించింది. శత్రువుకు ఏమాత్రం తలవంచక గ్రామ యువకులంతా మిలీషియాలో చేరి జుడుం గూండాలను ఎదుర్కొన్నారు. ఇలా ఈ గ్రామ మిలీషియా చేసిన అనేక చర్యల్లో అత్యంత చురుకుగా వుంటూ జుడూం గూండాలను 12 మందిని మట్టుబెట్టడంలో ముందు వరసలో పాల్గొన్న సాహసిక బాల గెరిల్లా మన ఐతు.

అనంతరం పార్టీ నిర్ణయానుసారం ఉత్తర తెలంగాణాలోని ఖమ్మం జిల్లా విప్లవోద్యమంలో అడుగుపెట్టిన కామ్రేడ్ ఐతు తన చివరి ఊపిరి వరకు పని చేసి కార్మికవర్గపు అంతర్జాతీయవాదిగా చరిత్రలో తన పేరును పదిలపర్చుకున్నాడు. కామ్రేడ్ ఐతు ఖమ్మం జిల్లాకు చేరిన వెంటనే భగత్ పేరును పెట్టుకొని అనేక పనుల్లో అత్యంత చురుకుగా, ఉత్సాహంగా వుంటూ యువతకు స్ఫూర్తిగా నిలిచాడు. ఖమ్మం జిల్లా కమిటీ నిర్ణయానుసారం శబరి దళంలో 2005 నుంచి తాను అమరుడయ్యేనాటి వరకు పని చేశాడు.

కామ్రేడ్ భగత్ తనకు రాని తెలుగు భాషను మాట్లాడడం, చదవడం, రాయడం వేగంగా నేర్చుకున్నాడు. నిరంతరం రాజకీయాలు, మిలటరీ విషయాలు నేర్చుకోవడానికి అత్యంత కృషి సల్పేవాడు. శత్రువంటే తీవ్రమైన వర్గ కసిని ప్రదర్శించేవాడు. శబరి ఏరియాలో విప్లవ ద్రోహులను శిక్షించడంలో ముందు వరుసన వుండేవాడు.

2007, డిసెంబర్ 21న టైగర్ క్యాంపు వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో కామ్రేడ్ భగత్ వీరోచితంగా పోరాడుతూ రిట్రీట్ అయినాడు. ఈ క్రమంలో శత్రువు జరిపిన కాల్పుల్లో కామ్రేడ్ భగత్ రెండు తొడలకు గాయాలు అయ్యాయి. గాయాలతో ఒక్కడే రిట్రీట్ అయిన అతన్ని ప్రజలు కాపాడి ఆరు రోజుల తర్వాత దళానికి అప్పగించారు. అనంతరం దళం వైద్య చికిత్సకు పంపింది. తన గాయాలకు చికిత్స చేయించుకొని, దళం కాంటాక్టుకు 2008, జనవరి 15న వరరామచంద్రపురం మండలం వెంకంపాలెం దగ్గరలోని గూడానికి రాగా, అక్కడి విప్లవ ద్రోహులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు పట్టుకున్నారు. అలాగే కామ్రేడ్ భగత్‌కు సహాయకుడిగా వున్న దళ సభ్యుడు కామ్రేడ్ రాజు (కోసా)ను కూడా పట్టుకున్నారు. వీరిద్దరినీ పోలీసులు తీవ్రమైన చిత్రహింసలకు గురిచేసి జనవరి 17వ తేదీన కిరాతకంగా కాల్చిచంపి ఎన్‌కౌంటర్ కట్టుకథలల్లారు.

క్రమశిక్షణ, పట్టుదల, విప్లవోత్సాహం కలిగి, మిలటరీ రంగంలో అభివృద్ధి అయ్యే లక్షణాలు వున్న కామ్రేడ్ భగత్ అమరుడు కావడం తీవ్రమైన నష్టమే. తన ఆశయాలను దృఢంగా కొనసాగించడమే కామ్రేడ్ భగత్‌కు మనమర్పించే నిజమైన నివాళి.

## కామ్రేడ్ కోస(రాజు)

ఖమ్మం జిల్లా చింతూరు మండలం వెదురుపాడు గ్రామానికి చెందిన పేద ఆదివాసీ కుటుంబంలో కామ్రేడ్ రాజు జన్మించాడు. నిరుపేద కుటుంబం అయినందున చిన్ననాడు చదువుకోలేకపోయాడు. కుటుంబ పోషణకు చిన్ననాటి నుండే కూలీ నాలీ పనులు చేస్తూ కుటుంబానికి చేదోడువాదోడుగా వుంటూ వచ్చాడు. ఈ క్రమంలో తన 20 సంవత్సరాల వయసులో

2005లో పార్టీ సంబంధాల్లోకి వచ్చాడు. గ్రామంలో ఆదివాసీ రైతుకూలీ సంఘంలో చేరి వాల్‌పోస్టర్లు అతికిస్తూ, బ్యానర్లు కడుతూ ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చాడు. శత్రు నిరంతర కూంబింగ్స్ మధ్య వాడి శిబిరంలోకి (ఏడురాళ్లపల్లి పోలీస్ స్టేషన్‌కు) వెళ్లి పోస్టర్లు అతికిస్తూ శత్రువును చికాకుపర్చేవాడు. గ్రామ సంఘంలో బాధ్యతాయుతంగా పనులు నిర్వహించేవాడు. ఈ క్రమంలో 2007వ సంవత్సరం నవంబర్‌లో దళంలో చేరాడు. దళంలోకి వచ్చిన కేవలం నెల రోజులకే టైగర్ క్యాంపు వద్ద పోలీసులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఒక్కడే సురక్షితంగా రిట్రీట్ అయి నాలుగు రోజులకు వచ్చి దళాన్ని కలిసాడు. ఇదే ఎన్‌కౌంటర్‌లో గాయపడిన కామ్రేడ్ భగత్‌కు సహాయకుడిగా వెళ్లి శత్రు చేజిక్కి కామ్రేడ్ భగత్‌తో పాటు జనవరి 2008,17న అమరుడు అయినాడు.

## కామ్రేడ్ పూనెం స్వామి

ఖమ్మం జిల్లా ఇల్లెందు సబ్ డివిజన్‌లోని గుండాల మండలం కాచనపల్లి గ్రామానికి చెందిన పార్టీ సభ్యుడు (వి.ఆర్.సి.ఎస్ గ్రామ అధ్యక్షుడు) పూనెం స్వామిని 2008, జనవరి 25న టేకుల మండలం, సిద్దారం వద్ద ఫాసిస్టు కాంగి రాజశేఖర్ ప్రభుత్వం బూటకపు ఎన్‌కౌంటర్‌లో కాల్చి చంపింది. 24వ తేదీ రాత్రి మానవ ఆకారం పోలిన క్రూరమృగాలైన పోలీసులు గ్రామస్తుల్లాగా నమ్మించి కడుపులో నొప్పి వుంది అంటూ వైద్యం చేయాలని చెప్పడంతో కామ్రేడ్ స్వామి వెంటనే బయలుదేరాడు. స్వామి సహజంగానే కష్టాల్లో వున్న వాళ్లను ఆదుకోవడం తన కర్తవ్యంగా భావించేవాడు. అలా వెళ్లిన స్వామిని పట్టుకొని తీవ్ర చిత్రహింసలకు గురిచేసి హత్యచేసి ఆత్మరక్షణార్థం దళంపై జరిపిన కాల్పుల్లో చనిపోయాడు అంటూ పాలకవర్గాల ఎస్‌పి చౌహాన్ నిస్సిగ్గుగా ప్రకటించాడు.

స్వామి నిరుపేద కుటుంబంలో జన్మించాడు. 10వ తరగతి వరకు విద్యనభ్యసించాడు. ఆదివాసీ గూడాలను చూసి శతవిధాల ఆలోచించి వైద్య వృత్తి నేర్చుకొని వైద్యుడిగా పని చేసేవాడు. ఈ క్రమంలో పార్టీ పరిచయంతో విప్లవాచరణను ప్రారంభించి, దాన్ని కొనసాగించే క్రమంలో అమరుడయ్యాడు. కామ్రేడ్ స్వామి ఆశయసాధనకు కృషి చేద్దాం. ✡

*ఏ విధమయిన పనిలోనైనా ఆజ్ఞాపించడమనేది సరైంది కాదు. ఎందుకంటే ప్రజల రాజకీయ చైతన్యాన్ని మించి వ్యవహరించడం మరియు ప్రజలే స్వచ్ఛందంగా నిర్వహిస్తారనే నియమాన్ని ఉల్లంఘించడం అవుతుంది. ఈ విధానం త్వరగా పూర్తి చేయాలి అనే రోగాన్ని సూచిస్తుంది. ప్రజలు తమంతట తాము విషయం అర్థం చేసుకోవడమే అర్థం చేసుకోవడమని మన కామ్రేడ్స్ అర్థం చేసుకోరు. ప్రజలు విషయాన్ని అర్థం చేసుకున్నారా మరియు అమలు చేయడానికి(ఆచరణలో) సిద్ధంగున్నారా అనే విషయాన్ని ప్రజల మధ్యకు వెళ్లడం ద్వారానే మరియు పరిశోధించడం ద్వారానే గుర్తించగలం, మరియు కింది విధంగా చేయడం వల్లనే 'ఆజ్ఞాపించడాన్ని' అధిమించగలం. ఏ రకం పనిలోనైనా తోక పట్టుకొని పోవడం అనే విధానం కూడ సరైంది కాదు. ఎందుకంటే ఇది ప్రజల రాజకీయ చైతన్య స్థాయి కన్నా వెనుకబడి వుండడం మరియు ప్రజలకు ముందుండి నడిపించాలి అనే నియమాన్ని ఉల్లంఘించడం అవుతుంది. ఇది మందకొడితనమనే జబ్బును సూచిస్తుంది. ప్రజలు ఇప్పటి వరకు ఏ విషయాన్నయితే అర్థం చేసుకోవాలో దాన్ని అర్థం చేసుకోలేదని మన కామ్రేడ్స్ భావించడం లేదు. కాని ప్రజలు మనకన్నా ముందుంటారు. మరియు త్వరగా ముందుకు అడుగువేయాలనే అతురత వుంటుంది. ఈ సందర్భంలో ప్రజలకు ముందుండి నాయకత్వం వహించడంలో మన కామ్రేడ్స్ విఫలమవుతారు. ఇది విశాల ప్రజా రాశుల ఆలోచనలను ప్రతిబింబింపజేయకపోవడమే కాక పొరపాటుగా వ్యవరించడమని 'వెనుబడిన వ్యక్తులు' అర్థం చేసుకోవడం లేదు.*

*- మావో*

సిద్ధాంత వ్యాసం

# పర్వతాలను తొలగించిన

**(జూన్ 11, 1945)**

మన మహాసభ ఘనంగా విజయవంతమయింది. అందులో మనం మూడు పనులు నిర్వర్తించాం. మొదటగా, మనం మన పార్టీ పంథాను రూపొందించుకున్నాం. పార్టీ నాయకత్వం కింద జపాన్ దురాక్రమణదారులను ఓడించి, యావత్తు ప్రజానీకాన్ని విముక్తం చేసి నూతన ప్రజాస్వామిక చైనాను నిర్మించే విధంగా ధైర్యంగా ప్రజలను సమీకరించి, ప్రజాశక్తులను విస్తృత పరచాలనేదే ఆ పంథా. రెండవది, మనం కొత్త పార్టీ నాయకత్వ బాడీ అయిన కేంద్ర కమిటీని ఎన్నుకున్నాం. ఇక నుండి మన శ్రేణులంతా పార్టీ పంథాను అమలుపరచే విధంగా వారికి నాయకత్వం వహించడమే మన కర్తవ్యం. మన మహాసభ విజయం సాధించింది. మన మహాసభ ఐక్యతను సాధించింది. ఈ మూడు నివేదికలపై ప్రతినిధులు ఎంతో విలువైన అభిప్రాయాలను వెలిబుచ్చారు. చాలా మంది కామ్రేడ్స్ ఆత్మవిమర్శ చేసుకున్నారు. ఐక్యతే లక్ష్యంగా కొనసాగిన ఆత్మవిమర్శ ద్వారా ఐక్యత సాధించబడింది. ఈ మహాసభ ఐక్యత, ఆత్మవిమర్శ, పార్టీ అంతర్గత ప్రజాస్వామికాలకే ఒక ప్రతీక.

మహాసభ ముగియగానే చాలా మంది కామ్రేడ్స్ తమ తమ స్థానాలకు వివిధ యుద్ధ రంగాలకు తిరిగి వెళ్తారు. కామ్రేడ్స్, మీరు ఎక్కడికి వెళ్లినా మన మహాసభ పంథాను ప్రచారం చేయాలి. అంతేకాక, పార్టీ సభ్యుల ద్వారా ఆ పంథాను విశాల ప్రజానీకానికి వివరించాలి.

విప్లవ విజయం అనివార్యత పట్ల యావత్తు పార్టీలో, అశేష ప్రజానీకంలో విశ్వాసాన్ని పెంపొందించడమే మహాసభ పంథాను ప్రచారం చేయడం వెనుకనున్న లక్ష్యం. మనం ముందుగా మన అగ్రగామి దళం యొక్క రాజకీయ చైతన్యాన్ని పెంపొందించాలి. అలా చేయడం వల్ల వారు దృఢ నిశ్చయులై, ఎలాంటి త్యాగానికయినా జంకక, విజయ సాధన కోసం ఎంతటి కష్టనష్టాలనైనా అధిగమిస్తారు. కానీ ఇది చాలదు. యావత్తు ప్రజానీకం బుద్ధిపూర్వకంగా, ఆనందోత్సాహాలతో మనతో కలిసి విజయం కోసం పోరాడేలా మనం వారి రాజకీయ చైతన్యాన్ని కూడా పెంపొందించాలి. చైనా దేశం అభివృద్ధి నిరోధకులకు కాక, చైనా ప్రజలకే చెందుతుందన్న దృఢమైన అభిప్రాయాన్ని, మనం వారిలో రేకెత్తించాలి.

"పర్వతాలను తొలగించిన తెలివిమాలిన వృద్ధుడు" అనే పురాతన కథ ఒకటి చైనాలో వుంది. ఆ కథ ఇది: ఉత్తర చైనాలో చాలా కాలం క్రితం నివసించిన ఒక వృద్ధుని గాథ యిది. అతనిని వుత్తర పర్వతానికి సంబంధించిన తెలివిమాలిన వృద్ధుడని పిలిచేవారు. అతని ఇంటి ముఖం దక్షిణ దిక్కుగా వుండేది. ముఖ ద్వారానికడ్డుగా రెండు పెద్ద పర్వత శిఖరాలు థయ్‌హాంగ్, వాంగ్‌పూ అనేవి వుండేవి. దృఢ నిశ్చయంతో అతడూ, అతని కొడుకులూ పారలతో ఈ పర్వత గుట్టలను తవ్వేందుకు పూనుకున్నారు. మరొక తెలివిగల వృద్ధుడు ఇది చూసి వారిని దెప్పిపొడుస్తూ ఇలా అన్నాడు:

"ఎంత తెలివి తక్కువ పని ఇది. రెండు పెద్ద పర్వతాలను ఇంత కొద్దిమంది తవ్వివేయడం అసాధ్యమైన పని."

అందుకు సమాధానంగా తెలివిమాలిన వృద్ధుడిలా అన్నాడు: "నేను చనిపోతే నా కొడుకులు దీనిని కొనసాగిస్తారు. వాళ్లు చనిపోతే నా మనమలు దీనిని కొనసాగిస్తారు. ఆ తరువాత వారి కొడుకులు, మనుమలు కొనసాగిస్తారు. అంతులేకుండా ఈ కృషి కొనసాగించబడుతుంది. ఈ పర్వతాలు ఎత్తయినవే, అయితే అవి అంతకంటే ఎత్తు పెరగవు. మేము తవ్వినంత మేరకు వాటి ఎత్తు తగ్గుతూనే వుంటుంది. అయినప్పుడు మేము వీటిని పూర్తిగా ఎందుకు తొలగించలేం?" తెలివిగల వృద్ధుని తప్పుడు అభిప్రాయాన్ని ఖండించి తన నిర్ణయంలో ఎలాంటి ఊగిసలాట లేకుండా ప్రతిరోజూ తవ్వకాన్ని అతడు కొనసాగించాడు. దీనితో దేవుడి హృదయం కదిలింది. ఇద్దరు దేవదూతల్ని పంపించాడు. ఆ ఇద్దరు దేవదూతలు ఆ రెండు పర్వతాలను ఎత్తుకుపోయారు. ఇప్పుడు కూడా చైనా ప్రజలను రెండు పెద్ద పర్వతాలు అణచివేస్తున్నాయి. ఒకటి సామ్రాజ్యవాదం, మరొకటి భూస్వామ్య విధానం. ఈ రెంటినీ తవ్వి వేయాలని చైనా కమ్యూనిస్టు పార్టీ చాలాకాలం కిందటనే నిర్ణయించుకున్నది. మన కృషిని నిరంతరం దీక్షతో కొనసాగించటం ద్వారా మనం కూడా దేవుని హృదయం కదిలించగలుగుతాం. మనకు దేవుడు అంటే విస్తృత చైనా ప్రజాసామాన్యమే. మనతోపాటు వారు కూడా లేచి తవ్వకం ప్రారంభించారంటే ఈ రెండు పర్వతాలను ఎందుకు తొలగించలేము?

నిన్న ఇద్దరు అమెరికన్లు అమెరికా వెళ్తుంటే, వారితో మాట్లాడుతూ

# తెలివిమాలిన వృద్ధుడు

"అమెరికా ప్రభుత్వం మమ్మల్ని బలహీనపరచాలని చూస్తోంది. కానీ, మేము అలా జరగనివ్వం" అని నేనన్నాను. కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా చియాంగ్ కై-షేక్‌కు మద్దతునిచ్చే అమెరికా ప్రభుత్వ విధానాన్ని మేము వ్యతిరేకిస్తున్నాం. కానీ మనం మొదటగా అమెరికా ప్రజలకూ వారి ప్రభుత్వానికి మధ్య తేడాని, రెండవది అమెరికా ప్రభుత్వ విధానాలను రూపొందించే వారికి వారి ఆధీనంలో వుండే వారికీ మధ్య తేడానీ చూడాలి. ఆ ఇద్దరు అమెరికన్లతో నేనిలా అన్నాను: "మీ ప్రభుత్వ విధానాలను రూపొందించే వారికి ఇలా చెప్పండి. అమెరికన్లు మా విముక్తి ప్రాంతాల్లోకి ప్రవేశించడాన్ని మేము వ్యతిరేకిస్తున్నాం. ఎందుకంటే మీరు కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా చియాంగ్ కై-షేక్‌ని సమర్థిస్తుండటం వల్ల మా రక్షణలో మేము వుండాలి. జపాన్‌కు వ్యతిరేకంగా పోరాడటమే మీ ఉద్దేశం అయితే మీరు విముక్తి ప్రాంతాలకు రావచ్చు. కానీ అందుకు ముందుగా ఒప్పందం జరగాలి. మీరు ఎక్కడంటే అక్కడ వేలు పెట్టడాన్ని మేము అనుమతించం. పాట్రిక్ జె-హర్లీ[1] చైనా కమ్యూనిస్టు పార్టీతో సహకారాన్ని వ్యతిరేకిస్తూ బహిరంగంగా ప్రకటించగా, మీరు ఇంకా మా విముక్తి ప్రాంతాలకొచ్చి ఇంకా ఎందుకు తచ్చాడుతున్నారు."

కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా చియాంగ్ కై-షేక్‌ను సమర్థించే అమెరికా ప్రభుత్వ విధానం అమెరికా అభివృద్ధి నిరోధకుల సిగ్గులేనితనాన్ని సూచిస్తోంది. కానీ చైనా ప్రజలు విజయం సాధించడాన్ని నిరోధించడం కోసం కుట్రలు పన్నే అభివృద్ధి నిరోధకులు వారు చైనా వారు కానీ, విదేశీయులు గానీ వారి పథకాలు వీగిపోవడం తథ్యం. ఈనాడు ప్రపంచంలో ప్రజాస్వామిక శక్తులదే ప్రధాన ప్రవాహం. అభివృద్ధి నిరోధకత అనేది కేవలం ఎదురు ప్రవాహం. అభివృద్ధి నిరోధక ఎదురు ప్రవాహం అనేది జాతీయ స్వాతంత్ర్యం, జనతా ప్రజాస్వామికం అనే ప్రధాన ప్రవాహాన్ని అడ్డుకోవాలని చూస్తోంది. కానీ అది ఎన్నటికీ ప్రధాన ప్రవాహం కాలేదు. స్టాలిన్ ఏనాడో ఎత్తిచూపినట్టు నేడు పాత ప్రపంచంలో ఇంకా మూడు పెద్ద వైరుధ్యాలున్నాయి: మొదటగా సామ్రాజ్యవాద దేశాల్లో కార్మికవర్గానికి బూర్జువాజీకి మధ్య వైరుధ్యం; రెండవది, వివిధ సామ్రాజ్యవాద దేశాల మధ్య వైరుధ్యం; మూడవది, వలస-అర్థవలస దేశాలకూ సామ్రాజ్యవాద దేశాలకూ మధ్య వైరుధ్యం[2]. ఈ మూడు వైరుధ్యాలు ఇప్పటికీ కొనసాగుతుండటమే గాక, అవి రోజు రోజుకీ తీవ్రతరమవుతూ విస్తరిస్తున్నాయి. ఈ వైరుధ్యాలు తీవ్రతరమవడం వల్ల, ఇప్పటికీ అస్తిత్వంలో వున్న అభివృద్ధి నిరోధక సోవియట్ వ్యతిరేక, కమ్యూనిస్టు వ్యతిరేక, ప్రజాస్వామ్య వ్యతిరేక ఎదురు ప్రవాహం తుడిచిపెట్టుకపోతుంది.

ఈ సమయంలో, చైనాలో రెండు మహాసభలు జరుగుతున్నాయి. ఒకటి కొమింటాంగ్ ఆరవ జాతీయ మహాసభ, రెండవది కమ్యూనిస్టు పార్టీ ఏడవ జాతీయ మహాసభ. వీటి లక్ష్యాలు పూర్తి వ్యతిరేకం. ఒకదాని లక్ష్యం కమ్యూనిస్టు పార్టీని, చైనాలోని ఇతర ప్రజాస్వామిక శక్తులన్నిటినీ నిర్మూలించి, చైనాని చీకటిమయం చేయడం కాగా; జపాన్ సామ్రాజ్యవాదాన్ని, దాని తొత్తులను, చైనా భూస్వామ్య శక్తులనూ కూలదోసి నూతన ప్రజాస్వామిక చైనాను నిర్మించి, చైనాను వెలుగు వైపున నడిపించడం రెండవ దాని లక్ష్యం. ఈ రెండు పంథాలు ఒకదానితో ఒకటి తలపడతాయి. చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన, ఏడవ మహాసభ పంథా మార్గదర్శకత్వంలో చైనా ప్రజలు సంపూర్ణ విజయాన్ని సాధించి తీరుతారనీ, మరోవైపు కొమింగ్‌టాంగ్ అభివృద్ధి నిరోధక పంథా ఓటమి అనివార్యమనీ మేము గట్టిగా నమ్ముతున్నాం.

వివరణలు

1. పాట్రిక్ జె-హర్లీ-ఈ అభివృద్ధి నిరోధక రిపబ్లికన్ పార్టీ రాజకీయవేత్త 1944 చివర్లో అమెరికా రాయబారిగా చైనాలో నియమించబడ్డాడు. 1945 నవంబర్‌లో అతను రాజీనామా చేసేట్టు నిర్బంధించడం జరిగింది. ఎందుకంటే, చియాంగ్ కై-షేక్ కమ్యూనిస్టు వ్యతిరేక విధానాన్ని అతను సమర్థించడం చైనా ప్రజల గట్టి వ్యతిరేకతకు గురయింది. 1945 ఏప్రిల్ 2న వాషింగ్‌టన్‌లో ఒక ప్రభుత్వ శాఖ పత్రికా సమావేశంలో చైనా కమ్యూనిస్టు పార్టీతో సహకారానికి వ్యతిరేకంగా హర్లీ బహిరంగ ప్రకటన వెలువడింది. వివరాల కోసం మావో రచనలు, మూడవ సంపుటిలోని "హర్లీ-చియాంగ్‌ల యుగళ గీతం ప్రహసనంగా ముగిసింది" అనే వ్యాసాన్ని చూడండి.

2. జె.వి. స్టాలిన్ రాసిన 'లెనినిజం పునాదులు' చూడండి.

# సింగరేణి బచావో

తెలంగాణలోని ఏకైక భారీ ప్రభుత్వరంగ పరిశ్రమ "ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్". వంద సంవత్సరాలు దాటిన సింగరేణి సంస్థ ఇటీవలనే 117 సంవత్సరాల సంబరాలు జరుపుకున్నది. 1989లో శతాబ్ది ఉత్సవాలను జరుపుకున్నది. నాటికీ నేటికి సింగరేణి లక్ష్యాలూ, ప్రాధాన్యతలు పూర్తి భిన్నంగా మారిపోయాయి. అనేక కొత్త ప్రాజెక్టులు తెరుస్తానని నాడు సింగరేణి ప్రకటించింది. ఒక లక్షా 17 వేలు గల కార్మికుల సంఖ్యను ఒక లక్షా 50 వేలకు పెంచుతానని ప్రకటించింది. కానీ నిన్న 117 సంవత్సరాల సంబరాలు జరిపి కార్మికుల సంఖ్య 60 వేలకు కుదించాలని, ఇదే సరిపోతుందని ప్రకటించింది. " కార్మికులు వద్దు – యంత్రాలు ముద్దు" అనే వైఖరిని చేపట్టింది. పాత గనులు మూత పడుతుండగా కొత్తగా భూగర్భ గనులు తీయడం మానేసింది. గ్రామాలు, పట్టణాలు, పర్యావరణాన్ని నాశనం చేస్తూ ఓపెన్ కాస్టు ప్రాజెక్టులను ప్రోత్సహిస్తున్నది. బొగ్గు పుట్టినిల్లు అయిన బొగ్గుట్ట ( ఇల్లెందు) బెల్లంపల్లి తదితర పురాతన కోల్‌బెల్ట్ ప్రాంతాల భవిష్యత్‌ను అంధకార బంధురం చేయబోతున్నది. సింగరేణి పరిణామాలు ఇలానే కొనసాగితే తెలంగాణలో నిరుద్యోగం, పేదరికం, ఆకలి చావులు మరింతగా విలయతాండవం చేయనున్నాయి.

## సింగరేణి కార్మికుల కుదింపు

తెలంగాణలో నల్లబంగారాన్ని ఉత్పత్తి చేస్తున్న సింగరేణి సంస్థ ప్రస్తుతం డౌన్ సైజ్ కంపెనీ జాబితాలోకి చేరబోతున్నది. కేంద్ర రాష్ట్ర ఉమ్మడి భాగస్వామ్యంతో నడుస్తున్న బడ్జెట్‌లో నయా పైస అందడం లేదు. పాత గనులు మూసి వేయడం, కొత్త ప్రాజెక్టులకు నిధుల భారం మోయలేక కార్మికులను ఇంటికి సాగనంపే పథకాలు అమలు చేస్తున్నది. కార్మికుల కోసం గోల్డెన్ హాండ్ షేక్, గైర్హాజరీ కార్మికుల కోసం వాలెంటరీ రిటైర్ మెంటు స్కీములు అమలు చేస్తున్నది.

సింగరేణిలో 2000 సంవత్సరంలో తొలి సారిగా స్వచ్ఛంద పదవీ విరమణ పథకాన్ని అమలు చేసింది . ఆ సమయంలో కంపెనీలో 59 భూగర్భ గనులు, తొమ్మిది ఓపెన్ కాస్టులు బొగ్గు ఉత్పత్తిలో ఉండేవి. ఒక లక్షా పది హేడు వేల మంది కార్మికులు పనిచేసేవారు. అప్పటి నుంచి పది విడతలుగా అమలు చేసిన గోల్డెన్ హాండ్ షేక్ పథకంతో 18 వేల 271 మంది ఇంటి బాట పట్టారు. గైర్హాజరీ శాతం ఎక్కువగా ఉన్న కార్మికుల కోసం వాలెంటరీ స్కీం అమలు చేయగా 505 మంది పదవీ విరమణ చేసారు. 2000 నుంచి ఇప్పటి వరకు పదహారు భూగర్భ గనులు మూత పడ్డాయి.నాలుగు ఓ.సిలు పెరిగాయి. ఓ.సిలు పెరిగినా కార్మికులకు ఉద్యోగ అవకాశాలు ఉండవనేది సుస్పష్టం. ఈ విడతలో కార్మికులను కుదించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్న యాజమాన్యం కార్మికుల సంఖ్యను 75 వేలకు తగ్గిస్తున్నది.

## బొగ్గుగనుల ప్రైవేటీకరణ

బొగ్గుగనుల తవ్వకాలను ప్రైవేట్ మైనింగ్ కంపెనీలకు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాజకీయంగా ఏకాభిప్రాయం వల్ల బొగ్గురంగంలో ఇంతవరకు కుంటు పడిన సంస్కరణలు ప్రభుత్వ తాజా నిర్ణయంతో ఒక్క సారిగా ఊపందుకున్నాయి. కోట్లాది రూపాయలు ఖర్చు చేసి సింగరేణి కనుగొన్న అనిశెట్టి పల్లి, పునుకుడు శెలక, పెనగడప, చర్ల-1 , చర్ల-2, తాడిచర్ల-1, తాడిచర్ల-2 వంటి ఏడు బొగ్గు బ్లాకులను సింగరేణికి దూరం చేశారు. చంద్రబాబు ప్రభుత్వం క్యాప్టివ్ మైన్స్ పేరుతో వీటిని ప్రైవేట్ వాళ్ళకు రిజర్వ్ చేసింది. నాడు ప్రతిపక్ష నాయకుడిగా ఉండి దీనిని వ్యతిరేకించిన వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి తాను అధికారంలోకి వచ్చాక కూడ వీటిని క్యాప్టివ్ మైన్స్‌గానే కొనసాగించాలని నిర్ణయించాడు. పైగా కేంద్రంలోని కాంగ్రెస్ (యు.పి.ఎ.) ప్రభుత్వం వాడుకొనగా మిగిలిన బొగ్గును అమ్ముకోవచ్చుని క్యాప్టివ్‌మైన్స్ అధిపతులకు అధికారం ఇచ్చింది. దేశం మొత్తం మీద దాదాపు 150 బ్లాకులను ఇలా క్యాప్టివ్ మైన్స్‌గా ప్రైవేట్ వాళ్ళకు ఇచ్చారు. స్వంత అవసరాల పేరుతో బొగ్గు బ్లాకులు తీసుకొని వ్యాపారం చేసుకొమ్మని లైసెన్స్ ఇవ్వడమే ఇది. అంటే బొగ్గురంగాన్ని- ప్రభుత్వరంగాన్ని దొడ్డి దారిన ప్రైవేటీకరించడమే. సింగరేణి నుండి బొగ్గును కొనుగోలు చేస్తున్న చిన్న చిన్న పరిశ్రమలు పవర్ హౌస్‌లు పెట్టుకొని తక్కువ రేటుకు కరెంటును తయారు చేసుకుంటున్నాయి. ఈ పేరుతో క్యాప్టివ్ మైన్స్‌ను కూడా

తీసుకుంటున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి మాత్రం తన పవర్ హౌస్‌లను మూసివేస్తున్నది. యూనిట్‌కు 7 రూపాయల వరకు ధర పెట్టి ప్రభుత్వం నుండి కరెంటు కొంటున్నది. మరో వైపు సింగరేణిలోఉత్పత్తి ఖర్చు ఎక్కువ అవుతున్నదని(బొగ్గు వుత్పత్తికి) వాపోతున్నది. సింగరేణియే స్వంతంగా పవర్ హౌస్‌లు ఏర్పాటు చేసి కరెంట్ ఉత్పత్తి చేసుకుంటే యూనిట్‌కు రెండు రూపాయలు తక్కువకే గిట్టుబాటు అవుతుంది.

## ఒ.సి.పి. నిర్వాసితులు

అవకాశం వున్నప్పటికీ భూగర్భ గనులను తీయకుండా అనేక సమస్యలున్న ఓపెన్‌కాస్టు ప్రాజెక్టు (ఒ.సి.పి.)లను ప్రభుత్వం, యాజమాన్యం ప్రోత్సహిస్తున్నాయి. ఈ ఒ.సి.పి.ల వల్ల నివాసాలు, పంట భూములు, అడవిని కోల్పోయి వేలాది మంది నిర్వాసితులు అవుతున్నారు. ఇల్లెందు, మణుగూరు, గోదావరి ఖని , బెల్లంపల్లి ప్రాంతాలలో 25శాతం నుండి 50శాతం వరకు ఇక్కడ ప్రతిపాదిస్తున్న ఒ.పి.సిల వల్ల నష్టపోయే ప్రమాదం ఏర్పడింది. కాసిపేట శ్రావణపల్లి, అబ్బాపూర్, డోర్లి, కోయగూడెం–2 తదితర ప్రాంతాలలో కూడ ప్రతిపాదిత ఒసిపిలు నిర్వాసితుల సమస్య వల్ల వివాదస్పదమయ్యాయి. ఇప్పటికే అనేక ఒసిపిల వల్ల వేలాది మంది నిరాశ్రయులయ్యారు. ప్రత్యేకించి కోయగూడెం, ఖైరిగూడ, డోర్లి, అబ్బాపూర్ ఏజెన్సీ ప్రాంతాలలోని భూములకు పట్టా హక్కులు లేకపోవడం వల్ల ఆదివాసులు పేద ఆదివాసేతర ప్రజలు సర్వం కోల్పోయారు. ప్రభుత్వం ఇచ్చే నామమాత్రపు నష్ట పరిహారానికి కూడ నోచుకోవడంలేదు. ఉన్న చారెడు భూములు ప్రభుత్వం లాక్కుంటే వారి బతుకులు అగమ్యగోచరంగా మారిపోతున్నాయి. గతంలో 8వేల 575 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు రాష్ట్రంలో కనుగొన్నారు. ఇటీవల మరోవంద మిలియన్ టన్నులు కనుగొన్నారు. 117 సంవత్సరాలలో తీసింది 875 మిలియన్ టన్నులే. ఇంతపెద్ద మొత్తంలో నిల్వలు వుంచుకుని నివాస ప్రాంతాలలోని బొగ్గుతీయాల్సిన పనిలేదు. ఇతర అవకాశాలు ఉన్నప్పుడు ప్రజలను నిర్వాసితులను చేసే ఒసిపిలనే తీయాల్సిన పనిలేదు.

## బొగ్గుగనుల్లో మృత్యుగంటలు

సింగరేణి బొగ్గుగనుల్లో ఉద్యోగం కత్తిమీద సాము లాగా మారడంతో కార్మికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఇటీవల కొత్తగూడెంలోని వికె. 7 శాప్టు భూగర్భ గనుల పైకప్పు కూలి నలుగురు కార్మికులు మృత్యువాత పడడంతో కార్మికుల కుటుంబాలు అల్లాడి పోయాయి. సింగరేణిలోని భూగర్భ గనులు బొగ్గునిలువల శాతంతో పాటు ఉత్పత్తి అనుకున్న రీతిలో లభించక పోవడంతో యాజమాన్యం ఆధునిక యంత్రాలపై దృష్టి పెట్టింది. ఈ క్రమంలో లాంగ్‌వాల్, ఎస్.డి.ఎల్ యంత్రాలను పెట్టి అధునాతన విదేశీ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుని, వాటిని గనుల్లో వినియోగిస్తూ అధికోత్పత్తి కోసం కార్మికులపై యాజమాన్యం పని ఒత్తిడి పెంచుతున్నది. ఉత్పత్తి చేసే బాధ్యతను తీసుకున్న విదేశీ కంపెనీలు కార్మికుల రక్షణ బాధ్యతలను సింగరేణి యాజమాన్యానికి వదిలి చేతులు దులుపుకోవడంతో రక్షణ చర్యలు మృగ్యమైనాయి. యాజమాన్యం అధిక ఉత్పత్తి లక్ష్యాన్ని ఎంచుకుని కార్మికుల చేత పని చేయిస్తూ రక్షణ సూత్రాలను గాలికి వదిలేస్తున్నది. ఆ క్రమంలోనే ఇటీవలి కాలంలో గోదావరిఖనిలో ప్రమాదం సంభవించి 17 మంది కార్మికులు మృత్యువాత పడ్డారు.

## 8వ వేజ్ బోర్డ్

దేశంలోని బొగ్గుగని కార్మికులకు సంబంధించిన 7వ వేతన ఒప్పందపు కాలపరిమితి నాలుగు సంవత్సరాలు గడిచి ఒక సంవత్సరమే మిగిలి ఉండగా 2005 జూలైలో 7వ వేతన ఒప్పందం కుదిరింది. 2006 జూన్‌లో ఈ ఒప్పందం యొక్క కాలపరిమితి ముగిసింది. 2006 జూలై నుండి 8వ వేతన ఒప్పంద కాలం ప్రారంభం అయింది. 14 నెలలు అలస్యంగా ఇటీవలనే ఇందుకు సంబంధించిన ప్రాథమిక చర్యలను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. జె.బి.సి.సి.ఐ లో ప్రాతినిధ్యం వహించాల్సిన కార్మిక సంఘాలూ, వాటి ప్రతినిధుల సంఖ్యను ప్రభుత్వం ఖరారు చేసింది. ఒప్పందానికి సంబంధించి ఇంకా ఎలాంటి చర్యలు ప్రారంభమే కాలేదు. వేజ్ బోర్డ్ ఏర్పాటే విజయంగా భావిస్తే పప్పులో కాలు వేసినట్లే. గత కొన్ని ఒప్పందాల అనుభవాలను బట్టి చూస్తే ఒప్పంద కాలం ముగిసే సమయం నాటికి ఒప్పందాలు జరుగుతున్నాయి. దీనితో 'చచ్చిన వాడి పెళ్ళికి వచ్చినంతే కానుక సరి' అన్నట్లు పెరుగుదల వుంటున్నది. కోట్ల రూపాయల అలవెన్స్‌లూ, ఎరియర్స్ బకాయిలు చెల్లించబడడం లేదు. కంటితుడుపు పెరుగుదలతో, 100 శాతం ఉత్పత్తి , ఉత్పాదకతా పెంపుదలతో 7వ వేతన ఒప్పందం జరిగింది. ఈ అనుభవాల రీత్యా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై, యాజమాన్యాలపై తగినంతగా ఒత్తిడి పెంచకుంటే 8వ వేజ్ బోర్డ్‌లో కూడ కార్మికులకు ప్రయోజనం చేకూరదు.

## ఒకే లక్ష్యం-కాదు

"ఒకే కుటుంబం – ఒకే గమ్యం – ఒకే లక్ష్యం" సింగరేణి నినాదంగా యాజమాన్యం విస్తృతంగా ప్రచారం చేసుకుంటున్నది. సింగరేణి యాజమాన్యం, అధికారులు, కార్మికులు అందరిదీ ఒకే గమ్యం – ఒకే లక్ష్యం – ఒకే కుటుంబం అనటం వాస్తవమా? ఎంత మాత్రం కాదు. ఎవరి గమ్యం, ఎవరి లక్ష్యం వాళ్ళకుంది. ముఖ్యంగా కార్మికుల ప్రయోజనాలను ఫణంగా పెట్టి ఉత్పత్తి తీయడం, వాటి ద్వారా వచ్చే లాభాలను కొద్దిమంది పెట్టుబడిదారులకు కట్టబెట్టడం నేడు యాజమాన్య లక్ష్యంగా కొనసాగుతున్నది. కాస్త వివరాలలోకి వెళ్ళి చూసినా కార్మికుల సంఖ్య ఒక లక్షా పదిహేడు వేల నుండి ఎనభై వేలకు తగ్గడం, 60 వేలకు తగ్గించనుండడం యాజమాన్యం లక్ష్యమే తప్ప కార్మికుల లక్ష్యం కాదు. అనవసర యాంత్రీకరణకు పూనుకుంటూ కోల్ ఫిల్లర్లు తదితర కార్మికుల ఉద్యోగాలు తగ్గించడం యాజమాన్య లక్ష్యమే తప్ప కార్మికులది కాదు. కంప్యూటర్లు, తదితర టెక్నాలజి అభివృద్ధి వల్ల కార్మికుల శ్రమ భారం తగ్గాలి. సమాజానికి వుపయోగపడాలి. కానీ యాజమాన్య లక్ష్యం అందుకు విరుద్ధంగా ఉంటున్నది. వీటిని ఉపయోగించుకుని 8గంటల పనిదినంలో కార్మికుడికి ఎలాంటి వెసులుబాటు లేకుండా శ్రమ భారాన్ని మోపడం యాజమాన్య లక్ష్యంగా కొనసాగుతున్నది. కార్మికుల మరణాలకు కారకులైన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోకుండ దానిని నిలదీసిన కార్మికులను డిస్మిస్ చేస్తున్న విధానాలు అమలు జరుగుతున్నాయి. ఒకే ప్రమాదంలో చనిపోయిన అధికారి శవానికి, కార్మికుడి శవానికి మధ్యకూడ వ్యత్యాసాన్ని చూస్తున్న విధానాలు అమలవుతున్నాయి. ఇవన్నీ ఒకే కుటుంబం, ఒకే గమ్యం, ఒకే లక్ష్యం అవుతాయా? ఎంత మాత్రం కాదు.

## సింగరేణిని రక్షించుకోవడం తెలంగాణ ప్రజల అందరి బాధ్యత

సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థ. ఇది లక్షలాది మందికి అన్నం పెట్టిన సంస్థ. ప్రపంచ బ్యాంక్ నూతన ఆర్థిక విధానాల పేరుతో నేటి పాలకులు దీని రూపు రేఖలను మార్చివేస్తున్నారు. కొద్దిమంది ప్రయోజనాలకు ఉపయోగపడే సంస్థగా మార్చివేస్తున్నారు. వెనుకబడిన తెలంగాణ ప్రాంతానికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే సంస్థగా దీనిని అభివృద్ధి పర్చాల్సిన అవసరం వుంది. కానీ ప్రపంచీకరణ, సరళీకరణ విధానాల వల్ల నేడు సింగరేణి సిక్ ఇండస్ట్రీగా మారబోతున్నది. అందుకని "సింగరేణి బచావో" నినాదంతో ప్రచార, ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలి. దీని కొరకు కలిసి వచ్చే శక్తులను కలుపుకొని ఐక్య ఉద్యమాన్ని నిర్మించాలి. అప్పుడే తెలంగాణలో వున్న సింగరేణిని రక్షించుకుంటాం.

✡ ✡ ✡

*కొంత మంది కామ్రేడ్స్ విమర్శ చేసే సందర్భంలో ముఖ్యమైన సమస్యలు వదిలి వేసి, చిన్న విషయాలకు ఎక్కువ ప్రాముఖ్యత యిస్తూ వుంటారు. విమర్శ యొక్క ప్రధానోద్దేశం, రాజకీయ నిర్మాణ తప్పులు ఎత్తిచూపాలనే విషయాన్ని వీరు మరిచిపోతూ ఉంటారు. వ్యక్తిగత బలహీనతల గురించి, రాజకీయ నిర్మాణ తప్పులతో వాటికి సంబంధం వుంటే తప్ప, అలాంటి తప్పు చేసినవారి యెడల అతి విమర్శ చేయటంగాని, ఆ కామ్రేడ్ బాధ పడేలాగు ప్రవర్తించడంగాని తప్పవుతుంది. అలాంటి విమర్శ ఒకసారి ప్రారంభమయిన తర్వాత పార్టీ సభ్యులు పూర్తిగా చిన్న చిన్న తప్పులపైననే కేంద్రీకరించే ప్రమాదముంది. అపుడు ప్రతిపార్టీ సభ్యుడు భయానికిలోనై, తప్పులు జరుగుతాయనే భయంకొద్దీ, పార్టీ రాజకీయ కర్తవ్యాలు మరిచిపోయే ప్రమాదముంది.*

*................మావో*

# పోరాటాలు- ప్రతిఘటన-సభలు

## కె.కె.డబ్ల్యు డివిజన్

### ఇన్‌ఫార్మర్ల ఖతం

వరంగల్ జిల్లా ఏటూరునాగారం మండలం బుట్టాయిగూడెం గ్రామవాసి పానుగంటి నాగయ్య. ఇతను పార్టీ సానుభూతిపరుడూ, సంఘ సభ్యుడిగా వుంటూనే కొరియర్‌గా పని చేశాడు. గతంలో అరెస్టయి జైలుకు వెళ్లి వచ్చిన తర్వాత కూడా పార్టీ సంబంధాల్లో వుంటూ రహస్యంగా పార్టీ పని చేశాడు. ఇలా పని చేస్తున్న క్రమంలోనే పోలీసులకు లొంగిపోయి ఇన్‌ఫార్మర్‌గా మారి కెకెడబ్ల్యు డివిజనల్ కార్యదర్శి కామ్రేడ్ మధు ఎన్‌కౌంటర్‌కు కారకుడయ్యాడు. ఈ సంఘటన తర్వాత పోలీసుల ముందు లొంగిపోయినట్టుగా నటించాడు. ఆ తర్వాత పార్టీ తన వద్ద వుంచిన తపంచాతో బెదిరిస్తూ ప్రజల దగ్గర నుండి డబ్బులు వసూలు చేస్తూ దళాల కదలికలను ఎప్పటికప్పుడు పోలీసులకు చేరవేసేవాడు. ప్రజా, విప్లవ ద్రోహిగా మారిన నాగయ్యను 2008 జనవరిలో పి.ఎల్.జి.ఎ ఖతం చేసింది.

రామస్వామి ఇదే జిల్లాలోని కొత్తగూడెం మండలం కోమట్లగూడెం పంచాయితీ బావురుగొండ గ్రామానికి చెందిన వాడు. గతంలో సంఘనాయకుడిగా పనిచేశాడు. ఇతను ఒకసారి అరెస్ట్ అయి పోలీసులకు లొంగిపోయాడు. ఆ తర్వాత రెండు మూడుసార్లు దళం ఆచూకీ పోలీసులకు చెప్పడం వల్ల దళంపై దాడులు జరిగాయి. దానితో రామస్వామిని పి.ఎల్.జి.ఎ. శిక్షించింది. ఈ చర్య ఇన్ఫార్మర్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తించి, విప్లవ ప్రజానీకంపై మంచి ప్రభావాన్ని వేసింది.

కరీంనగర్ జిల్లా బొర్లగూడెం గ్రామానికి చెందిన జగన్ 2004 చర్చల కాలంలో పార్టీ సానుభూతిపరుడిగా వుంటూ చురుకుగా పని చేశాడు. సంఘంలో పని చేస్తున్న రవి అనే కోవర్టు ద్వారా ఇతను ఇన్‌ఫార్మర్‌గా తయారయి దళం దాచి వుంచిన కంప్యూటర్ వున్న డంపును చూపించి అరెస్టయినట్టుగా నాటకమాడాడు. ఆ తర్వాత పార్టీ ఇతన్ని పక్కకు పెట్టడంతో ప్రజా ప్రతిఘటన పార్టీలోకి వెళ్లి ఆయుధాల డంపుతోపాటు పోలీసులకు లొంగిపోయి రివార్డు తీసుకొని హెూంగార్డుగా చేరాడు. అనేక మంది సంఘ సభ్యుల సమాచారం పోలీసులకు చేరవేసి, ఇన్‌ఫార్మర్లను తయారుచేసి దళాల కదలికలను సేకరించేవాడు. విప్లవ ద్రోహిగా మారిన ఇతన్ని దళం 2008 జనవరి 22న పట్టుకొని విచారించగా రాజు, పరంనాయక్ అనే మరో ఇద్దరి ఇన్‌ఫార్మర్ల పేర్లను చెప్పాడు.

ఇదే గ్రామానికి చెందిన రాజు గతంలో సంఘ సభ్యుడిగా పని చేశాడు. 2005లో పోలీసులకు అనుకూలంగా మారి సంఘ సభ్యులను సరెండర్ చేయించాడు. ఇన్‌ఫార్మర్‌గా మారిన ఇతను నెల నెలా హెూంగార్డు స్థాయి వేతనం రహస్యంగా తీసుకునేవాడు.

పోచంపల్లి (బొర్లగూడెం హామ్లెట్) గ్రామానికి చెందిన పరంనాయక్ గతంలో సంఘ సభ్యుడిగా పని చేశాడు. ఇతను పోలీసులకు లొంగిపోయి వారం వారం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సంతకం పెట్టి వచ్చేవాడు. దళాల కదలికలను, సంఘ సభ్యుల వివరాలను పోలీసులకు చెప్పేవాడు.

ఈ ముగ్గురు ద్రోహులైన జగన్, రాజు, పరంనాయక్‌లను జనవరి 2008, 22న పి.ఎల్.జి.ఎ ఖతం చేసింది.

కరీంనగర్ పెద్దపల్లి ఏరియా కనపర్తి గ్రామానికి చెందినవాడు పిట్టల రవిశంకర్. ఆ వూరిలో సంఘ నాయకుడిగా పని చేసి పోలీసులకు లొంగిపోయి సాధారణ జీవితం గడుపుతున్న దాడి సదానందంను రవి శంకర్, అతని అల్లుడు కలిసి పోలీసుల సహకారంతో హత్య చేశారు. గతంలో ఇతని కొడుకు ఇన్‌ఫార్మర్‌గా మారడంతో పార్టీ అతన్ని హతమార్చింది. అప్పటి నుండి రవిశంకర్ సింగరేణిలో ఉద్యోగం చేసుకుంటూ పెత్తనం చెలాయించేవాడు. ఉద్యోగ విరమణ తర్వాత స్వంత వూరికి వెళ్లి అదే పద్ధతి అవలంబించడంతో మార్చి 2008, 15న పి.ఎల్.జి.ఎ ఖతం చేసింది.

ఖమ్మం జిల్లా గుండాల మండలం తూర్పాక గ్రామానికి చెందిన రాంబాబు 2001లో సంఘ సభ్యుడిగా, 2004లో సెల్ కార్యదర్శిగా పని చేశాడు. పార్టీ పేరు చెప్పుకొని ప్రజల దగ్గర డబ్బులు వసూలు చేసేవాడు. పద్ధతులను మార్చుకోవాలని పార్టీ ఇతన్ని హెచ్చరించి వదిలేయడంతో తన మకాం ఇల్లెందుకు మార్చాడు. అక్కడ కూడా భూమి తగాదాల్లో తలదూరుస్తూ,

ఇన్‌ఫార్మర్‌గా తయారవడంతో మరోసారి పార్టీ అతన్ని హెచ్చరించింది. దానితో స్వంత వూరికి వచ్చి బతుకుతూనే మళ్లీ అదే పద్ధతిలో తన కార్యక్రమాలు కొనసాగించాడు. ఇతన్ని పలుమార్లు హెచ్చరించినా కూడా వినకపోవడంతో జనవరి 2008, 22న పి.ఎల్.జి.ఎ హతమార్చింది.

టేకులపల్లి మండలం సంపత్‌నగర్ గ్రామానికి చెందిన పాయం సమ్మయ్య స్థానిక ఆదివాసులకు అప్పులు ఇచ్చి వాళ్ల భూములను గుంజుకొని భూస్వామి అయ్యాడు. ఇతనికున్న వందలాది ఎకరాల భూమిని కాపాడుకోవడానికి పోలీసుల రక్షణ తీసుకునేవాడు. గతంలో ఇతను పార్టీ సానుభూతిపరుడిగా పని చేశాడు. అమాయక ప్రజానీకాన్ని అరెస్టులు చేయించినందుకు ఇతన్ని గతంలో ఒకసారి దేహశుద్ధి చేసి వదిలివేయడం జరిగింది. తిరిగి అదే విధంగా తన పద్ధతులను కొనసాగించడంతో పి.ఎల్.జి.ఎ ఖతం చేసింది.

ఇల్లెందు మండలం పోలారం గ్రామానికి చెందిన పులుసు వెంకయ్య న్యూడెమోక్రసీ గ్రామ సెల్ కార్యదర్శి, ప్రాంతీయ కమిటీ సభ్యుడు. గతంలో ఇతని అవినీతి, అరాచక చర్యలను ప్రజలు గ్రామసభలో నిలదీసి తప్పుల్ని ఒప్పించారు. అప్పటి నుండి గ్రామ ప్రజలపై కక్ష పెంచుకున్న ఇతనూ ఇతని అనుచరులూ కలిసి అనేక మంది ప్రజల తలలను పగులకొట్టారు, ఇండ్లను కూల్చారు, కరెంటు మోటార్లను పగులగొట్టారు, బోర్లల్లో రాళ్ల వేసారు, 50 మంది గీత కార్మికుల తాటి కల్లును బందుపెట్టించారు. గ్రామం విడిచి వెళుతున్న ప్రజలను వెంటాడి బరిశలతో పొడిచారు. వీరికి వ్యతిరేకంగా వున్న వారిపై అక్రమ కేసులు పెట్టి జైళ్ల పాలు చేసారు. ఆ కుటుంబాల వాళ్లకు ఎవరూ జమానతు ఇవ్వవద్దనీ, దుకాణాల్లో సరుకులు ఇవ్వవద్దని గ్రామ ప్రజలకు పులుసు వెంకయ్య హుకుం జారీ చేశాడు. ప్రజలపై దాడులు కొనసాగిస్తూనే, దళం కదలికలను పోలీసులకు చేరవేసేవాడు. ప్రజాకంటకుడిగా మారిన ఇతన్ని జనవరి 2008, 29న పి.ఎల్.జి.ఎ ఖతం చేసింది.

## గిట్టుబాటు ధరలకై ధర్నా

రైతులు పండించిన వరి, పత్తికి గిట్టుబాటు ధరలు కల్పించాలని వరికి వేయి రూపాయలు, పత్తికి మూడు వేల రూపాయల మద్దతు ధర ప్రకటించాలనే డిమాండ్‌తో ఖమ్మంజిల్లా గుండాల మండలంలో తుడుందెబ్బ, ఎంఆర్‌పిఎస్, న్యూడెమోక్రసీ, విప్లవ రైతుకూలీ సంఘాలు ఉమ్మడి ఐక్యకార్యాచరణ కమిటీగా ఏర్పడ్డాయి. దాని నాయకత్వం కింద డిసెంబర్‌లో మండలంలోని సుమారు 20 గ్రామాలకు చెందిన 1200 మంది రైతాంగం మండల కేంద్రం అయిన గుండాలకు చేరుకొని బ్యానర్లు, ప్లకార్డులతో ఊరేగింపు నిర్వహించి ఎం.ఆర్.ఒ. కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిమాండ్‌లతో కూడిన పత్రాన్ని అందజేసారు.

## సాగునీటికై ధర్నా

వరంగల్ జిల్లా సరిహద్దు అయిన తిరుమలగండి నుండి ప్రారంభమయి ఖమ్మం జిల్లా బయ్యారం చెరువులోకి పారుతున్న పందిపంపుల వాగు ఆదివాసీ గ్రామాలగుండా ప్రవహిస్తున్నది. ఈ వాగుపై డ్యాం నిర్మించి ఆ నీటిని కాలువల గుండా వరంగల్ జిల్లా పాఖాల చెరువులోకి తరలించే ప్రయత్నం చేస్తూ, పక్కనే వున్న ఆదివాసీ గ్రామాల ప్రజలు ఆ నీటిని వినియోగించుకోకుండా ప్రభుత్వం పథకం రూపొందించింది. ఈ డ్యాం నిర్మాణం ద్వారా నిల్వయ్యే నీటిని పాఖాల చెరువుకు తరలించాలనే ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలనీ, వాగు పరిసర ఆదివాసీ గ్రామాలైన మడగూడెం, గంగారం, తిరుమలగండి, పుట్టల భూపతి పంచాయితీల పరిధిలోని భూములకు కాల్వల ద్వారా సాగునీటిని అందించాలనీ డిమాండ్ చేస్తూ వివిధ ప్రజాసంఘాలు ఐక్యకార్యాచరణ కమిటీగా ఏర్పడ్డాయి.ఈ కమిటీ ఆధ్వర్యంలో సుమారు 300 మంది ప్రజలు వరంగల్ జిల్లా కొత్తగూడ మండలంలో ఊరేగింపు నిర్వహించి ధర్నా చేసి తమ డిమాండ్స్ ప్రభుత్వానికి తెలియజేసారు.

## గిట్టుబాటు ధరల సాధన

వరంగల్ జిల్లా లింగాల, పూనుగండ్ల గ్రామ పంచాయితీ పరిధిలో 81 గ్రామాల ప్రజలు విప్లవ రైతుకూలీ సంఘం నాయకత్వంలో మొక్క జొన్నల రేటు పెంచాలని స్థానిక వ్యాపారులను డిమాండ్ చేసి క్వింటాలుకు 25 రూపాయల చొప్పున రేటును పెంచుకున్నారు.

## అమరుల అంతిమ యాత్రలు

కంచాల్ ఎన్‌కౌంటర్‌లో అమరుడైన ఖమ్మం జిల్లా కమిటీ కార్యదర్శి కామ్రేడ్ సాగర్ మృతదేహాన్ని అతని కుటుంబ సభ్యులూ, అమర వీరుల బంధుమిత్రుల సంఘం కల్సి ఛత్తీస్‌గఢ్‌లోని కొంట

పోలీస్ స్టేషన్ నుండి తీసుకొని వెళ్లారు. ఆ తర్వాత ఆయన స్వగ్రామం అయిన వరంగల్ జిల్లా ధర్మారావుపేటలో వేలాది మంది ప్రజలు విప్లవ నినాదాలతో ఊరేగింపు నిర్వహించి తమ ప్రియతమ నాయకుడికి ఘనంగా విప్లవ జోహార్లు అర్పించారు.

ఏప్రిల్ 2న వరంగల్ జిల్లా ఏటూరునాగారం మండలం కంచనపల్లి వద్ద కామ్రేడ్స్ ఆజాద్, రమలను బూటకపు ఎన్‌కౌంటర్‌లో హత్యచేశారు. కామ్రేడ్ ఆజాద్ మృతదేహానికి స్వగ్రామమైన వెలిశాల గ్రామంలో వేలాది మంది విప్లవ ప్రజానీకం భారీ ఊరేగింపుగా కదిలి రాత్రి 3 గంటలకు అంతిమ సంస్కారాలు నిర్వహించారు.కామ్రేడ్ రమ మృతదేహానికి స్వగ్రామం కరీంనగర్ జిల్లా గట్ల నర్సింగాపూర్‌లో వేలాదిగా తరలివచ్చిన ప్రజలు, ప్రజాసంఘాల కార్యకర్తలు విప్లవ నినాదాలతో ఊరేగింపు నిర్వహించి విప్లవ సాంప్రదాయాలతో అంత్యక్రియలు చేశారు.

## అమరులస్థూపాల నిర్మాణం

2006 అక్టోబర్‌లో విశాఖ ఏజెన్సీలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో అమరత్వం పొందిన కామ్రేడ్ కడారి రాములు (హరి, రవి) స్మారక స్థూపం ఆయన స్వగ్రామం కరీంనగర్ జిల్లా దామెరలో ప్రజలూ, కుటుంబసభ్యులు శత్రువు బెదిరింపులను ధిక్కరించి నిర్మించుకున్నారు.

2008, ఏప్రిల్ 2న బూటకపు ఎన్‌కౌంటర్‌లో అమరులైన కామ్రేడ్స్ రమ, ఆజాద్‌ల స్మారకార్థం కామ్రేడ్ రమ స్వగ్రామం కరీంనగర్ జిల్లా గట్ల నర్సింగాపూర్‌లో పూర్తిగా ప్రజలే ప్రతి ఇంటి నుండి ఒక రాయి, ఒక ఇటుక చొప్పున సమకూర్చి సమిష్టి శ్రమతో వారం రోజుల్లో వారి స్థూపాన్ని నిర్మించుకున్నారు.

## నిజామాబాద్ జిల్లా

## పోలీసులను తరిమిన ప్రజలు

నిజామాబాద్ జిల్లా మాచారెడ్డి మండలం ఇసాయిపేట గ్రామంలోని గరిగ గంగమ్మ అరాచకురాలు,ఈమె ప్రజలను అక్రమంగా అరెస్టులు చేయిస్తూ, ఇన్‌ఫార్మర్‌గా పని చేస్తున్నది. 2008 ఫిబ్రవరిలో, ఈమె ఒక యువకుడితో ఘర్షణ పడి తీవ్రంగా కొట్టడంతో ఆ యువకుడు అపస్మారక స్థితికి వెళ్లాడు. దానితో ఆ గ్రామస్తులు గంగమ్మను దొరకబట్టి దేహశుద్ధి చేసి, పంచాయతీ భవనంలో బంధించి ఒక రోజంతా వుంచారు. ఆమె కుటుంబ సభ్యులు మాచారెడ్డి ఎస్ఐకి ఈ విషయం తెలియజేసారు. అక్కడికి వచ్చిన ఎస్ఐ గంగమ్మ ఇచ్చిన లంచం తీసుకుని విడిపించడానికి ప్రయత్నించి, అక్కడి ప్రజానీకాన్ని కొట్టడం ప్రారంభించాడు. దానితో కోపోద్రిక్తులయిన ప్రజానీకం పోలీసులను రాళ్లు, చెప్పులూ, చీపుర్లతో కొట్టుకుంటూ అర కిలోమీటర్ వరకు తరిమి ఎస్ఐని పట్టుకొని బంధించారు. ఈ దాడికి బెదిరిపోయి పారిపోయిన పోలీసులు జిల్లా డిఎస్‌పికి తెలియజేసారు. వెంటనే డిఎస్‌పి, జిల్లా సబ్ కలెక్టర్ ఆ గ్రామానికి చేరుకుని డిపార్టుమెంటును క్షమించి ఎస్ఐని వదిలిపెట్టమని కోరారు. అందుకు ప్రజలు తమపై దాడి చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలనీ, గంగమ్మను జైల్లో పెట్టాలనీ, తమ వూరికి పోలీసులు రావద్దనే డిమాండ్‌లు పెట్టారు. సబ్‌కలెక్టర్, డిఎస్‌పి ఆ డిమాండ్లను అంగీకరించి ఎస్ఐని విడిపించుకొని వెళ్లారు. ఈ ప్రజల విజయం ఎందరికో ఆదర్శం కావాలి.

## కోరాపుట్ జిల్లా

## సారా వ్యతిరేక పోరు

భారత దేశ రాష్ట్రాలలో ఒరిస్సా చాలా వెనుక పడిన రాష్ట్రం. ఈ రాష్ట్రంలోని కోరాపుట్ జిల్లా కరువు జిల్లా. ఈ జిల్లాలో ప్రధానంగా ఆదివాసీ ప్రజలే నివసిస్తున్నారు. వీరిలో మెజారిటీగా కువి తెగ ప్రజలే ఉన్నారు. పోడు వ్యవసాయం, అటవీ వుత్పత్తుల సేకరణే ఈ ప్రజల జీవనాధారం.

వీరు ప్రధానంగా సోండీల దోపిడికి గురవుతున్నారు. ఈ సోండీలు స్థానికేతరులు. వీళ్లు 10–15 సంవత్సరాల క్రితం కట్టు గుడ్డలతో ఈ ప్రాంతానికి బతుకు దెరువు కోసం వచ్చారు. ఇక్కడి ఆదివాసీ ప్రజానీకాన్ని విపరీతంగా దోచుకుంటూ ఇప్పుడు షావుకార్లయ్యారు.

వీళ్లు చేసే రకరకాల వ్యాపారాల్లో సారా వ్యాపారం ఒకటి. వాగుల పక్కన వీళ్లు ఆదివాసీలతో సారా వండిస్తారు. దీనికి కావాల్సిన బెల్లం, కర్రలు మోయడానికి, వండిన సారాను వ్యాపారుల ఇంటికీ, పట్టణాలకు చేర్చడానికి ఆదివాసీలే కూలీలుగా మారుతారు. ఈ పనులు చేసినందుకు గాను ఆదివాసీలకు డబ్బులు ఇవ్వకుండా, సారాను పోస్తారు. దీని వల్ల ఈ ప్రజలు చిన్నా పెద్దా తేడా లేకుండా అనివార్యంగా సారా వ్యసనానికి గురికావాల్సి వస్తోంది. తమ ఆకలి మంటలను

చల్లార్చుకోవడానికి సారా తాగి ఆ మత్తులో కాసేపు ఆకలిని మరిచిపోయే దయనీయ పరిస్థితి వీరిది. దీని వల్ల ప్రజల ఆరోగ్యాలు బాగా దెబ్బ తింటోన్నాయి. అకాల మరణాలు సంభవిస్తున్నాయి.

ఈ సారా వండుతున్న వాగుల్లోని నీళ్లు కూడా కలుషితమైపోతున్నాయి. ఆ నీటిలో వున్న జీవకణాలు చచ్చిపోయి మట్టి నల్లగా మారింది. ఎక్కడా నాచు కూడా కనబడని పరిస్థితి. నీళ్లు వాసన వేస్తుంటాయి. ఆ నీళ్లు తాగిన పశువులు కూడా చనిపోతున్నాయంటే, మనుషుల ఆరోగ్యాలు ఎంత ప్రమాద స్థితిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు.

ఈ ప్రజలను సారా వ్యసనానికి గురి చేసిన సోండీలు, ప్రజలు పోడు వ్యవసాయం ద్వారా అటవీ ఉత్పత్తుల సేకరణ ద్వారా, చేసిన కష్టాన్ని కూడా సారా కోసమే ఖర్చు చేసేలా చేస్తూ, తమ లాభాలను విపరీతంగా పెంచుకుంటున్నారు. అంతేకాదు ఈ ప్రజలకు అప్పులు ఇచ్చి, ఉన్న భూములను లాక్కుంటున్నారు. ఆ భూముల్లో ఆదివాసీలను శాశ్వత కూలీలుగా పాలేర్లుగా మార్చుకుంటున్నారు. ఇలా సోండీల ప్రవేశం తర్వాత ఇక్కడి ఆదివాసీల జీవన ప్రమాణాలు పూర్తిగా అడుగంటాయి.

ప్రజల ఈ దయనీయ పరిస్థితిని ఆసరా చేసుకొని న్యూడెమోక్రసీ, జనశక్తివంటి పార్టీలు సారా వ్యతిరేక పోరాటం పేరుతో ప్రజల్లో కొంచెం కదలిక తెచ్చి, సారా వ్యాపారుల నుండి లెవీలు తీసుకుని పోరాటాలను విరమిస్తున్నారు.

చాలా సందర్భాల్లో సోండీలు తమ చేతికి మట్టి అంటకుండా (సారా వాసన అంటుకోకుండా అనాలేమో) చాలా తెలివిగా తాము పెట్టుబడి పెట్టి ఆదివాసీలతోనే సారా వండిస్తున్నారు. ఇలా లాభాలు వాళ్లు గడిస్తూ, నేరాన్ని మాత్రం ఆదివాసీలపై వేస్తున్నారు.

ఈ పరిస్థితిలో ఈ మధ్యకాలంలో ఇక్కడ కార్యాచరణను ప్రారంభించిన మావోయిస్టు పార్టీ సోండీలకు వ్యతిరేకంగా ప్రజలను కదిలించడంలో భాగంగా సారా వ్యతిరేక పోరును ఎంచుకుంది. సారా వల్ల కల్గుతున్న దుష్పరిణామాలను ప్రజలకు అర్థం చేయించింది. ఈ సమస్య తీవ్రంగా ఉన్న మూల మాడా పాకలు, అత్తిగడ, పీడివలస, వొట్టి గడ్డ పాకలు, దారికర్లి, లోకర్లిలో సభలూ, సమావేశాలు నిర్వహించి సారా వ్యతిరేక కమిటీలను ఏర్పాటు చేసింది. ఈ కమిటీల నాయకత్వంలో ప్రజలు బృందాలుగా ఏర్పడి అన్ని ఊళ్లలో ఒకేరోజున సారాబట్టీలపై దాడులు చేశారు. సారాను ధ్వంసం చేసి డ్రమ్ములు, గిన్నెలు,క్యాన్లు వంటి వస్తు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడి సందర్భంగా లోకర్లిలో బృందావన్, గోపాల్ అనే సోండీల ఇండ్లను సమూలంగా ధ్వంసం చేశారు. ఇన్నాళ్లూ ప్రజల్లో గూడు కట్టుకున్న క్రోధం వెల్లువెత్తిన ఫలితం ఇది. ఈ దాడిలో మొత్తంగా 15 వేల రూపాయల ఆస్తిని ప్రజలు స్వాధీనం చేసుకున్నారు.

అయిదు రోజుల తర్వాత 70 మంది పోలీసులు వచ్చి, ఎవరూ దొరక్క, ఏమీ చేయలేక నిస్సహాయంగా వచ్చిన దారినే వెళ్లిపోయారు.

ఈ పోరాటంతో తమ శక్తిని అర్థం చేసుకున్న ప్రజలు వెంటనే ఆదివాసీ విప్లవ రైతు కూలీ సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. పంచాయితీ స్థాయిలో మొదలైన ఈ పోరాటం అనతికాలంలో జిల్లా అంతటా వ్యాపించింది.

## ఇన్ఫార్మర్ల ఖతం

జిల్లాలోని సునపలదుండ గ్రామవాసి సోండి విజయ్‌కుమార్. ఇతను సారా వ్యాపారం చేస్తూ సారా పోసి ప్రజల వద్ద గల భూములను గుంజుకునేవాడు. కాంట్రాక్టరుగా కూడా పనిచేస్తూ కూలీ డబ్బులు అడిగినవాళ్లను బెదిరించేవాడు, ఇన్‌పార్మర్‌గా కూడా పని చేస్తూ వచ్చాడు. 2007,నవంబర్ 2న దళంపై దాడి చేయించడంలో ఇతనిది ప్రముఖపాత్ర వుంది. కాబట్టి యాక్షన్ టీం ప్రజల సహకారంతో జనవరి 2008, 16న అతని ఇంటిపై దాడిచేసి పట్టుకోని ఖతం చేసింది.

ఇదే జిల్లా నారాయణపట్నం బ్లాక్‌లోని నాగులబెడ్డ గ్రామంలో సోండీ కుటుంబానికి చెందినవాడు మార్కండేయచౌదరి, ఇతను గ్రామంలో పెత్తనం చెలాయిస్తూ పంచాయితీపై ఆధిపత్యం కొనసాగించేవాడు. సారా వ్యాపారం చేస్తూ ప్రజల నుండి భూములను గుంజుకునేవాడు. లైసెన్సు వున్న తుపాకీ పెట్టుకొని బెదిరించేవాడు. ఇతని కొడుకు కూడా సారా వ్యాపారే కావడంతో ఇతని ఇంటిపై పి.ఎల్.జి.ఎ. దాడి చేసి ఇంట్లోని సామాను స్వాధీనం చేసుకొని కొడుకుకు దేహశుద్ధి చేసి మార్కండేయను ఖతం చేసింది.

## సోండీ మధు ఇంటిపై దాడి

కోరాపుట్ జిల్లాలోని మంజంగూడ గ్రామంలో ఇతను సారా, వడ్డీ, వ్యాపారం చేస్తూండేవాడు. అప్పు చెల్లించలేని ప్రజల దగ్గర నుండి భూములనూ, పశువులనూ, ఇండ్లను గుంజుకునేవాడు. గతంలో ఇతని దగ్గర పని చేసిన కంబారి భార్యను అత్యాచారం చేస్తే, ఆమె ఒక బిడ్డకు జన్మనిచ్చి చనిపోయింది. ఈ విషయంలో ఆమె కుటుంబానికి నష్టపరిహారం కింద కొంత డబ్బు ఇచ్చి చేతులు దులుపుకున్నాడు. ఇతని అఘాయిత్యాలనూ, దౌర్జన్యాలను సహించలేక 2008, ఫిబ్రవరి 10న ఏడు గ్రామాలకు చెందిన దాదాపు 150 మంది ప్రజలు ఇతని ఇంటిపై దాడి చేసి 200లకు పైగా ధాన్యం బస్తాలనూ, ఇంట్లో సామాను, పశువులనూ, భూములను స్వాధీనం చేసుకొని పంచుకున్నారు.

## సోండీ నర్సింగరావు ఇంటిపై దాడి

నర్సింగరావు కూడా ఇదే గ్రామానికి చెందినవాడు. సారా వ్యాపారం చేస్తూ ప్రజల దగ్గర నుండి భూములను గుంజుకునేవాడు. గతంలో అనేకసార్లు వ్యాపారం మానాలనీ, భూములను తిరిగి ఇచ్చేయాలనీ గ్రామ సభల్లో ప్రజలు హెచ్చరించినా వినకపోవడంతో 2008, ఫిబ్రవరి 15న రెండు గ్రామాల ప్రజలు కలిసి ఇతని ఇంటిపై దాడి చేశారు. ఇంట్లో వున్న సామాగ్రిని స్వాధీనం చేసుకొని పంచుకున్నారు

## ప్రజల వద్దకు వైద్యం

జిల్లాలోని జంఝావతి ఏరియాకు చెందిన కపిలవాడ పంచాయితీలోని జల్ల గ్రామంలో 2008, మార్చి 12న ఆరుగురికి డయేరియా వ్యాధి సోకింది. ఈ వ్యాధి వూరంతా వ్యాపించే ప్రమాదాన్ని పసిగట్టిన దళం అక్కడికి వెళ్లి చికిత్స ప్రారంభించింది. ఈ వ్యాధి సోకినవాళ్లకు సైలెన్లు పెట్టి, మందులను ఇచ్చింది. వూరి వీధులను శుభ్రపరిచి ఫినాయిల్‌ను చల్లింది. దళం మూడు రోజులపాటు అక్కడే వుండి సహాయ, సహకారాలు అందించడంతో ప్రజలు వ్యాధిబారి నుండి కోలుకున్నారు.

అంతేకాదు దళం స్థానిక సర్పంచ్‌ను కల్సి వైద్య సిబ్బందిని పిలిపించి వైద్యం చేయించాలని డిమాండ్ చేసింది. ప్రజలకు ఏమన్నా అయితే రాజకీయ నాయకులే బాధ్యత వహించాలని హెచ్చరించింది. దానితో స్థానిక రాజకీయ నాయకులు వెళ్లి వెంటనే వైద్య సిబ్బందిని తీసుకువచ్చారు. ఏ మందులు తీసుకు రావాలనేది కూడా దళమే జాబితా రాసి ఇచ్చింది. అలా దళం జోక్యం వల్ల ఆ వూరికి మొదటిసారి కొండలెక్కి వైద్య సిబ్బంది వచ్చారు. మూడు రోజులు వైద్యం చేశారు.

ఈ ఘటన ప్రజల్లో మంచి ప్రభావాన్ని వేసింది. దళం లేకుంటే తామంతా చనిపోయి వుండేవారమని అభిప్రాయపడ్డారు.

## పి.ఎల్.జి.ఎ. వారం సందర్భంగా

2007, డిసెంబర్ 2 పి.ఎల్.జి.ఎ. వారోత్సవాల సందర్భంగా కోరాపుట్ ఏరియాలో ఒక ఆదివాసీ రైతుకూలీ సంఘం కమిటీకి ప్రచార కార్యక్రమం ఇవ్వటం జరిగింది. ఈ కమిటీ ఏడు గ్రామాలలో వారం రోజుల పాటు రోజుకొక గ్రామం చొప్పున ఊరేగింపు చేసి, పి.ఎల్.జి.ఎ. సభలను జరుపాలని పోస్టర్లూ, బ్యానర్లతో ప్రచారం చేసింది.

అలాగే అలమండ, కత్తులపేట సెంటర్స్‌లో పి.ఎల్.జి.ఎ. వారోత్సవాలను విజయవంతం చేయాలని ఒడియా లిపిలో రాసిన కువి బ్యానర్లను, పోస్టర్లను వేశారు.దీనితో పాటు కోరాపుట్ ఏరియా కమిటీ పార్టీ పత్రికా ప్రకటనను కూడా ఇచ్చింది.

డిసెంబర్ 2వ తేదీన దళం ఒక గ్రామంలో సభను నిర్వహించింది. ఈ సభలో వక్తలు డిసెంబర్ 2వ తేదీకి వున్న ప్రాధాన్యతనూ, నేపథ్యాన్ని వివరించారు. ప్రజాసైన్యానికీ, ప్రజల అధికారానికి గల సంబంధాన్ని అర్థం చేయిస్తూ, యుద్ధం ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని, ప్రజలకు రాజ్యాధికారం వస్తుందని, అందుకోసం సైన్యం తప్పనిసరి అవసరమని వివరించారు. ఈ సందర్భంగా ప్రజా సైన్యంలో విస్తృతంగా చేరాలని సభా ముఖంగా పిలుపునిచ్చారు. చివరగా దళం, ప్రజలు పి.ఎల్.జి.ఎ. ప్రతిజ్ఞ చేయడంతో సభ ముగిసింది.

# మల్కన్‌గిరి డివిజన్

## గంజాయి తోటలను ధ్వంసం చేసిన ప్రజలు

ప్రజల్ని మత్తులో ఉంచి ఆ బలహీనతతో వ్యాపారం చేస్తూ సాంఘిక విలువలను మంట కలుపుతూ యావత్ భవిష్యత్‌ను కాలరాచి వేస్తూ గంజాయి వ్యాపారం నడిపిస్తున్నారు ఇక్కడి గంజాయి వ్యాపారులు. వీరికి అన్ని విధాల పోలీసు, ఫారెస్టు, ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్లు సహకరిస్తున్నాయి. చిత్రకొండ, సీలేరు,

డొంకరాయి ప్రాంతాల్లో, సీలేరు నదికి ఇవతల, అవతల రిజర్వాయర్‌కు చుట్టూ వందల ఎకరాల్లో అత్యంత ఖరీదైన శీలావతి రకం గంజాయిని వందల బస్తాలు పండిస్తున్నారు. నాణ్యమైన పంట తీయడానికి కేరళ నుండి నిపుణుల్ని పెట్టుకుంటున్నారు. ఏ వ్యాపార పంటలకు వేయనంత పెద్ద మొత్తంలో ఎరువులు, క్రిమిసంహారక మందులు వేసి మోటార్లు వినియోగించి నీటిని పెడుతూ, లక్షల రూపాయలు ఖర్చు పెట్టి, కోట్ల రూపాయల గంజాయిని పండిస్తున్నారు.

అడవులు నరికి గంజాయి వేయడం ఫారెస్టు వాళ్లకు తెలుసు. శీలావతి గంజాయి పండించి రవాణా చేస్తున్న విషయం ఎక్సైజ్ డిపార్ట్‌మెంటుకు తెలుసు. అన్ని స్థాయిల్లోను రక్షణ కల్పిస్తూ ఇతర ప్రాంతాలకు గంజాయిని తరలిస్తున్న పోలీసులకు గంజాయి వ్యాపారులతో లోతైన సంబంధాలే ఉన్నాయి. ఆ విషయం ఇక్కడ కూలీలకు, రైతాంగానికి తెలిసినదే. పత్రికా విలేఖరులకు కూడా సమాచారం ఉండవచ్చు. అధికారుల అండతో గంజాయి వ్యాపారం నిర్లజ్జగా, పరమ వికృతంగా పరిణమిస్తూ, అరాచక సంస్కృతిని పెంపొందిస్తూ ఈ ప్రాంత ప్రజల బతుకులను ఎడారిమయం చేస్తోంది.

ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి కారణంగా సాగుభూముల్లేక ఉన్న భూమికి సాగునీటి సదుపాయం అందక, పక్కనే సీలేరు నది పారుతున్నా వర్షాధారంగానే పంటలు తీసే పరిస్థితి ఉందిక్కడ. కరువు కాటకాలతో, అర్థాకలితో, అనారోగ్యంతో దరిద్ర జీవితాన్ని గడుపుతున్న ప్రజల్ని, గంజాయి కూలీలుగా మార్చి వేస్తుందీ గంజాయి వ్యాపారం. గంజాయి తెచ్చిన చెడు సంస్కృతి కారణంగా ఆదివాసీ ప్రజల సహజ సంస్కృతి కనుమరుగవుతున్నది. విలువలు దెబ్బతిని పరాయీకరణ చెందుతున్నారు.

ఎ.ఒ.బి. స్పెషల్ జోన్‌లో స్థానికంగా మావోయిస్టు పార్టీ గంజాయి పంట వేస్తున్న వారిని హెచ్చరించడం, నిరుత్సాహపరచడం చేస్తోంది. గంజాయి వలన సామాజికంగా, సాంస్కృతికంగా, ఆర్థికంగా కలుగుతున్న చెడు ప్రభావాన్ని, ప్రబలుతున్న అరాచక సంస్కృతిని, భవిష్యత్‌లో కలిగే నష్టాన్ని వివరిస్తూ, వివిధ రూపాల్లో రైతాంగానికి తెలియపరుస్తోంది. సభలు, సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా అర్థం చేయించి ఆహార పంటలు వేసేలా ప్రోత్సహిస్తోంది. సహకార సంఘాల నిర్మాణాన్ని ఏర్పరిచి ఆర్థికంగా సహకరిస్తూ వారి జీవితాల్లో మార్పుకు కృషి చేస్తోంది.

గంజాయి వేస్తున్న షావుకార్లను గతంనుండి కూడా హెచ్చరిస్తున్నప్పటికీ వాళ్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో 2006 డిసెంబర్‌లో ఒకసారి 100 మంది ప్రజలు గంజాయి క్యాంపు మీద దాడి చేసి, గంజాయి చెట్లను నరికి వేసి, ఈ ప్రాంతం ఖాళీ చేయాలని హెచ్చరించారు. వాళ్లు ఈ సంవత్సరం మరల గంజాయిని వేయడం మానకుండా ఇంకా ఎక్కువ స్థాయిలో మరింత పెట్టుబడితో మరిన్ని క్యాంపులు పెంచారు. దానితోఈ సంవత్సరం ప్రారంభంలో జనవరి 4న ఒకసారి 100 మంది ప్రజలు మూడు క్యాంపులలోని గంజాయి చెట్లు నరికి, ఖాళీ చేసి వెళ్లమని హెచ్చరించారు. కానీ వాళ్లు నిర్లక్ష్యంగా మరల కొత్త మొక్కలు వేశారు. మరల జనవరి 19న 200 మంది ప్రజలు మరో మూడు క్యాంపుల మీద దాడి చేసి చెట్లను నరికి వాళ్లు నిర్మించుకున్న నిర్మాణాలను కూడా కాల్చి వేశారు. మొత్తం 21 మంది కేరళ కూలీలను నాలుగు గంటలు బంధించి, తర్వాత హెచ్చరించి వదిలేశారు. పై చర్యలు ప్రజల్లో మంచి ప్రభావాన్ని వేశాయి. అక్కడ జప్తు చేసిన సామాన్లు, మోటార్లను ప్రజలే కమిటీగా ఏర్పడి సమిష్టిగా పంచుకున్నారు.

సీలేరు షావుకార్లు మణి, సర్వీస్, మాధవరావు, గోవింద్‌లు డొంకరాయి షావుకార్లు అప్పారావు, మధు, సత్తిబాబు మున్నగువారు, చిత్రకొండ షావుకార్లు గంజాయి వ్యాపారంలో కోట్లు సంపాదిస్తున్నారు. గంజాయి వ్యాపారం చేసేవారిని ఇన్‌ఫార్మర్లుగా ఉపయోగించుకొని పోలీసులు పార్టీ మీద దాడులు చేయడానికి ప్రయత్నిస్తున్నారు.

మల్కన్‌గిరి జిల్లాలో కొండల మీద, నదీ తీరం అంతటా గంజాయి సమస్య తీవ్రంగా ఉంటున్నది. దీనికి వ్యతిరేకంగా స్థానిక పార్టీ ప్రజల్ని సంఘటితం చేసి పోరాటం చేస్తోంది.

## ప్రతిఘటన

కలిమెల బ్లాక్‌లోని కొరబు, మరిగట్ట గ్రామాలలో అనుమానస్పదంగా తిరుగుతున్న సి.ఐ.డి పోలీసును జన మిలీషియా పట్టుకొని విచారించి 2008, ఏప్రిల్ 30న చంపివేసింది. ఆ శవాన్ని ఎంవి 70 క్యాంపు దగ్గర రోడ్డుపైన పడవేసారు. ఆ శవాన్ని తీసుకపోవడానికి పోలీసులు వస్తారని భావించిన జన మిలీషియా మైన్లుపెట్టి మాటుగాసింది. సి.ఆర్.పి.ఎఫ్ పోలీసులు ఆ ప్రదేశానికి రాగానే మైన్లు పేల్చగా ఒక పోలీసు గాయపడ్డాడు.

2008, మే 8న మరిగట్టకు పోలీసులు వచ్చారనే సమాచారాన్ని మిలీషియా దళంకు చేరవేసింది. దానితో పోలీసులు వెళ్లే దారిలో మాటుగాసి కూర్చున్నది దళం. ఆ ప్రాంతానికి పోలీసులు రాగానే దళం ఫైరింగ్ చేయగా ఒక పోలీసుకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ దాడి నుండి తప్పించుకున్న పోలీసులు కొద్ది దూరం వెళ్లగానే వాళ్లపై మిలీషియా దాడి చేయగా పోలీసులు తీవ్ర గందరగోళానికి గురయి పారిపోయారు. ఈ దాడిలో పోలీసులకు చెందిన ఒక ఎ.కె 47 మ్యాగ్జిన్ దొరికింది.

## పి.ఎల్.జి.ఎ. వారోత్సవాలు

మల్కన్‌గిరి డివిజన్‌లోని చిన్న టేకుగూడ గ్రామ పరిధిలో 2007, డిసెంబర్ 3న పి.ఎల్.జి.ఎ. సభను నిర్వహించగా 800 మంది ప్రజలు హాజరయ్యారు. ఈ సభలో స్త్రీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పది మంది కామ్రేడ్స్ సభలో ప్రతిజ్ఞ చేసి పి.ఎల్.జి.ఎ.లో చేరారు.

సింగన్‌కుంట గ్రామంలో డిసెంబర్ 6వ తేదీన సభ నిర్వహించగా 700 మంది ప్రజలు హాజరయ్యారు. ఈ డివిజన్ మొత్తంగా పి.ఎల్.జి.ఎ వారోత్సవ సందర్భంగా పోస్టర్లు, కరపత్రాలు, బ్యానర్లతో విస్తృతంగా ప్రచారం చేశారు.

## నిరసన చర్యలు

2007 డిసెంబర్ 8,9 తేదీల్లో ఎస్.ఇ.జడ్‌లకు వ్యతిరేకంగా నిరసన దినాలుగా పాటించాలని పార్టీ పిలుపునివ్వడంతో మల్కన్‌గిరి డివిజన్‌లోని ఎంవి 120లో 200 మంది ప్రజలు రాత్రి 8 గంటలకు కాగడాలు పట్టుకొని నినాదాలిస్తూ వూరేగింపు నిర్వహించారు.

కలిమెల నుండి మల్కన్‌గిరి వెళ్లే రోడ్డును రెండు కిలోమీటర్ల పొడవునా గుంతలు తవ్వి వాహనాలు వెళ్లకుండా చేశారు. మరోచోట రోడ్డుకు అడ్డంగా చెట్లు నరికి వైరు కనిపించేలా మైను పెట్టారు. దాన్ని తొలగించడానికి వచ్చిన ఒరిస్సా స్పెషల్ ఆపరేషనల్ గ్రూపు పోలీసులు దాని దగ్గరకి వెళ్లగానే బూబీట్రాప్ పేలడంతో నలుగురు పోలీసులకు గాయాలయ్యాయి.

## 'భాషా దివస్' సభ

స్పెషల్ జోనల్ కమిటీ పిలుపులో భాగంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21వ తేదీని ఎ.ఒ.బి.ప్రజలు భాషాదివస్ (భాషా దినం)గా జరుపుకుంటారు. మాతృభాష పరిరక్షణ కొరకు బెంగాలీ ప్రజలు చేసిన పోరాట వారసత్వాన్ని కొనసాగించే కృషిలో భాగమిది.

ఈ సందర్భంగా మల్కన్‌గిరి డివిజన్ కలిమెల ఏరియా పెద్దటేకుగూడ, చిన్నటేకుగూడ గ్రామాల నడుమ ఈ సంవత్సరం ఫిబ్రవరి 21న భాషాదివస్ సభ జరిగింది. ఈ సభకు 100 మంది ప్రజలు హాజరయ్యారు. ఈ సభలో మాట్లాడిన వక్తలు అనేక మాతృభాషలపై, ముఖ్యంగా ఆదివాసీ భాషలపై కొనసాగుతున్న ఆధిపత్య, సామ్రాజ్యవాద భాషల దాడి గురించి వివరించారు. ఆదివాసీ భాష, సంస్కృతి రోజు రోజుకూ అంతరించి పోతున్నాయనీ, పోరాటాల ద్వారానే తమ భాషా సంస్కృతులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా కుయి భాషకు లిపిని తయారు చేసిన అమరుడు కామ్రేడ్ దసూరాం మాలెకా కృషిని కొనియాడారు. ఆ లిపిని ప్రభుత్వం గుర్తించి వెలుగులోకి తేవాలని డిమాండ్ చేశారు. అలాగే కోయ భాషకు కూడా లిపిని తయారు చేయాలని డిమాండ్ చేశారు.

పితూరి ఏందన దళం(సాంస్కృతిక దళం) ప్రదర్శించిన సాంస్కృతిక కార్యకలాపాలతో, భాషా, సంస్కృతులపై సాగిన ఆటపాటలతో పండువెన్నెల్లో రాత్రి 9 గంటలనుంచీ 12 గంటల వరకూ ఈ సభ ఉత్తేజకరంగానూ, ఆహ్లాదకరంగానూ సాగింది.

## ఈస్ట్ డివిజన్

## వాకపల్లి ఆదివాసీ మహిళలపై గ్రేహౌండ్స్ బలగాల అత్యాచారాలకు, ఏరియాలో అరెస్టులకు నిరసనగా ప్రజాందోళన

కూంబింగ్ నిర్వహిస్తున్న గ్రేహౌండ్స్ పోలీసులు వాకపల్లిలో 11 మంది మహిళలపై చేసిన అత్యాచారానికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా ఆందోళన కొనసాగింది. అందులో భాగంగా గాలికొండ ఏరియాలో వాకపల్లి బాధితుల సంఘీభావ కమిటీ నేతృత్వంలో ఏరియా వ్యాప్తంగా మహిళలూ, పురుషులు విస్తృతంగా ప్రచారం చేశారు. 2007 సెప్టెంబర్‌లో పెదవలసలో వెయ్యి మంది, కొయ్యూరులో రెండు వేల మంది, గూడెంలో అయిదు వందల మందితో ఊరేగింపులూ బహిరంగ సభలు జరిపారు. స్థానిక ఎం.ఆర్.ఒ.లకు మెమోరాండం ఇచ్చారు.

గాలికొండ ఏరియాలో ప్రతీ సంతలో అనుమానం వచ్చిన

వారిని తీసుకెళ్లి చిత్రహింసలకు గురిచేసి అక్రమ కేసులు పెట్టడం సర్వసాధారణంగా మారిపోయింది. ప్రజలు సంతలకు వెళ్లాలంటేనే భయపడే స్థితి దాపురించింది. 2007 సెప్టెంబర్‌లో అన్నవరం గ్రామానికి చెందిన సుబ్బారావు అనే రైతును గూడెం సంతలో పట్టుకొని స్టేషన్‌లో పెట్టి చిత్రహింసలకు గురిచేస్తే ఆ గ్రామస్తులూ చుట్టు పక్కల గ్రామాల ప్రజలు వంద మంది పోలీస్ స్టేషన్, ఎం.ఆర్.ఒ. ఆఫీస్‌ల ముందు ధర్నా చేసి విడిపించుకున్నారు. పెదపాడు గ్రామ పరిసరాలలో కూంబింగ్ బ్యాచీలపై 2007, అక్టోబర్ 31నాడు పి.ఎల్.జి.ఎ. మైన్స్ పేల్చగా స్వల్పగాయాలతో బయటపడిన పోలీసులు, ఆ గ్రామస్తులపై దాడి చేసి గ్రామంలో ఉన్న యువకులను స్టేషన్‌కు తీసుకుపోయారు. చుట్టు పక్కల గ్రామ ప్రజలు 150 మంది వరకూ గూడెం స్టేషన్ ముందు ధర్నా చేసి విడిపించుకున్నారు. అదే గ్రామంలో 2008, జనవరి 25నాడు ఉదయాన్నే దాడి చేసి అయిదుగురిని తీసుకుపోయారు. దీన్ని వ్యతిరేకిస్తూ గ్రామ మహిళలు వృద్ధులతో పాటు వంద మందికి పైగా వెళ్లి ధర్నా చేశారు. 2007 డిసెంబర్‌లో వాడమామిడి వద్ద పి.ఎల్.జి.ఎ. మైన్స్‌తో గ్రేహౌండ్స్‌పై దాడి చేస్తే ఆ పరిసరాలలో ఉన్న మహిళలను స్టేషన్‌కు తీసుకుపోయి రాయడానికి వీలులేని దుర్భాషలాడారు. వాడమామిడి గ్రామానికి చెందిన 50 మంది ప్రజలు వెళ్లి ధర్నా చేయడంతో వారిని మూడురోజుల తర్వాత వదిలిపెట్టారు.

కొయ్యూరు మండలంలో చీడిపాలెం పంచాయితీ రేవులకోట, ఈదులబంద, గొందికోట, ఎండకోట, కాకులమామిడి, నక్కలమెట్ట గ్రామాలపైన నిరంతరం దాడులు చేస్తూ యువకులను అరెస్టులు చేస్తూ లొంగిపొమ్మని ఒత్తిడి చేస్తున్నారు. మండల కేంద్రానికి సరైన ప్రయాణ సాధనాలు లేకపోయినా 2007, నవంబర్15న

## కన్నవరం ఎన్‌కౌంటర్ పచ్చి బూటకం

విశాఖ జిల్లాలో కన్నవరం గ్రామం వద్ద డిసెంబర్ 5వ తేదీన జరిగిన ఎన్‌కౌంటర్లో ముగ్గురు మావోయిస్టులు చనిపోయారని పోలీసులు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ పోలీసులు నిత్యమూ చెప్పే పచ్చి అబద్ధాల కట్టు కథల్లో ఇదీ ఒకటి.

వరి చేను మధ్యనుండి కాలువవైపు పరుగెడుతున్న ప్రజలపై గ్రేహౌండ్స్ పోలీసులు విచక్షణా రహితంగా కాల్పులు జరపడంతో ఎం.నాగేశ్వర రావు, ఎం. గోపాల్ రావు, ముసిం బంగారయ్యలు నేలకొరిగారు. అభం శుభం తెలియని ఆరేళ్ల ఆదివాసీ బాలిక బుల్లెట్ గాయాలకు విలవిలలాడింది. ఆ పాప పేరు సుక్కి. ఎడమతొడలో దూసుకు పోయిన బుల్లెట్ గాయం ఎలా అయ్యింది అనేది అర్థం కాకుండా వుంది. ఆ పాప అక్కడ పక్కనున్న రాజ్మా చిక్కుళ్ళ చేలో వుంది, తొడలోని తూటా తీసి పరిశీలిస్తే అసలు విషయం బయట పడుతుంది.

ఈ సంఘటనలో ప్రజలు భయ విహ్వలులై పరిగెత్తడంతో వాళ్ల చెప్పులు, బట్టలు, సామాన్లు పొలం అంతా వెదజల్లినట్టు పడ్డాయి. మా బిడ్డలను చంపి మావోయిస్టులంటున్నారని స్థానిక ప్రజలు పోలీసులపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

ఈ మధ్యకాలంలో ఈస్ట్ డివిజన్‌పై నిర్బంధం విరుచుకుపడింది. 2007 సంవత్సరంలో పోలీసులు విశాఖ జిల్లాలో 105 మంది ప్రజలనూ, మావోయిస్టు సానుభూతి పరులను అరెస్టు చేసి, చిత్రహింసలు పెట్టి, తప్పుడు కేసులతో జైల్లో పెట్టారు. చింతపల్లి, పాడేరు,కొయ్యూరు, నర్సీపట్నం...ఇలా విశాఖ ఏజెన్సీ అంతా అరెస్టులు బాగా పెరిగాయి. ఒక్క జూలై నెలలోనే 29 మందిని అరెస్టు చేశారు. ఆగస్టులో 31మందిని అరెస్టు చేశారు. నవంబర్, డిసెంబర్‌లలో 28 మందిని అరెస్టు చేశారు. డిసెంబర్ 9న రూరల్ ఎస్పీ అకున్ సభర్వాల్ పత్రికలతో మాట్లాడుతూ మావోయిస్టులకు సహకరిస్తే అరెస్టు చేస్తామని బహిరంగంగా ప్రకటించాడు. ప్రజల్ని హెచ్చరించాడు. అప్పటికే డిసెంబర్ 5న అరెస్టు కాదు 'ఎన్‌కౌంటరే' నడిపాడు.

ఈ ఎన్‌కౌంటర్ ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని కల్గించింది. ప్రజలు స్పాంటేనియస్‌గా కదిలారు. ఆందోళన తీవ్ర రూపం దాల్చింది. ప్రభుత్వ ఆస్తులు విధ్వంసమయ్యాయి. పి.ఎల్.జి.ఎ. వారోత్సవాలు అనుకున్న విధంగా జరుగక పోయినా, ఈ నిరసనలు మిలిటెన్సీతో విజయవంతం అయ్యాయి. డిసెంబర్ 28న పార్టీ జిల్లా బంద్‌కు పిలుపిస్తే, గతంలో వాకపల్లి సందర్భంగా విజయవంతం అయినట్లే ఏజెన్సీ అంతటా బంద్ జరిగింది. 'బ్యాక్లాష్' తప్పుకుపోవడానికి వాకపల్లిలో అత్యాచారం, అమిడేలులో ఎన్‌కౌంటర్, జిల్లాలో 100 పైగా అరెస్టులు చేసిన పోలీసులు కన్నవరంలో ప్రజలను నిలువునా కాల్చి చిన్నపిల్లను గాయపర్చి ప్రజలను భయపెట్టాలనుకున్నారు. కానీ ఆ లక్ష్యం నెరవేరలేదు. ప్రజలు మరింత సంఘటితమయ్యారు.

రెండు రోజులు నడిచి 250 మంది ప్రజలు వెళ్లి ఈ నిర్బంధానికి నిరసనగా ధర్నా చేశారు.

వాకపల్లి బాధితుల సంఘీభావ కమిటీ నాయకురాలు కన్నవరం గ్రామానికి చెందిన లక్ష్మిని కొయ్యూరులో పట్టుకొని అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేశారు. ఈమె గ్రామంలో సాధారణ మహిళ. అన్యాయాన్ని ఎదిరించే స్వభావం. మధ్యాహ్న భోజన పథకంలో వంట మనిషి. ఆ డబ్బుల కోసం బ్యాంకుకు వెళ్తుండగా హోం గార్డ్‌లు ఇచ్చిన సమాచారంతో అరెస్టు చేశారు. అజ్ఞాత దళ నాయకురాలుగా చిత్రీకరించి ఈమెపై 30కి పైగా కేసులు పెట్టారు. పోలీసులు చేసిన అత్యాచారాలు ప్రశ్నించడం, పోలీసుల ముందే ధైర్యంగా మాట్లాడడం ఈమె చేసిన తప్పు. ఈమెనే కాకుండా వాకపల్లి బాధితుల సంఘీభావ కమిటీకి చెందిన ఇతర నాయకులను కూడా అరెస్టులు చేయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

అంతే గాక ఏరియాలో వివిధ పనులపై వెళ్తున్న వారిని పదుల సంఖ్యలో అరెస్టులు చేశారు. లక్ష్మికి బెయిల్ కోసం వెళ్లిన అదే గ్రామానికి(కన్నవరం) చెందిన పెద్దరంగారావును 2008 జనవరిలో కొయ్యూరులో పట్టుకొని అతని దగ్గర మైన్స్ దొరికినట్లు అక్రమ కేసులు పెట్టారు. భుదరాళ పంచాయితీకి చెందిన కొత్తవీధి గ్రామానికి చెందిన సాయి, సుబ్బారావులు ధాన్యాన్ని మిల్లులో పట్టించడానికి వెళ్లినపుడు అరెస్టు చేసి బెదిరించి సరండరైనట్లు ప్రకటించారు. గూడెం మండలం పెద్దపాడు చీపురు గొంది గ్రామాలకు చెందిన ముగ్గురు వ్యక్తులను ఆర్.వి.నగర్ సంతలో పట్టుకొని బెదిరించి దళ సభ్యులుగా ప్రకటించి సరెండర్ చూపించారు. సరెండర్ చేయించినందుకు గాను అధికారులు ఇచ్చే నజరానాలకు ఆశపడి హోంగార్డులు సంతలకు వచ్చే యువతీ యువకులను నక్సలైట్లుగా చిత్రీకరించి స్టేషన్లకు తీసుకుపోయి వారి చేత సరెండర్ ప్రకటనలు ఇప్పిస్తున్నారు. ఈ తీవ్ర నిర్బంధానికి వ్యతిరేకంగా ప్రజలు విరివిగా ఆందోళనలు చేస్తున్నారు.

## కాఫీ ప్లాంటేషన్ ఆక్రమణ

2007 ఆగస్టులో ఈస్ట్ డివిజన్‌లోని గూడెం మండలం మర్రిపాకల ఎస్టేట్ పరిధిలో వున్న 500 ఎకరాల కాఫీ ప్లాంటేషన్ ఆక్రమించుకోవడానికి ప్రజలు సిద్ధమయ్యారు. గ్రామ గ్రామాన కమిటీలు పెట్టుకొన్నారు. ఆగస్టు 15న 300 మంది ప్రజలు సమావేశమై బూటకపు స్వాతంత్ర్య దినాన్ని నిరసన దినంగా పాటించి, కాఫీ తోటల ఆక్రమణకై తోటలలో ఎర్రజెండాలు పాతారు. గ్రామాల వారిగా సరిహద్దులు నిర్ణయించుకున్నారు. కాఫీ ప్లాంటేషన్ ఆక్రమణకు సిద్ధపడిన గ్రామాల వాళ్లను పోలీసులు అరెస్టులు, ఎన్‌కౌంటర్లు చేస్తామని బెదిరించినా ప్రజలు లెక్కచేయకుండా కాఫీ తోటల ఆక్రమణకు ఐక్యంగా సిద్ధమవుతున్నారు.

## ప్రచారం

గిరిజన బెటాలియన్ ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఈస్ట్ డివిజన్‌లోని కోరుకొండ ఏరియాలో 250 కరపత్రాలు, 50 పోస్టర్లతో, పత్రికా ప్రకటనలతో ప్రచారం చేశారు.

విశాఖ జిల్లా ఎస్.పి. జి.జె. మురళి అవినీతి, అక్రమాలకు వ్యతిరేకంగా తెలుగులో 100, ఒడియాలో 50 పోస్టర్లు వేసి ప్రచారం చేశారు.

2007 జూన్ 25, 26 తేదీల్లో 'ఆర్థిక దిగ్బంధనం'ను జరపాలనే కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా 500 కరపత్రాలు, 200 పోస్టర్లను పంచారు. ఇందులో భాగంగానే పి.ఎల్.జి.ఎ. దార్లవాడ రైల్వేస్టేషన్ రికార్డులను ధ్వంసం చేసింది. గూడ్సు రైలు ఇంజన్‌ను పేల్చివేసింది.

## బాక్సైట్ వెలికితీతకు వ్యతిరేకంగా

ఎ.ఓ.బి. స్పెషల్ జోనల్ కమిటీ 2007, మే 21న బంద్‌కు పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా కోరుకొండ ఏరియాలో 500 కరపత్రాలు, 100 పోస్టర్లతో ప్రచారం చేశారు. జర్రెలమెండిగడ్డ పంచాయితీలోని వివిధ గ్రామాలల్లో ఆరు చోట్ల సభలు నిర్వహించగా ఈ సభలకు 200 మంది వరకు ప్రజలు హాజరయ్యారు.

దీనితో పాటు చింతపల్లి, జెర్రెల, జి.మాడుగుల, సీలేరు రహదారులపై అడ్డంగా చెట్లు నరికివేసి వాహనాలను స్థంబింప చేశారు. వివిధ మండల, గ్రామ కేంద్రాలల్లో పోస్టర్లను అతికించారు. ఈస్ట్ డివిజన్ వ్యాప్తంగా బంద్ విజయవంతంగా జరిగింది.

దీనిలో భాగంగానే 2007, జూలై రెండవ వారంలో చింతపల్లి పట్టణంలో ఒకేసారి నాలుగు టార్గెట్ల (విద్యుత్ సబ్ స్టేషన్, ఐ.బి. గెస్ట్ హౌస్, రెండు టి.వి. రిలే కేంద్రాల)ను దాదాపు

70మంది పి.ఎల్.జి.ఎ. సభ్యులు ధ్వంసం చేశారు. మొత్తం రెండువందల మంది సి.ఆర్.పి.ఎఫ్., ఎ.పి.ఎస్.పి. బలగాలు ఉన్న పోలీస్ స్టేషన్‌కు సమీపంలోనే ఈ చర్యలు జరిగాయి. అలాగే బాక్సైట్ వెలికితీతను సమర్థిస్తున్న, కాంగ్రెస్ పార్టీ నాయకుడు; ఎస్సీ,ఎస్టీ సెల్ కన్వీనర్; మాజీ ఎమ్మెల్యే అయిన పసుపులేటి బాలరాజ్ ఇల్లును దగ్ధం చేశారు. పట్టణంలో గుమికూడిన ప్రజల మధ్య సభ నిర్వహించి, పోస్టర్లు, బ్యానర్లు వేశారు. ఈ సభలో బాక్సైట్ వెలికితీతకు వ్యతిరేకంగా ప్రజలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగానే సి.సి.ఎం. కామ్రేడ్ ప్రసాద్, ఎన్.టి.ఎస్.జడ్.సి.ఎం. కామ్రేడ్ సోమన్నల బూటకపు ఎన్‌కౌంటర్‌కు నిరసనగా పోస్టర్లు, బ్యానర్లు కట్టారు.

ఈ చర్యలు మొత్తం డివిజన్ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజల్లో ఉత్సాహాన్నిచ్చి బాక్సైట్ వెలికితీతకు వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టడానికి తోడ్పడింది. కాగా, అధికార పార్టీ నాయకుల్లో కలవరం సృష్టించింది. వారికి ఇష్టం లేకపోయినా ప్రజల ఒత్తిడి మేరకు బాక్సైట్ వ్యతిరేకంగా వందల సమావేశాల్లో తీర్మానాలు చేశారు, పత్రికా ప్రకటనలూ ఇచ్చారు.

## సంక్షేమ కార్యక్రమాలు

ఈస్ట్ డివిజన్ లోని కోరుకొండ ఏరియాలో రెండు గ్రామాల్లో మూడు చెక్ డ్యాంలను ప్రజల భాగస్వామ్యంతో నిర్మాణం చేశారు. మరో గ్రామంలో సాగునీటి కాలువ పనులు చేశారు. 400 కిలోల వరి విత్తనాలు, 700 మామిడి మొక్కలు, ఇంటి పైకప్పుకై 14 వేల పెంకులను పంపిణీ చేశారు. మరి కొన్ని చోట్ల రెండు బోట్లను, మూడు వలలను పంపిణీ చేశారు. ఈ ఏరియా మొత్తంగా ప్రజలకు వైద్య సేవలు అందించారు.

---

*(40వ పేజీ తరువాయి...............)*

ఆశ్రయిస్తున్నారు. అఖిల భారత స్థాయిలో, బడికి వెళ్ళే వయసు పిల్లల్లో కేవలం మూడు శాతం మంది మాత్రమే మదరసాలలో నమోదై వున్నారు. ప్రధాన స్రవంతి పాఠశాలలకు తమ పిల్లల్ని పంపటానికి ముస్లింలకు విముఖత లేదు. ఇతరుల వలె, మధ్యతరగతి ముస్లింలు ఎక్కువ మంది తమ పిల్లల్ని ప్రధాన స్రవంతి పాఠశాలలకు పంపించటానికి ప్రాధాన్యతనిస్తారు. కానీ, పంపటానికి ఇష్టం వుండీ, చదివించగలిగే స్తోమత వున్నప్పటికీ ఒకటి, రెండు కారణాల వల్ల ఇటువంటి మంచి పాఠశాలలకు పంపడానికి అందరూ సిద్ధపడటంలేదు. కొందరు తమ పిల్లల్ని పంపగలుగుతున్నప్పటికీ వారికి తక్కువ చేసి చూడటం, వివక్ష లాంటి వాతావరణం ఎదురవుతున్నది.

విద్యాస్థాయి తక్కువగా వుండటానికి ప్రధానకారణం ముస్లిం నివాస ప్రాంతాల్లో ప్రాథమిక పాఠశాలలు లేకపోవటం. పశ్చిమబెంగాల్, బీహార్, ఉత్తరప్రదేశ్‌లలో ముస్లింలు ఎక్కువగా నివసించే వెయ్యికి పైగా గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలలు లేవు. ముస్లిం జనాభా తక్కువున్న గ్రామాల్లో ఈ పరిస్థితి మరీ ఘోరం.

ముస్లింల విద్యా అవకాశాలలోని ఈ తేడాల వల్ల 1970ల నుంచి పట్టణ, గ్రామీణ ప్రాంతాల రెండింటిలోనూ గ్రాడ్యుయేటు పట్టా పొందే వారి సంఖ్యలో ముస్లింలకు ఇతరులకు మధ్య తేడా పెరిగిపోతున్నది.

ఉన్నత విద్యలో ముస్లింలకు ఇతరులకు మధ్య ఈ తేడా మరింత ఎక్కువగా వుంది. పంచవర్ష ప్రణాళికల ప్రారంభ దశలో ఉన్నత విద్యలో పట్టా సంపాదించటంలో ఎస్.సి, ఎస్.టిలకంటే ముస్లింలు ఎక్కువగా వున్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి మారి ఎస్.సి, ఎస్.టిలు ముస్లింలను అధిగమించారు. ఉన్నత శ్రేణి కళాశాలల్లో ముస్లింలు గ్రాడ్యుయేట్ కంటే కింది స్థాయిలో విద్యార్థుల్లో 25 మందిలో ఒకరూ, పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థుల్లో 50 మందిలో ఒకరు మాత్రమే వున్నారు.

ఉద్యోగావకాశాల కొరత వల్ల కూడా ముస్లింల విద్యాస్థాయి పాక్షికంగా తక్కువగా వుంది. సమాజంలోని మతాల్లో పేద, పేదవారు కాని వారిలోనూ గ్రాడ్యుయేట్ పట్టా పుచ్చుకున్న నిరుద్యోగులు ముస్లింలలో ఎక్కువగా వున్న విషయం ఈ రిపోర్టులో మనకు స్పష్టంగా కన్పిస్తుంది. దీనివల్ల ముస్లింలు ఉద్యోగానికి విద్యను అవసరంగా చూడకపోవటం మరింత ఎక్కువగా జరుగుతున్నది. ఆ విధంగా విద్య ద్వారా సంపాదన తక్కువ వుండటం వల్ల కూడా ముస్లింలు విద్యా వ్యవస్థకు దూరం అవుతున్నారు.

## ఉపాధి అవకాశాలు

ఇతర మతాల్లోకంటే ముస్లింలలో కార్మికుల జనాభా నిష్పత్తి తక్కువ. ఇది గ్రామీణ ప్రాంతాల్లో మరింత తక్కువ. పట్టణ, గ్రామీణ ప్రాంతాలు రెండింటిలోనూ ముస్లిం మహిళల వేతనాలు

మరీ ఘోరం. ముస్లిం మహిళలకు తక్కువ వేతనాలు యివ్వటం పట్టణాల్లో మనకు చాలా కన్పిస్తుంది.

వృత్తిపరమైన, సాంకేతికపరమైన, గుమస్తా, మేనేజర్ తరహా పనుల్లో ముస్లింల జనాభా తక్కువ. ముస్లిం జనాభాతో పోల్చి చూసినపుడు, కొంతవరకు సామాజిక భద్రత, హోదా, అధికారాన్ని కల్పించే ప్రభుత్వ, ప్రయివేటు రంగ ఉద్యోగాల్లో వారి సంఖ్య చాలా తక్కువ. స్వయం ఉపాధి కార్యకలాపాల్లో ముస్లింలు ఎక్కువగా కేంద్రీకృతమై వుండటం మనకు కన్పిస్తుంది. ముస్లిం కార్మికుల్లో సగానికి పైగా కుటీర పరిశ్రమల్లో పని చేస్తున్నారు. పొగాకు, జౌళి ఉత్పత్తులు; హోల్‌సేల్, రిటైల్ వ్యాపారం; మోటారు వాహనాల అమ్మకం, మరమ్మత్తు, నిర్వహణ; ఎలక్ట్రికల్ యంత్రాలు, పరికరాల తయారీ తదితర కుటీర పరిశ్రమల్లో ఎక్కువగా కేంద్రీకృతమై వున్నారు. మొత్తం మీద వుత్పత్తి సంబంధిత కార్యకలాపాల్లో, రవాణా వాహనాల నిర్వహణలో ఇతరులకంటే ముస్లింలు ఎక్కువగా కన్పిస్తారు. ఇటువంటి వృత్తుల్లో పనిచేసే కార్మికులు 21 శాతం వుండగా, ముస్లింలు 34 శాతం వరకు వున్నారు. అమ్మకం సంబంధిత పనుల్లో ముస్లింల ప్రాతినిధ్యం ఇతరులకంటే చాలా ఎక్కువగా వుంది. ప్రత్యేకించి పట్టణ ప్రాంతాల్లో వృత్తిపరమైన, సాంకేతికపరమైన, గుమస్తా, మేనేజర్ తరహా పనుల్లో ముస్లింల ప్రాతినిధ్యం సాపేక్షికంగా తక్కువ.

ప్రస్తుత ప్రపంచీకరణ విధానాల కింద, గత రెండు దశాబ్దాలుగా లాంఛనప్రాయ (సాంప్రదాయ) రంగాల్లో ఉపాధి క్రమంగా, ఒక పద్ధతి ప్రకారం కుంచించుకు పోతున్నది. ఇక అనిశ్చిత రంగంలో నిరాదరణకు, వంచనకు గురైన ప్రజా సమూహాలకు చెందిన కార్మికుల స్వయం ఉపాధి, రోజువారీ, దినవేతన కార్మికులు కంటే ఎక్కువగా ఈ ఉపాధి కొరతను ఎదుర్కొంటున్నారు. సాంప్రదాయ ( చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, రైల్వే లాంటి ప్రభుత్వ రంగం) అసాంప్రదాయ రంగాలు రెండింటిలోనూ నియమిత (రెగ్యులర్) కార్మికులు పీస్‌రేటు (చిల్లర ధర) పద్ధతిన

# విజ్ఞప్తి

ప్రియమైన కామ్రేడ్స్,

'క్రాంతి'కి పంపుతున్న అమరవీరుల చరిత్రలు చాలా అసమగ్రంగా ఉంటున్నాయి. కనుక మీరు అమరవీరుల చరిత్రలు రాసేటప్పుడు కింది అంశాలు దృష్టిలో పెట్టుకోగలరు.

అమరుల సొంత పేరు, పార్టీ పేరు; వయసు; జిల్లా, గ్రామం; గ్రామ, ప్రాంత రాజకీయ నేపథ్యం; కుటుంబ ఆర్థిక, రాజకీయ, సామాజిక నేపథ్యం; చదువు, వృత్తి; పార్టీకి పరిచయమైన, రిక్రూట్ అయిన సంవత్సరం, రిక్రూట్ అయిన రంగం; ఉద్యమంలోకి రావడానికి దోహదం చేసిన నేపథ్యం; పార్టీ సభ్యత్వం పొందిన సంవత్సరం; ఏయే సంవత్సరం, ఏయే దళాల్లో, ప్రాంతంలో, బాధ్యతల్లో, స్థాయిల్లో పని చేసినది; పోరాటాలూ, ప్రతిఘటన, ఎన్‌కౌంటర్లలో నిర్వహించిన పాత్ర; రాజకీయ రంగంలో కృషి; అధ్యయనం, బోధన వంటి అంశాల్లో వున్న సామర్థ్యాలు; కళా, సాహితీ, టెక్నికల్ వంటి రంగాల్లో అభిరుచీ, కృషి; వ్యక్తిగత జీవితం, స్వభావం; అమరత్వపు తేదీ, నెల, సంవత్సరం; అమరత్వపు ఘటన వివరాలు వంటి అంశాలు వచ్చే విధంగా క్లుప్తంగా రాయగలరు.

అమరుల చరిత్రతో పాటు ఫోటో (వుంటే) తప్పక జత చేయండి. ఫోటో వెనుక పేరు రాయాలి.

**గమనిక:** ఈ విజ్ఞప్తిని ఎల్లప్పుడూ మీ వద్ద భద్రపరుచుకోగలరు.

ఉపాధి పొందారు. వారికెలాంటి భద్రతలేదు. అలాంటి శాశ్వత కార్మికుల్లో ముస్లింలు చాలా దుర్భల స్థితిలో వున్నారు. ఎటువంటి రాతపూర్వక ఒప్పందం లేకుండా పనిచేసే శాశ్వత కార్మికుల్లో ఎస్.సి/ఎస్.టి, ఒ.బిసిలు 63 శాతం కాగా, ముస్లింలు 73 శాతం కంటే ఎక్కువగా వున్నారు.

వీరిలో చాలా మంది ఎటువంటి సామాజిక ప్రయోజనాలకు అర్హులు కానివారే. అతికొద్ది మంది మాత్రమే ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్, ఆరోగ్య పరిరక్షణ మొదలైన ప్రయోజనాలు పొందుతున్నారు. వారి సంపాదన చాలా తక్కువ. హిందూ ముస్లింల మధ్య సంపాదనలో తేడా ప్రభుత్వ రంగంలో కంటే ప్రైవేటు రంగంలో ఎక్కువ. నియమిత కార్మికుల ఉద్యోగ పరిస్థితులు (ఒప్పంద కాలం, సామాజిక భద్రతా ప్రయోజనాలు తదితరాల లాంటివి) కూడా ఇతర మతాల వారికంటే అధమంగా వున్నాయి. అంతేకాక వీరి పనికి సంబంధించిన నిబంధనలు కూడా చాలా అభద్రతా, దౌర్బల్య స్థితిలో వుండటం కన్పిస్తుంది.

అంతేగాక, వీధి వ్యాపారాలు, చిన్న వ్యాపారాలు, ఔత్సాహిక వ్యాపారాల వంటి స్వయం ఉపాధి రంగంలోని ముస్లింల పరిస్థితి మతపరంగా పట్టణ ప్రాంతాల్లో జరిగే ఘర్షణలు, హింస కారణంగా విధ్వంసానికి, నష్టానికి గురయ్యే అవకాశం ఎక్కువ. అధికారంలో తక్కువ ప్రాతినిధ్యం, పేదరికం వల్ల నిరంతర మత ఘర్షణల పరిస్థితుల్లో సాధారణంగానే నిర్వాసితులు కావటం, భౌతిక, ఆర్థిక దాడులకు గురయ్యే అవకాశం ఎక్కువ.

ప్రత్యేకించి ప్రభుత్వరంగ లేదా పెద్ద ప్రభుత్వరంగ, ప్రయివేటురంగ పరిశ్రమల్లో నియమితవేతన ఉద్యోగాల్లో ఇతర మతాలవారికంటే ముస్లింల ప్రాతినిధ్యం తక్కువ. ప్రభుత్వ వుద్యోగాల్లో పరిస్థితి మరింత ఘోరంగా వుంది. ముస్లింలు ఐ.ఎ.ఎస్ ఉద్యోగాల్లో 3 శాతం, ఐ.ఎఫ్.ఎస్‌లో 1.8 శాతం, ఐ.పి.ఎస్‌లో 4.5 శాతం మాత్రమే వున్నారు. రైల్వే శాఖలో వున్న 4.5 శాతం కూడా కిందిస్థాయి ఉద్యోగాల్లోనే వున్నారు. తపాలా, బ్యాంకులు వంటి సేవారంగాల్లో ముస్లింల ప్రాతినిధ్యం

# విజ్ఞప్తి

ప్రియమైన కామ్రేడ్స్,

'క్రాంతి'కి పంపుతున్న పోరాట/ప్రతిఘటన/ఆందోళన/సభలూ-సమావేశాల నివేదికలు చాలా అసమగ్రంగా ఉంటున్నాయి. కనుక ఒక్కోసారి అవి ప్రచురణ సాధ్యం కావడం లేదు.

కనుక నివేదికలలో పోరాటం/ప్రతిఘటన/ఆందోళన/సభలూ-సమావేశాలు జరిగిన తేదీ, నెల, సంవత్సరం; జిల్లా, గ్రామాల పేర్లు; ఏ దళ ఆధ్వర్యంలో జరిగినదీ రాయాలి (దళ, ప్రాంతాల పేర్లు పొడి అక్షరాల్లో రాయవద్దు). ఈ పోరాటాల సందర్భంగా చేపట్టిన కరపత్రాలూ, పోస్టర్లూ, పత్రికా ప్రకటనలు వంటి ప్రచార రూపాలను కూడా పేర్కొనాలి. వీటిల్లో పాల్గొన్న ప్రజల సంఖ్యనూ, వారిలోనూ మహిళల సంఖ్యను ప్రత్యేకంగా పేర్కొనాలి. ప్రజల పాత్రను నిర్దిష్టంగా పేర్కొనాలి. ప్రజా వ్యతిరేకులపై భౌతిక చర్యలు తీసుకున్న నివేదికలు రాస్తున్నప్పుడు, ఆ చర్యలకంటే ముందు వారిపై చేసిన హెచ్చరికల వంటి పోరాట రూపాలను పేర్కొనాలి. వీటిలోనూ ప్రజల పాత్రను పేర్కొనాలి.

నివేదికలతో పాటు ఫోటోలు (వుంటే) తప్పక జత చేయగలరు. ఫోటో వెనుక వివరాలు రాయగలరు.

**గమనిక:** ఈ విజ్ఞప్తిని ఎల్లప్పుడూ మీ వద్ద భద్రపరుచుకోగలరు.

చాలా అథమంగా వుంది. ప్రభుత్వ ఉద్యోగాల్లో వారి ప్రాతినిధ్యం వ్యతిరేక ధోరణిని చూపిస్తున్నది. ఉదాహరణకు 1960లో ఐ.ఎ.ఎస్‌లో, ఐ.ఎఫ్.ఎస్ అధికారుల్లో ముస్లింలు వరుసగా 4.5 శాతం, 4.04 శాతం వుండగా, 2006లో అది వరుసగా 3 శాతం, 4 శాతాలకు తగ్గిపోయింది.

వివిధ రాష్ట్రాల్లో ఈ తేడా చాలా తక్కువగా వుంది. ప్రభుత్వ ఉద్యోగాల్లో ముస్లింలు ఎక్కువగా వున్న రాష్ట్రం అస్సాం (11.2 శాతం). కానీ రాష్ట్ర జనాభాలోని ముస్లింల వాటా (30.9శాతం)తో పోల్చుకుంటే ఇది చాలా తక్కువ. మెరుగైన ప్రాతినిధ్యం వున్న ఇతర రాష్ట్రాలు: కర్నాటక (జనాభాలో 12.2 శాతం వాటాకు ఉద్యోగాల్లో వాటా 8.5 శాతం), గుజరాత్ (9.1 శాతం జనాభాలో వాటాకు ఉద్యోగాల్లో వాటా 5.4 శాతం), తమిళనాడు (5.6 శాతం జనాభాలో వాటాకుగాను వుద్యోగాల్లో వాటా 3.2 శాతం).

వామపక్షపాలిత రాష్ట్రాలైన పశ్చిమబెంగాల్, కేరళలో ముస్లింల ప్రాతినిధ్యం మరీ తక్కువగా వుంది. పశ్చిమ బెంగాల్‌లో 25 శాతం జనాభాలో వాటాకుగాను, ఉద్యోగాల్లో వాటా 4.2 శాతం మాత్రమే. కేరళలో ముస్లింలు జనాభాలో 20 శాతం పైగా వుండగా, ఉద్యోగాల్లో వాటా 10.4 శాతం మాత్రమే. అన్ని రాష్ట్రాల్లో కూడా జనాభాలో ముస్లింల వాటాకంటే, ఉద్యోగాల్లో ముస్లింల వాటా తక్కువగానే కన్పిస్తుంది.

రక్షణ, భద్రత సంబంధిత కార్యకలాపాల్లో ముస్లింల ప్రాతినిధ్యం చాలా తక్కువగా వుండటం ఆందోళన కలిగించే వాస్తవం. ప్రస్తుత వ్యవస్థలో జీవితానికి సంబంధించిన శ్రేయస్సు, భద్రతా అనే భావన, ఆ మతం లేదా కులానికి గల ఆస్తులు అనే వాటితో సంబంధం కలిగి వుండటం ఇందుకు కారణం. గూఢచార, ఆర్.ఎ.డబ్ల్యు(రా) విభాగాల్లో ముస్లింల ప్రాతినిధ్యం శూన్యం. కేంద్ర స్థాయిలో ప్రభుత్వ పాలన, భద్రతా కార్యకలాపాల్లో హిందూ అగ్రకులాల వాటా 42 శాతం కాగా, ముస్లింల వాటా 6 శాతం మాత్రమే. ఇది రాష్ట్ర స్థాయిలో ఎక్కువలో ఎక్కువ 7 శాతం మాత్రమే. కేవలం 4 శాతం ముస్లింలు మాత్రమే రక్షణ సంబంధిత కార్యకలాపాల్లో పని చేస్తున్నారు. ముస్లింలకు వ్యతిరేకంగా పోలీసులు అనేకసార్లు పక్షపాత వైఖరిని అవలంభించారని 1992-93 నాటి ముంబాయి కొట్లాటలపై శ్రీకృష్ణ కమీషన్ రిపోర్టుతో సహా అనేక రిపోర్టులు చెపుతున్నాయి. పోలీసు వ్యవస్థను మత రహితంగా తయారు చేయడానికి మైనారిటీ వర్గాల నుండి మరింత ఎక్కువ మందిని రిక్రూట్ చేసుకోవటంలో ప్రత్యేక కృషి ఎంతైనా అవసరం.

## మౌలిక వసతులు (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్), ప్రభుత్వ సేవలు

సచార్ కమిటీ రిపోర్టు బయటికి తీసుకొచ్చిన అతి ముఖ్యమైన అంశమేమంటే, అన్ని రకాల ప్రభుత్వ సేవల రంగంలో ప్రభుత్వ ప్రోత్సాహానికి సంబంధించి ముస్లింల విషయంలో స్పష్టమైన వివక్ష చూపించటం జరుగుతున్నదనేది. సామాజిక, భౌతిక మౌలిక వసతుల విషయంలో కూడా ముస్లింలు అత్యంత వివక్షకు గురవుతున్నారు. వీరికి మౌలిక వసతుల కల్పన చాలా అథమంగా వుంది. 2001 జనాభా లెక్కల ప్రకారం, ముస్లింల కేంద్రీకరణ ఎక్కువగా వున్న గ్రామాలకు సరైన పక్కా రోడ్లుగానీ స్థానికంగా బస్సులు ఆగే సరైన స్థలాలుగానీ లేవు. ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బీహార్, జార్ఖండ్, అస్సాం, జమ్మూ-కాశ్మీర్ లాంటి రాష్ట్రాల్లో ముస్లింల కేంద్రీకరణ ఎక్కువగా వుండే వేలాది గ్రామాల్లో తంతి తపాలా సేవలు కొరవడినాయి. వీటిలో అనేక రాష్ట్రాలు ముస్లిం జనాభా ఎక్కువగా వున్నవే.

అంతేగాక, చిన్న గ్రామాల్లో ముస్లింల జనాభాకు వారికి లభిస్తున్న విద్యాసౌకర్యానికి మధ్య నిష్పత్తి తలకిందులుగా వుంది. అనేక రాష్ట్రాల్లో వైద్య సౌకర్యాలు లభిస్తున్న అన్ని గ్రామాల సంఖ్యతో పోల్చితే ఈ సౌకర్యాలు లభిస్తున్నటువంటి ముస్లింల కేంద్రీకరణ ఎక్కువున్న గ్రామాల సంఖ్య తక్కువ. విద్య, వైద్యం, భౌతిక మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన ఈ వాస్తవాలు ముస్లింల కేంద్రీకరణ ఎక్కువ వున్న ప్రాంతాల్లో ప్రభుత్వ సేవలు కల్పించటంలో స్పష్టంగా పక్షపాతం వున్నట్లు వెల్లడిస్తున్నాయి.

ముస్లింలకు బ్యాంకు ఋణం లభించకపోవటం వివక్షకు సంబంధించిన మరొక మంచి ఉదాహరణ. మిగతా మతాలతో పోల్చినపుడు వీరికి లభిస్తున్న సగటు ఋణం చాలా స్వల్పం, అథమం. ముస్లిం జనాభా అధికంగా వుండే గ్రామాల్లో బ్యాంకు సౌకర్యాలు లభించే కుటుంబాల నిష్పత్తి చాలా తక్కువ. ఒకవేళ లభించినా అవి పాక్షికమే. ముస్లింలను ఈ స్థాయిలో ఆర్థిక బహిష్కరణకు గురిచేయడమనేది ఇప్పటికే ఆర్థిక దుర్బలత్వం, విద్యాపరమైన వెనుకబాటుతో వున్న ఒక మతానికి ఈ సౌకర్యాలు ఎప్పటికీ అందకుండ దూరం చేయటమే అవుతుంది. ప్రధానంగా స్వయం ఉపాధి పనిలో వున్నవారికి ఋణం కీలకమైన ఉత్పాదకం. ముస్లింలు ఎక్కువగా వుండే ప్రాంతాల్లో బహుశా వసూళ్లు

తక్కువ అనే కారణంతో, ఈ ప్రాంతాలు ఋణాలు ఇవ్వదగినవికావని బ్యాంకులు వ్యతిరేకార్థక లేదా ఎర్ర మార్కుతో గుర్తు పెడుతున్నాయి. ఇటువంటి సామాజిక ఋణ నిషేదం ఆ మతంలోని ఔత్సాహిక పారిశ్రామికులపై తీవ్రమైన వ్యతిరేక ప్రభావాన్ని చూపిస్తుంది.

ముస్లింలలో ఔత్సాహిక పారిశ్రామికులు చాలా చిన్న సెక్షన్ మాత్రమే వున్నారు. సాధారణంగా ముస్లింలు, వారిలో ఔత్సాహిక పారిశ్రామికులు, ప్రయివేటు, ప్రభుత్వ రంగ బ్యాంకుల నుండేగాక, భారత చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు నుంచి, దేశీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డ్) నుంచి కూడా వారి వ్యాపారాలకు తగినంత ఋణ సౌకర్యాలు అందని సమస్య నెదుర్కొంటున్నారు. వారు ఎదుర్కొంటున్న ప్రధానమైన సమస్యల్లో ఇదొకటి.

## రాజకీయ ప్రాతినిధ్యం

ముస్లిం ఓటు బ్యాంకు కోసం అన్ని రాజకీయ పార్టీలు పెద్దయెత్తున ఆర్భాటం చేస్తున్నప్పటికీ, రాజకీయాధికారంలో ముస్లింలకు కల్పించిన ప్రాతినిధ్యం చాలా స్వల్పం. లోక్‌సభలో 543 మంది సభ్యులకుగాను ముస్లింలు 36 మంది మాత్రమే వున్నారు. 7 శాతం కంటే తక్కువగా వున్న ఈ ప్రాతినిధ్యం జనాభాలోని వారి వాటాలో సగం కంటే కూడా తక్కువ.

చాలా ఆందోళనాకరమైన అంశమేమంటే, రాష్ట్ర శాసనసభలో అనేక నియోజకవర్గాల్లో ముస్లింల జనాభా ఎక్కువగా వున్నప్పటికీ, వాటిని ఎస్.సి రిజర్వుడు వర్గాలుగా ప్రకటించారు. మరింత ముఖ్యమైనదేమంటే అందులో అనేక నియోజకవర్గాల్లో ఎస్.సి జనాభా ఎక్కువగా లేదు. అదే సమయంలో "సురక్షిత" స్థానాల నుండి ముస్లింలను ఎన్నికలకు పోటీ చేయకుండా చేశారు. వుదాహరణకు, ఉత్తరప్రదేశ్‌లోని 9 నియోజకవర్గాల్లో ఎస్.సిల జనాభా 35 శాతం కంటే ఎక్కువగా వున్నప్పటికీ ఎస్.సికి ప్రత్యేకించలేదు. మరోవైపు ఎస్.సికి ప్రత్యేకించిన 8 నియోజకవర్గాల్లో ఎస్.సిల జనాభా 25 శాతం లేదా అంతకంటే తక్కువగానే వుంది. ఈ ఎనిమిదింటిలో ఒక్క నియోజకవర్గం మినహా, మిగతా నియోజకవర్గాలన్నింటిలో ముస్లింల జనాభా 25 శాతంకంటే ఎక్కువగానే వుంది. ఇది ముస్లింలను రాజకీయ రంగానికి బయటే వుంచేటటువంటిదీ. అలాగే ఎస్.సిలను ముస్లింలను ఒకరికొకరిని వ్యతిరేకంగా నిలబెట్టే విధాన నిర్ణేతల దుర్మార్గపు వ్యూహం.

## ముగింపు

జస్టిస్ సచార్ కమిటీ రిపోర్టు, అందులో పొందుపరిచిన సమాచారము చాలా వరకు విశ్వసించదగినవి. పరిస్థితికి తగినట్లుగా వున్న ఈ రిపోర్టు ముస్లింలపట్ల వివక్ష నూటికి నూరుపాళ్ళు వాస్తవమనీ, అది అన్ని రంగాల్లోనూ వున్నదనే విషయాన్ని రుజువు చేస్తున్నది. మౌలిక ప్రభుత్వ సేవలు లేదా మౌలిక సదుపాయాలు లేదా విద్యాసౌకర్యాలు లేదా ఉపాధి మొదలైన అన్ని రంగాల్లో ముస్లింలు అన్ని స్థాయిల్లో వివక్షకు గురయ్యారు. ముస్లింలు దేశ ఆర్థిక, సహజ వనరుల నుంచి మినహాయింపుకు గురయ్యారు.

భారతదేశంలోని సామాజిక గ్రూపులు, సమూహాల్లో ముస్లింలు అత్యంత నిరాధరణకు గురయ్యారనేది ఎవరూ కాదనలేని వాస్తవం. వారి సామాజిక, వృత్తిపరమైన, ఆర్థిక పరిస్థితి చాలా ఘోరంగా వుంది. చిన్న చూపు, వివక్ష, హింస, సామాజిక మినహాయింపు వంటివి ముస్లింల ఆకాంక్షలను మరింత కుంగదీసి, వారి విజయావకాశాలను దెబ్బతీసాయి. వారి రాజకీయావకాశాలను స్పష్టంగా కుదించివేశాయి. భౌతిక, సామాజిక అభద్రత దీన్ని మరింత సంక్లిష్టపరచింది.

వారు నిరంతరం భయంలో బతుకుతున్నారు. వారి చిత్త శుద్ధి, దేశభక్తిని ఎల్లప్పుడూ శంకిస్తున్నారు. ఇది మన "లౌకిక" పాలకవర్గాల మతతత్వ స్వభావాన్ని స్పష్టంగా బయటపెడుతున్నది. బి.జె.పిని ఒక్కదాన్నే మతపక్షపాతి అని తప్పుపట్టలేం. ఈ దేశంలో ముస్లింల విషయానికొచ్చేటప్పటికి అన్ని ప్రభుత్వాలు సమానంగానే మత పక్షపాతంతో వుంటున్నాయి.

ఒక పథకం ప్రకారం జరుపుతున్న వరుస మత ఘర్షణల సంఘటనలు, హిందూత్వ శక్తులు నిరంతరంగా నిర్వహిస్తున్న ముస్లిం ద్వేషానికి సంబంధించిన క్యాంపెయిన్లూ ముస్లింలను ప్రధాన జీవన స్రవంతి అని చెపుతున్నదానికి దూరంగొట్టి, ఏకాకుల్ని చేస్తున్నాయి. ఇటువంటి అభద్రత భయాన్ని పెంచి, వారిని బలవంతంగా వెలివేతకు గురిచేస్తున్నది. ఇందులో మహిళలు అత్యంత బాధితులు. ఏ పార్టీ అధికారంలో వున్నదనే దాంతో సంబంధం లేకుండా, 'వామపక్షం'తో సహా రాజకీయ వ్యవస్థ ఈ సమస్యను సరైన పద్ధతిలో పరిష్కరించటంలో తీవ్రంగా విఫలమవుతున్నది.

ఈ రోజు, సామాజిక, ఆర్థిక అభద్రతకు తోడు దేశంలో ముస్లింలందరినీ ద్వితీయ స్థాయి పౌరులుగా చూడటం జరుగుతున్నది. కీలుబొమ్మ 'ముస్లిం'ను దేశానికి రాష్ట్రపతిగానో, ఉపరాష్ట్రపతిగానో పెట్టినంత మాత్రంచేత అది సాధారణ ముస్లింల దుస్థితిలో ఎటువంటి మార్పునూ తీసుకురాలేదు. భారతదేశంలో, అనేక పార్లమెంటరీ పార్టీలేగాక, రాజ్య యంత్రాంగం కూడా బలమైన హిందుత్వ పక్షపాతం, ముస్లిం వ్యతిరేకతను కలిగి వున్నాయి. అధికార యంత్రాంగం, పోలీసు వ్యవస్థ, న్యాయ వ్యవస్థ, ఇతర అన్ని వ్యవస్థలు కూడా దీన్ని అదే స్థాయిలో పాటిస్తున్నాయి. ముస్లింలను ద్వితీయ స్థాయిలో వుంచుతూ, నిరంతరం వారిపై మతోన్మాదాన్ని రెచ్చగొట్టటమనేది ప్రభుత్వ విధానంలో భాగమే. ఇది విభజించు–పాలించు అనే బ్రిటీషు విధానపు కొనసాగింపు తప్ప మరొకటికాదు. తీవ్రమైన ముస్లిం వ్యతిరేక ప్రచారంతో ప్రజల్ని రెచ్చగొట్టి తప్పుదారి పట్టిస్తున్నారు. ముస్లింలు తమ మతంలోని ఛాందసవాదుల బారిన పడకూడదనీ, సాధారణ ప్రజలపై, సాధారణ హిందువులపై బాంబు దాడులూ లేదా అలాంటి ఇతర దాడులకు పాల్పడవద్దని తప్పక గుర్తించాలి. అత్యంత హింసాత్మకంగా హత్యలూ, హత్యాకాండలూ, జాతి విధ్వంసాలకు పాల్పడుతున్న తమ ప్రధాన శత్రువు (మిగతా సమాజానికి కూడా శత్రువు)ను కూలదోయడానికి ముస్లింలు ఇతర ప్రజాస్వామిక, విప్లవ శక్తులతో చేయి కలపాలి.

మరోవైపు ప్రజాస్వామికవాదులంతా బూజుపట్టిన తమ వుదార హిందుత్వ భావాల్ని వదిలించుకుని, ముస్లింల పట్ల వివక్షకు, అణిచివేతకు వ్యతిరేకంగా దృఢంగా నిలబడాలి. నిజమైన ప్రజాస్వామికవాదులు, విప్లవకారులు చట్టవ్యతిరేక బాబ్రీమసీదు (ప్రభుత్వం పునర్నిర్మించాలి)విధ్వంసాన్ని గానీ లేదా వివిధ ముస్లిం వ్యతిరేక మారణకాండలను గానీ లేదా అత్యంత కుటిల రూపాల్లోని వివక్షనుగానీ వ్యతిరేకించి, ముస్లిం బాధితులతో దృఢంగా నిలబడాలి. అప్పుడు మాత్రమే ముస్లింలలో విశ్వాసం పెరిగి, ఉమ్మడి శత్రువుకు వ్యతిరేకంగా నిర్మించే ఐక్యవేదికలో చేరి ప్రజాస్వామికవాదులతో చేయి కలుపుతారు.

హంతక మూకలకు నాయకత్వం వహించి, మారణకాండలు జరిపించిన మోడీలు, అద్వానీలు, బాల్‌థాకరేలు, సింఘాల్ తదితరులూ, గాంధేయవాద అహింసా మేలిముసుగులోని వారి కాంగ్రెస్ భాగస్వాములూ ఎటువంటి విచారణా లేకుండా స్వేచ్ఛగా సంచరిస్తున్నారు. ఈ హంతకులనూ, ఈ నేరగాళ్ళనే బోనులో నిలబెట్టాలి. ప్రస్తుత పక్షపాత వ్యవస్థలో ముస్లింల ఈ సంపూర్ణ వెనుకబాటు తొలగిపోయి, సామానత్వాన్ని సాధించటం అసాధ్యం. అందుకు వ్యవస్థలో విప్లవాత్మక మార్పు అవసరం. అదే నూతన ప్రజాస్వామిక విప్లవం ద్వారా దేశంలో నిజమైన ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పి, సమానత్వాన్ని సాధించగలిగిన మార్పు.

*పుస్తకజ్ఞానం మాత్రమే కలవారిని నిజమైన మేధావులుగా ఎలా మార్చగలం? వాళ్లని ఆచరణలో భాగస్వాముల్ని చేయడం, ఆచరణాత్మక కార్యకర్తలుగా తయారుచేయడం, సిద్ధాంత సంబంధమైన పనిలో నిమగ్నులైన వాళ్లు ముఖ్యమైన ఆచరణాత్మక సమస్యల్ని అధ్యయనం చేసేలా చేయడం ఒక్కటే దానికి మార్గం. ఈ మార్గంతోనే మన లక్ష్యాన్ని సాధించగలుగుతాం.*

*.............మావో*

*తక్కువ బలగంగల సైన్యం, తన కంటే బలమైన శక్తిని ఎదుర్కొన్నప్పుడు దాని దాడిని త్వరగా భగ్నం చేయలేని పరిస్థితుల్లో, ఒక పథకం ప్రకారం వ్యూహాత్మకంగా తిరోగమనం చేస్తుంది. తన కంటే బలమైన శత్రువును ఓడించే సమయం ఆసన్నమయ్యేవరకూ, తన బలాన్ని కాపాడుకోవడానికి పథకం ప్రకారం అవలంబించే ఎత్తుగడ యిది. అయితే మిలిటరీ దుందుడుకు వాదులు దీనిని గట్టిగా వ్యతిరేకిస్తారు. "గేట్ల వెలుపలనే శత్రువుతో తలపడాలి" అనే పథకం అమలు పరచాలని వీరు వాదిస్తారు.*

*.............మావో*

# భారతదేశంలో ముస్లింల ఘోరమైన దురవస్థకు నిదర్శనం సచార్ కమిటీ రిపోర్టు

ముస్లింల సామాజిక, ఆర్థిక స్థితిగతులపైనా, ఇతర మతాలూ, కులాలతో పోల్చినపుడు ప్రభుత్వ, ప్రైయివేటు రంగాల్లో వారికి లభిస్తున్న అవకాశాల మీదా సవివరమైన సమాచారాన్ని సేకరించడానికి జస్టిస్ రాజేంద్ర సచార్ కమిటీని ఏర్పాటు చేయటం జరిగింది. 156 మిలియన్ల సంఖ్యతో దేశ జనాభాలో 13.5 శాతంగా, ప్రపంచ ముస్లిం జనాభాలో మూడో వంతుగా వున్న భారత ముస్లిం సమాజపు సామాజిక, ఆర్థిక విద్యాపరమైన స్థితిగతులకు సంబంధించిన సమస్యల గురించి వివరించడానికి కొన్ని ప్రాంతాలలో ప్రభుత్వ ప్రమేయం వుండాలని ఈ కమిటీ సూచించటం, పై గణాంకాలను విశ్లేషించాలని కోరటం జరిగింది.

ఇది భారతదేశంలోని ముస్లిం సమాజపు స్థితిగతుల గురించిన మొట్టమొదటి సమగ్ర అధ్యయనం. ఈ సచార్ కమిటీ పరిశోధనలు భారత ప్రభుత్వపు "లౌకిక" ముసుగును పటాపంచలు చేసి, దాని మతతత్వ స్వభావాన్ని స్పష్టంగా బహిర్గతం చేస్తున్నాయి. ముస్లింలను ఈ దేశ ద్వితీయ పౌరులుగా ఎలా పరిగణిస్తున్నారనేది కూడా రిపోర్టు స్పష్టంగా వివరించింది.

అభివృద్ధికి సంబంధించిన వివిధ కోణాల్లో సమాజంలోని ఇతర మతాలతో పోల్చినపుడు ముస్లింలు సాపేక్షికంగా ఎంతటి నిరాదరణకు గురవుతున్నారనే దాని గురించి ఈ రిపోర్టు స్పష్టంగా చూపించింది. ఈ నిరాదరణ ప్రధానంగా వివక్ష, దారిద్ర్యానికి సంబంధించినది. ముస్లింలు ఎదుర్కొంటున్న ఈ వివక్ష ప్రత్యేకమైనది. భారతదేశంలోని ఇతర మైనారిటీ మతాలవారైన జైనులు, సిక్కులు, పార్సీల వంటి వారి విషయంలో ఈ వివక్ష మనకు కన్పించదు. సచార్ కమిటీ రిపోర్టులో ఇచ్చిన సమాచారం ముస్లింలలోని అభద్రతా భావాన్ని కూడా ప్రధానంగా చూపించింది.

ఈ దేశంలో ముస్లింలు సమాజంలోని ప్రధాన జీవన స్రవంతిలో భాగంకాదు. కానీ, స్పష్టంగా ఆర్థిక, సామాజిక, రాజకీయ చట్రపు నిర్మాణపుటంచున వున్నారు. వారు చాలా దుర్బల స్థితిలో వున్నారు. ఈ వాస్తవం అనేక సందర్భాల్లో, ప్రత్యేకించి ఇటీవలి మత ఘర్షణల్లో చాలా స్పష్టంగా కన్పించింది. అధికారంలో వారి పాత్ర తక్కువగా ఉండడం వల్ల తేలికగా దాడికి గురయ్యే దుర్బల స్థితిలో వున్నారు. గుజరాత్‌లోని ముస్లింల పరిస్థితి దీనికి స్పష్టమైన ఉదాహరణ. ఆ రాష్ట్ర జనాభాలో కేవలం 9 శాతంగా వుండి, అదీ విసిరేసినట్లు గ్రామాలకు, జిల్లాలకు పథకం ప్రకారం పరిమితమై వున్నారు. ఇది కూడా ఒక పథకం ప్రకారం పరిమితం చేసినట్లు కన్పిస్తుంది. ప్రత్యేకించి 2002 తర్వాత ప్రధానమైన నివాస ప్రాంతాల నుంచి వారిని తరిమివేసి, మళ్ళీ తిరిగి రాకుండా చేస్తున్నారు.

**విద్య:**

విద్యకు సంబంధించి, అక్షరాస్యతా, విద్యలో ముస్లింల స్థితి చాలా అధమంగా వుందని కమిటీ రిపోర్టు స్పష్టంగా చూపిస్తున్నది. ముస్లింల అక్షరాస్యతా శాతం దేశసగటు అక్షరాస్యతా రేటుకంటే చాలా తక్కువగా వుంది. ఈ అంతరం పట్టణ ప్రాంతాల్లో, మహిళల్లో ఇతర మతాలతో పోల్చినపుడు ముస్లింలు సగటు పాఠశాల చదువూ, బడి హాజరు రెండూ చాలా తక్కువగా వున్నాయి. 2001 జనాభా లెక్కల ప్రకారం, దేశ సగటు అక్షరాస్యత 65 శాతంకాగా, ముస్లింల అక్షరాస్యత 59 శాతం మాత్రమే.

6-14 సంవత్సరాల మధ్య వయసు పిల్లలు 25 శాతం వరకు బడికి వెళ్ళకపోవటమో, లేక ఏదో ఒక దశలో బడి మానివేయటమో జరుగుతున్నది.

సాధారణంగా ముస్లింలు తమ పిల్లలను మత బోధన, ఇతర విద్య లభించే మదరసాలకు పంపించే సాంప్రదాయాలకు ప్రాధాన్యతనిస్తూ ఆ మూఢ నమ్మకాలనే ఎక్కువగా

*(తరువాయి 34వ పేజీలో.................)*